అ ను బం ధ ము

Registered No. 1118 1

విదిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

314983

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 29-6-41 ఆదివారము MADRAS, SUNDAY JUNE 29, 1941 ★ No. 89

మిన్స్కు వద్ద తీవ్రమైన టాంకుల యుద్ధము

బావసంచారి- తమాషా ఖులాసా

రషియా యుద్ధములో జర్మనీకి అమితమగు పెట్రోలువ యము

రుమేనియా రేవగు కాన్స్టాన్జాలో జర్మను పెట్రోలునిలువలు నాశనమైనవి

జర్మనీ అపజయమునకు పెట్రోలుకఱవు కారణము కావచ్చునని బ్రిటిషుమంత్రి అభిప్రాయము

జపాను బ్రిటెనుల కెక్కువ అనుకూల్య మేర్పడవచ్చును

రషియాలో రాజపరిపాలన ఏర్పరచుటకు జర్మనీయత్నము

జర్మనీ విషవాయువు ప్రయోగించునా ?

బ్రిటిషుమంత్రి అభిప్రాయము

జర్మనీకి పెట్రోలు చాలకనే రషియామీద బాల్టికు రాజ్యములమీద దాడి వెడలెను. జర్మనీకిగల పెట్రోలు ఒకపరిమితికన్న తగ్గిపోవుచో జర్మనీ యుద్ధము ఆపివేయవలసి వచ్చును. రషియాలోని పెట్రోలును జర్మనీ వశపరుచుకొనుట, సంభవమగునో కాదో గాని 1800 మైళ్ల పొడుగుగల రషియను యుద్ధరంగంలో జరుపుచున్న యుద్ధములో ప్రతిరోజు కొన్ని పెట్రోలు జర్మనీకి ఖర్చగుచున్నది. రుమేనియా రేవుఅగు కాన్స్టాన్జా, రషియను విమానదాడులవల్ల తగులబడి పోయినదని విన్నప్పుడు నాకు కలిగిన సంతోషము ఇంత అంత కాదు. కాన్స్టాన్జాలో జర్మనులు చాలాపెట్రోలు నిలువచేసియుంచిరి. ఆపెట్రోలునిలువలు ఇప్పుడు నాశనమైనవి. ఈ రేవులో నిలువచేసిన పెట్రోలును జర్మనులు ఇంతవరకు ఓడలపై జర్మనీకి చేర్చకపోవుటకు కారణము బ్రిటిషు యుద్ధనౌకలమలుపరుచుచున్న దిగ్బంధనపద్ధతివల్ల ఏర్పడిన ఆటంకమే" అని బ్రిటిషు ఆర్థిక యుద్ధశాఖామాత్యులగు హ్యూ డాల్టనుగారు కార్డిఫులో నేడు ముఖ్యమగు ఉపన్యాసము గావించిరి.

రషియాలో రాజవరిపాలనకు జర్మనుయత్నం

మాస్కో, జూన్ 28:—

ఇనుక రషియారాజుయొక్క పెద్దకుమారుని రెండవకొడుకును కైరాతీర్థయనను లడ్విగ్ భర్డినాండుగారినిగాని కైరాతమ్మునిగాని రషియాకు రాజుగాచేయుటకు జర్మనీ సంకల్పించుకొని యున్నదని రషియను ప్రముఖులగు జాస్లవస్కీగారు వెల్లడించిరి. కైరా, కిరిల్ గారి కూతురు.

జపాను - బ్రిటెను అనుకూల్యం

లండను, జూన్ 28:—

జపానుకును బ్రిటెను మొదలగు ప్రజాస్వామిక రాజ్యములకు ఎక్కువ అనుకూల్య మేర్పడునవియు, జర్మనీలో జపానుకుగల నమ్మకము తొలగిపోయినదనియు లండనులో అనుకొనుచున్నారు. ఒక జపాను ప్రముఖుడుగూడ ఇట్లే చెప్పెను.

రషియా 3 నెలలవరకు నిలువబడును

లిస్బను, జూన్ 28:—

3 నెలల వరకు రషియా ఒంటరిగా జర్మనీతో పోరుచు జర్మను దాడులను మరలించు చుండగలదనియు ఆతర్వాత రషియాకు బ్రిటెను ఇతర మిత్రమండలి రాజ్యములును ఎక్కువగా సహాయము చేయగలవనియు పోర్చుగీసుపత్రిక యగు వాజ్ లో ఒక గొప్ప సైనికనిపుణుడు వ్రాసెను. బ్రిటెనుకు కొన్నినెలల వరకు యుద్ధపు తాకిడి యుండదని యితనిఊహ.

విషవాయు ప్రయోగము ?

మాస్కో, జూన్ 28:—

రషియా విషవాయువు మొదలగు రాసాయనిక ద్రవ్యములను యుద్ధములో ప్రయోగింపదలచినదని ఇటాలియను పత్రిక యగు మేసెజెరో ప్రకటించిన వార్తను విమర్శించుచు, జర్మను ఇటలీలు రషియాపై విషవాయువు ప్రయోగించుచున్నను సాకుగా ఈ అబద్ధము వార్తను పుట్టించినని రషియను రేడియో తెలుపుచున్నది. ఈవిధంగా జర్మనీ ఇటలీలు రహస్య మగు తమ యుద్ధకార్యక్రమమును అనావేశముచేత వెల్లడి చేసికొనెనని అపహాసించుచున్నది.

జర్మను ప్రకటనలు పరస్పర విరోధములు

దండయాత్రను ఎదుర్కొనుటకు రషియా సిద్ధముగాలేదనియు, జర్మనుసేనలు ప్రవేశింపగానే రషియాసేనలకు విస్మయము కలిగెనని మొట్టమొదట జర్మను ప్రభుత్వము ప్రకటనచేసెను. "రషియను సైన్యము జర్మనీపైకి దాడివెడలుటకు పూర్వమునుండి తగిన సన్నాహములు చేసికొనియుండెను. రషియాలో జర్మను లింతతీవ్రముగ యుద్ధం జరుపవలసివచ్చుటకు ఇదేకారణము" అని నిన్న జర్మను ప్రభుత్వము ప్రకటించెను.

రషియనులు చాలాధీరముగా ఎదిరించి పోరుచున్నారనీ, భయంకరయుద్ధము జరుగుచున్నదనియు జర్మనుపత్రికలు వ్రాయుచున్నవి.

రషియనులు గ్రామములను తగులబెట్టుకొనుట

రషియనులు తమ ప్రదేశములోనున్న గ్రామములను ఆడవులను తగులపెట్టుకొనుచున్నారు. జర్మను లీ ప్రదేశమును ఆక్రమించినను ఏమియు లాభము పొందకుండ జేయుట రషియాసంకల్పము.

జపాను - బ్రిటెను అనుకూల్యము?

లండను, జూన్ 28:—

లండనులో వున్న యోకహామా స్పీషీ చారికి (జపాను) శాఖా కార్యాలయానికి మేనేజరుగా వున్న జపాను ప్రముఖుడైన వైకవుంటు కాటోగారీలాను చెప్పారు.

"ఇటువైపున జపానువారు యూరోపు వ్యవహారాలలో కల్పించుకోరని జపానునుంచి నాకు వస్తూవున్న లేఖలవల్ల స్పష్టమవుతూవుంది. జపాను ప్రభుత్వంవారు బ్రిటను అమెరికా ప్రభుత్వాలవారితో అనుకూల్యమును కలిగివుండడానికి మళ్లీ ప్రయత్నిస్తారని వూహించడానికి కూడా నాకవకాశం కనబడుతువుంది. జపానువారు చీనాతో యుద్ధమును మానుకొనే సూచనలు కూడా కనబడుతున్నాయి. ఇటీవల జపానువారు ఫ్రానులు డాలరుల నాణెముల మారకమునుగురించి కొన్ని యేర్పాటులను చేశారు. అందువల్ల జపాను బ్రిటను దేశాలకు వ్యాపారం అధికమవుతూవుంది. జపానువర్తకులకు మారకంవల్ల నష్టం కలగకుండా రక్షణ యేర్పడ్డది. జపానులో ఎగుమతుల మారకం బలపడ వేచ్చిస్తారన్నవార్త నిజమైనది కాదు.

జపానులో కొత్త విదేశాంగమంత్రి

లండను, జూన్ 27:—

లండనులో వున్న యోకహామా స్పీషీ చారికి (జపాను) శాఖా కార్యాలయానికి మేనేజరుగా వున్న జపాను ప్రముఖుడైన వైకవుంటు కాటోగారీలాను చెప్పారు.

"ఇటువైపున జపానువారు యూరోపు వ్యవహారాలలో కల్పించుకోరని జపానునుంచి నాకు వస్తూవున్న లేఖలవల్ల స్పష్టమవుతూవుంది. జపాను ప్రభుత్వంవారు బ్రిటను అమెరికా ప్రభుత్వాలవారితో అనుకూల్యమును కలిగివుండడానికి మళ్లీ ప్రయత్నిస్తారని వూహించడానికి కూడా నాకవకాశం కనబడుతువుంది. జపానువారు చీనాతో యుద్ధమును మానుకొనే సూచనలు కూడా కనబడుతున్నాయి. ఇటీవల జపానువారు ఫ్రానులు డాలరుల నాణెముల మారకమునుగురించి కొన్ని యేర్పాటులను చేశారు. అందువల్ల జపాను బ్రిటను దేశాలకు వ్యాపారం అధికమవుతూవుంది. జపానువర్తకులకు మారకంవల్ల నష్టం కలగకుండా రక్షణ యేర్పడ్డది. జపానులో ఎగుమతుల మారకం బలపడ వేచ్చిస్తారన్నవార్త నిజమైనది కాదు.

జపానులో కొత్త విదేశాంగమంత్రి

లండను, జూన్ 27:—

లండనులో వున్న యోకహామా స్పీషీ చారికి (జపాను) శాఖా కార్యాలయానికి మేనేజరుగా వున్న జపాను ప్రముఖుడైన వైకవుంటు కాటోగారీలాను చెప్పారు.

"ఇటువైపున జపానువారు యూరోపు వ్యవహారాలలో కల్పించుకోరని జపానునుంచి నాకు వస్తూవున్న లేఖలవల్ల స్పష్టమవుతూవుంది. జపాను ప్రభుత్వంవారు బ్రిటను అమెరికా ప్రభుత్వాలవారితో అనుకూల్యమును కలిగివుండడానికి మళ్లీ ప్రయత్నిస్తారని వూహించడానికి కూడా నాకవకాశం కనబడుతువుంది. జపానువారు చీనాతో యుద్ధమును మానుకొనే సూచనలు కూడా కనబడుతున్నాయి. ఇటీవల జపానువారు ఫ్రానులు డాలరుల నాణెముల మారకమునుగురించి కొన్ని యేర్పాటులను చేశారు. అందువల్ల జపాను బ్రిటను దేశాలకు వ్యాపారం అధికమవుతూవుంది. జపానువర్తకులకు మారకంవల్ల నష్టం కలగకుండా రక్షణ యేర్పడ్డది. జపానులో ఎగుమతుల మారకం బలపడ వేచ్చిస్తారన్నవార్త నిజమైనది కాదు.

గేమిట్సుగారిని జపాను దొరతనంవారు విదేశాంగమంత్రిగా నియమిస్తారని తెలిసింది. మట్సువోకాగారు బెర్లినుకు మాస్కోకు వెళ్లినందువల్ల ఫలిత మేమీ కలగలేదు. హిట్లరు విషయంలో జపానువారి అభిప్రాయాలిప్పుడు పూర్తిగా మారిపోయాయి.

జపానులో సంప్రతింపులు

టోకియో, జూన్ 28:—

జపాను మంత్రులును జపాను సైనికాధికారులును రషియా జర్మనీ యుద్ధమువల్ల జపాను అవలంబించవలసిన వైఖరిని గురించి ఇంకను చర్చలు జరుపుచున్నారు.

కమ్యూనిస్టు ప్రతికూలపు ఒడబడిక కాలము పొడిగింపబడినదా ?

జర్మనీ ఇటలీ జపానులు కమ్యూనిజమును ప్రతిఘటించుటకై 1936 లో చేసికొన్న ఒడంబడికయొక్క కాలపరిమితి 5 సంవత్సరములు. ఆ కాలపరిమితి ఈ సంవత్సరపు సెప్టెంబరునెలతో ఆఖరగుచున్నది. ఈ ఒడంబడిక యొక్క కాలపరిమితిని పొడిగించుటను గురించి జర్మను ప్రముఖు లేమియు చెప్పుట లేదు.

రషియాకాక ఇతరదేశములలో కమ్యూనిస్టులు చేయు చర్యలను గమనించి జర్మనీ, ఇటలీ, జపానులు తమకు తెలిసిన సమాచారము పరస్పరము వెల్లడించుకొనవలెననియు కమ్యూనిస్టు ప్రచారమును అరికట్టుటకు సమష్టిగా ఘాటైన చర్యలు తీసికొనవలెననియు ఈఒడంబడిక తెలుపుచున్నది. ఈ కార్యములను నిర్వహించుటకు ఒక కమిటీని నియమించు చున్నది. ఈ ఒడంబడికయొక్క కాలపరిమితి పొడిగించుటకు జపాను ఇప్పటి పరిస్థితులలో ఒప్పుకొనుట సందేహము.

జర్మను పార్లమెంటు భవనమునకు నిప్పంటించిన నేరమునకుగాను 1933 లో విచారింపబడిన జార్జిడిమిట్రోవ్ గారు ప్రపంచములో కమ్యూనిస్టుతత్వము విజృంభింపజేయుటకుగాను తీవ్రముగా ప్రచారము చేయుచున్నారు. కేంద్రప్రచార సంస్థకు వీరు కార్యదర్శి.

ముఖ్యమగు సంభాషణలు

లండను, జూన్ 28:—

బ్రిటిషువిదేశాంగమంత్రి యగు ఈడెను గారికిని, బ్రిటెనులో అమెరికాసంయుక్త రాష్ట్రముల రాయబారిగా నున్న వైనాంటు గారికిని శనివారము మధ్యాహ్నము చాలా సేపు సంభాషణ జరిగెను.

వాషింగ్టను, జూన్ 28:—

ఆ మెరికాసంయుక్తరాష్ట్రములలో బ్రిటిషు రాయబారియగు హాలిఫాక్సుగారు ఆదేశము యొక్క సహాయవిదేశాంగమంత్రి యగు సమ్నర్ వెల్సుగారితో రెండుసార్లు ముచ్చటించిరి.

మాస్కో, జూన్ 28:—

రషియాలో బ్రిటిషు రాయబారి యగు క్రిప్సుగారు మాలటాల్ గారితో ముఖ్యమగు సంభాషణలు జరిపిరి.

పైన తెలిపిన సంభాషణలన్నియు రషియా-జర్మనీ యుద్ధమును గురించియే.

బ్రిటిషుసైనికనిపుణులు చేయుచున్న పని

రషియాలో నున్న బ్రిటిషు సైనికనిపుణులు, రషియాకు బ్రిటెను ఏవిధముగా సహాయముచేయవలసియుండునను విషయమై రషియను సైనికాధికారులతో చర్చించుచున్నారు. ఆ సహాయము రషియాకు చాలా త్వరగా చేరు ఉపాయముల నాలోచించుచున్నారు.

పర్షియా తాటస్థ్యము

పర్షియనుపత్రికలగు ఎటిలాటు జర్నల్ డిటెహరానులు ఇట్లు వ్రాయుచున్నవి:—

"పర్షియాపైఖరిని జర్మనీ సరిగా అర్థము చేసికొనలేదు. మొట్టమొదటినుండి గూడ పర్షియా సంపూర్ణతాటస్థ్య మవలంబించినది.

స్వీడెను జాగ్రత్త

స్టాకుహోం, జూన్ 28:—

స్వీడెను తన తాటస్థ్యమును ఇతర దేశములకు భంగపరచకుండ, కోస్తాలో గస్తీతిరుగుటకు యాదవనావలను ఏర్పాటుచేసినది. ఓలెండు కోస్తాసమీపమున నున్న సముద్రభాగములో మందుగనులు నాటినది. ఆ సముద్రభాగములో తిరుగు ఇతర దేశములనావలు స్వీడిషు గస్తీనౌకలు చెప్పినట్లు నడుచుకొనవలసియుండును.

రాణిగారి సంరక్షణపు టేర్పాటు తనిఖీ

దక్షిణకోస్తాలో స్త్రీల ఆక్జిలియరీ దళమును చేరిన వంటశాలను రాణిగారు తనిఖీ చేయుటను ఈ చిత్రము చూపుచున్నది.

విచీసేనల ఖాళీసమస్య

టర్కీ ప్రభుత్వమును ఇంకా అడగనే లేదట

జర్మను సేనలకు రహదారిని వాన్ పాపెను కోరిన వార్త ధ్రువపడలేదు

లండను, జూను 28:—

సిరియాలో నున్న బ్రిటిషు సేనలతో యుద్ధము చేయడానికి టర్కీ ద్వారా జర్మను సేనలను పోనీయవలసినదని అంకారాలో జర్మను రాయబారి వాన్ పాపెను టర్కీ ప్రభుత్వమును అడిగినా డన్న వార్త లండనుతో సంగతులు తెలిసిన వారెవ్వరును ఏ మాత్రము ధ్రువపరచుటలేదు, అని రాయిటరు రాజ్యతంత్ర విలేఖరి తెలుపుచున్నాడు.

విచీసేనల ఖాళీ ప్రస్తావన రాలేదు

సిరియాలో ఇప్పుడు యుద్ధంచేయుచున్న విచీ ఫ్రెంచి సేనలను టర్కీ ద్వారా ఖాళీ చేయుటకు టర్కీ ప్రభుత్వము అనుమతి నిచ్చినదని అంకారా నుండి వచ్చినవార్తలు లండనులో ధ్రువపడలేదు. అని రాయిటరు రాజ్యతంత్రవిలేఖరి తెలుపుచున్నారు.

ఈ అనుమతి కావాలని టర్కీ ప్రభుత్వమును అడగనైనా లేదనిన్నీ, విచీ సేనలు ఇంకా మొండిగా ప్రతిఘటించి యుద్ధం చేయుచున్నవనిన్నీ అంటున్నారు.

ఫ్రాంచి నూసెనావను కాసబ్లాంకాకు పోనిచ్చిరి

వాషింగ్టను, జూన్ 28:—

దీర్ఘమైన చర్చల తర్వాత, యునైటెడు స్టేట్సునుండి ఉత్తరాఫ్రికాలోని కాసబ్లాంకాకు ఫ్రెంచి నూసెనావ "షెహరాజాడే"ను పోవచ్చునని బెర్ముడాలోని బ్రిటిషు నౌకాధికారులు అనుమతి నిచ్చిరి. బ్రిటిషువారిపై వేగాక్ సేనాని సైన్యము పెద్దయుద్ధములో దిగదని మాటయిస్తేనే తప్ప ఇక ఉత్తరాఫ్రికాకు సామగ్రి పోనీయబడదని తెలుస్తున్నది.

సిరియాయుద్ధం

నెబెక్‌ను మిత్రమండలివారు ఆక్రమించిరి

జెబెలుమజారు పర్వతంవద్ద తీవ్రమైన పోరాటము

సిరియాయుద్ధంలో మందగమనము

జెరూసలం, జూన్ 28:—

సిరియాలో బ్రిటిషు స్వతంత్ర ఫ్రెంచి సేనలు మూడువారాలు ఎడతెగకుండ ముందుకు నడచినవి. ఇప్పుడు చాలా ప్రతిఘటన కలుగుచున్నది. జెరూటుపైపునకు నడకచాలా మందముగా నున్నదని ఇక్కడ సైనిక ప్రతినిధి తెలిపెను. అయినా, మిత్రమండలి సేనలు డమాస్కుసుకు ఈశాన్యమున 35 మైళ్లలో నున్న, అనగా డమాస్కుసునుండి హోమ్సుకు మధ్యననున్న ఆయువు పట్టు వంటి పట్టణమైన నెబెక్‌ను ఆక్రమించినవి. ట్రిపాలీకి, అలెప్పోకు వెళ్లే రైలుమార్గమున హోమ్సు అతిముఖ్యస్థలము.

డమాస్కుసుకు వాయవ్యమున 15 మైళ్లలోనున్న జెబెలుమజారు పర్వతశ్రేణి పొడుగున తీవ్రయుద్ధము జరుగుచున్నది. ఉభయపక్షములవారును ఆయువుపట్టులైన మెట్టలను నిలుపుకొనడానికి, సంపాదించడానికి ప్రయత్నం చేస్తున్నారు.

కెయిరో ప్రకటన

కెయిరో, జూన్ 28:—

మిత్రమండలి సేనలు డమాస్కుసుకు ఉత్తరమున, వాయవ్యమున ముందుకు నడచుచునేయున్నవి. అని ఇక్కడి బ్రిటిషుప్రధాన స్థానమువారు తెలుపుచున్నారు. నెబెక్ పట్టుకొనబడినది. సిరియాలో మధ్యకోస్తా రంగములలో స్థానిక యుద్ధచర్యలు జరుగుచున్నవి.

బ్రిటిషువిమానచర్యలు

విరోధిసేనలు ఆక్రమించిన స్థావరములు విమానాశ్రయములపై బ్రిటిషువిమానములు దాడులు జరిపినవి. డీరెజారులో ఒకపెద్ద హంగరుమన్స్థ బాంబులు పడవేసినవనీ పోపెజ్ రకం విమానములపై మరఫిరంగులను ప్రయోగించినవి. డమాస్కుసు పడమటి స్థావరములు, మెజ్జారు లారీలపైనగూడ బాంబులు వేయబడినవి.

లక్ మిన్స్కు దారుణ యుద్ధం

4 వేల ఫిరంగి మోటారు యుద్ధరంగములో పోరాడుట

జర్మను అశ్వికదళ మొకటి పూర్తిగా నాశనము చేయబడెను

బియాలిస్టాకువద్ద గొప్పయుద్ధ మొకటి జరుగనున్నది

457 జర్మను విమానాలు నాశనము చేయబడెను

లండను, జూన్ 28:—

జూను 27 తేదీని లక్ వద్ద ఘోరయుద్ధము జరిగెను. 4 ఫిరంగిమోటార్లు యీ యుద్ధములో పాల్గొనెను. ఇచట యుద్ధ మింకను సాగుచునేయున్నది.

లోవ్ జిల్లాలోకూడా తీవ్రపోరాటం జరుగుచున్నది.

మిన్స్కుకు 150 మైళ్లదూరములో నున్న బియాలిస్టాకువద్ద పెద్దయుద్ధ మొకటి జరుగనున్నది.

రోము, జూన్ 28:—

హంగరీసేనలు రష్యనుసరిహద్దులను దాటినవి అని హంగరీప్రభుత్వం ప్రకటించెను. హంగరీలోని నాగ్యాబాన్యామీదను టాలాబోర్యాల్యామీదను రష్యనువిమానాలు బాంబులను వేసెను. కాని నష్టము కలుగలేదు.

కోలాద్వీపకల్పముపై జర్మను దండయాత్ర

నార్వేలోనున్న జర్మనుసేనలు ఉత్తరధ్రువప్రాంతంలోనున్న కోలాద్వీపకల్పముపై దాడి వెడలుచున్నవి.

లండను, జూను 29:—

ఉత్తరమున బాల్టికు సముద్రమునుండి నల్లసముద్రమువరకు 1500 మైళ్ల వరకు విస్తరించిన యుద్ధరంగములో రష్యనుసేనలు జర్మనుసేనలను వెనుకకు తరిమివేయగల్గుచున్నవి.

మిన్స్కు నగరము వైటురష్యాకు ముఖ్య నగరము. ఈపట్టణమునకు సమీపమున జర్మను టాంకు పటాలములు ముందుకు తోసికొనివచ్చుచుండగా వెనుకకు తరిమివేయబడినవి. రష్యను టాంకుదళములు, విమానములు, ఫిరంగులు ఇవియన్నియును ఒక్కసారిగా జర్మనులపై ప్రయోగింపబడెను - జర్మను టాంకుదళముల యుద్ధరంగ కార్యాలయముపై రష్యను సేనలు పడెను.

మింస్కువద్దనున్న రష్యను సేనల మధ్య మొనవలె పొడుచుకొని ముందుకు పోయెను. అందువల్ల కొలదిగా జర్మను సేనలు రష్యను సేనను దాటి ముందుకు పోగల్గెను.

బియాలిస్టోకువద్ద గొప్పయుద్ధము ప్రారంభమగుచున్నది

మింస్కు నగరమునకు 150 మైళ్ల దూరములో బియాలిస్టోకు ప్రాంతములో గొప్ప యుద్ధము జరుగనున్నది.

జర్మను రేడియోలో చెప్పిన విషయములు

జర్మను రేడియోలో నేడు ఈ క్రింది రీతిగా చెప్పబడెను:—

నాజీ సేనలు స్వరక్షణార్థమును, శత్రుభంజనారమును పోరాడుచున్నవి.

దక్షిణరంగము

లక్ వద్ద పెద్దపోరాటము

దక్షిణమున లక్ వద్ద పెద్ద పోరాటం జరుగుచున్నది. లోవ్ పట్టణమునకు ఈశాన్యంగా 85 మైళ్లదూరంలోను, మింస్కు నగరమునకు దక్షిణముగా 250 మైళ్ల దూరములోను లక్ అను పట్టణము కలదు. గత 7 దినములనుండియు జర్మనుసేనలు లోవ్ రంగముపైకి దుముకుచునే యున్నవి.. కాని రష్యను సేనలు ధీరత్వంతో ఎదిరించి పోరాడుచుయి కోలాద్వీపకల్పము కలదు. ఇది రష్యను రాజ్యభాగములో చేరియున్నది.

నార్వేలో ఉన్న జర్మను సేనలు ఉత్తర ఫిన్లెండులోని టంద్రాసు అను మైదానముల మీదుగా కోలా ద్వీపకల్పము మీదకు దండెత్తి పోవుచున్నది ఆ ద్వీపకల్పములో మూర్మాంస్కు అను రేవుపట్టణము కలదు. గత అయిదోపాసంగ్రామమునందు ఆ మెరికాలనుండి రష్యాకు పంపబడిన సరకులు యీ మూర్మాంసురేవులో దిగుమతి యగుచుండెను. ఈ మూర్మాంసురేవుమీదకు జర్మను సేనలు దండెత్తి పోదలంచుచున్నవి. ఈ విధంగా పోవుచున్న జర్మను సేనలు అల్పస్థ పర్వతప్రాంతసేనలు సంతేనలను నిర్మించే దళములు ముందుగా పోవుచున్నవి.

(2 వ పేజీ చూడుడు)

28 తేదీ యుద్ధము

మాస్కో, జూను 29:—

రష్యనుప్రభుత్వం యీక్రిందిరీతిగా ప్రకటించెను.

జూను 28 తేదిని రష్యనుసేనలు వెనుకనున్న స్థావరములకు పోవుచు, ముందున్న జర్మనుసేనలకు అపారనష్టమును కలుగజేసెను. పావుకీమూలు రంగములో చాలాదిమంది జర్మనులు ఖైదీలుగా పట్టుకోబడిరి.

దక్షిణమున లక్ ప్రాంతములో ఉభయపక్షములయొక్క ఫిరంగి మోటారుదళములును పోరాడెను. జర్మనులతాలూకు 300 టాంకులు (ఫిరంగిమోటార్లు) నాశనముచేయబడెను. ఈ యుద్ధములో 4 వేల టాంకులు పాల్గొనెను. యుద్ధ మింకను సాగుచునే యున్నది.

లోవ్ ప్రాంతములో తీవ్రపోరాటము జరుగుచున్నది, విమానముల పోరాటములో రష్యను విమానములు జయప్రదంగా పోరాడుచున్నవి

టుల్సీయామీదకు రష్యను విమానములు దాడివెడలినవి. డాన్యూలు నదివద్ద రెండు జర్మను విమానములు పడగొట్టబడెను. ఒక సరిహద్దు పట్టణముమీదకు 7 జర్మను బాంబు విమానాలు వచ్చెను. ఆ జర్మను విమానాలను రష్యను విమానాలువెళ్లి తరిమివేసెను. జర్మను విమానాలు బాంబులను వేయకుండానే వెళ్లిపోయెను. ఈ పోరాటంలోనే రెండు జర్మను విమానాలు పడగొట్టబడెను.

ప్రూటునదిని జర్మనులు దాటుతూ వుండగా రష్యను భటుడొకడు ఏకాకియై పోరాడి 15 మంది జర్మనులను చంపెను.

జర్మనులు కోలాద్వీపకల్పముపై విమానదాడి సాగించుట

స్టాకుహోం, జూను 28:—

కోలా ద్వీపకల్పము మీద బాంబులను వేయుటకు జర్మను విమానాలు బయలుదేరినవి. ఆ ద్వీపకల్పమునందు భూగర్భమునందు సొరంగ విమానాశ్రయములలో రష్యను విమానములుంచబడినవి.

ఉత్తర ధ్రువ సముద్ర ప్రాంతములో కోలాద్వీపకల్పము కలదు. ఇది రష్యను రాజ్యభాగములో చేరియున్నది.

నార్వేలో ఉన్న జర్మను సేనలు ఉత్తర ఫిన్లెండులోని టంద్రాసు అను మైదానముల మీదుగా కోలా ద్వీపకల్పము మీదకు దండెత్తి పోవుచున్నది ఆ ద్వీపకల్పములో మూర్మాంస్కు అను రేవుపట్టణము కలదు. గత అయిదోపాసంగ్రామమునందు ఆ మెరికాలనుండి రష్యాకు పంపబడిన సరకులు యీ మూర్మాంసురేవులో దిగుమతి యగుచుండెను. ఈ మూర్మాంసురేవుమీదకు జర్మను సేనలు దండెత్తి పోదలంచుచున్నవి. ఈ విధంగా పోవుచున్న జర్మను సేనలు అల్పస్థ పర్వతప్రాంతసేనలు సంతేనలను నిర్మించే దళములు ముందుగా పోవుచున్నవి.

(2 వ పేజీ చూడుడు)

శుక్రవారం రాత్రి శత్రుస్థానములపై దాడి

(౫)

12 బ్రిటిషు బాంబర్లు నష్టమైనవి

బ్రెమెన్, వెజిసాక్ మొదలగుచోట్ల జర్మనులకు నష్టము

ఉత్తర ఫ్రాన్సుపై శనివారం ఉదయం దాడి

లండను, జూను 28:—

శుక్రవారంరాత్రి దాడుల గురించి బ్రిటిషువిమానమంత్రివర్గంవా రిట్లు ప్రకటించిరి:- నిన్నరాత్రి బ్రిటిషుబాంబరు విమానములు బ్రెమెన్‌పై తీవ్రముగా దాడి జరిపినవి. చాలా పెద్దమంటలు బయలుదేరినవి. మరొక జట్టు వెజిసాక్‌లో నౌకాశాలలు, పారిశ్రామిక లక్ష్యములపై అనేక బాంబులను నూటిగా తగిలించి అనేకమంటలను బయలుదేర్చినవి. ఎండెన్, విల్హెల్మ్స్‌హేవెను, కక్స్‌హేవెను, ఓల్డెన్‌బర్గు, డెన్‌హెల్డెన్, డంకర్కుపైన కూడ బాంబులుపేయబడినవి. శోస్తావిమానములతో కలిసి పనిచేయుచున్న నౌకావిమానములు రాత్రి కెలేలో కొన్ని చోట్ల బాంబులు వేసినవి. ఈ అన్ని చర్యలకు వెళ్లినవాటిలో 12 బాంబరు విమానములు తిరిగిరాలేదు."

ఇన్ని బాంబర్ల నష్టమునకు కారణము

నిన్నరాత్రి జర్మనీపై బ్రిటిషు విమానదాడిలో 12 బాంబర్లు నష్టమగుటకు వాతావరణము కారణము. అది రక్షకులకు చాలా బాగా ఉండినది, అని విమానయానవిభాగపుడు తెలుపుచున్నాడు. వాతావరణము చాలా తీరుగానుండెను. అందువల్ల బ్రిటిషుపైలట్లు ఒకరొకరియంత్రములను రెండుమైళ్లవరకు చూచుకొనగలిగిరి. జర్మనులకు రెండు ఆనుకూలములుండినవి. నేలమీదినుండి చాలాచూపు బాగా ఉండినది. అదేగాక, ఆకాశములో మేఘములు చేరినందున రాత్రి పోరాట విమానములు, ధూరతుణులు బాగా చూడగలిగినవి. ప్రతి బ్రిటిషువిమానము మేఘాల ముందర బాగా కనబడుచుండెను.

శుక్రవారం ఉత్తర ఫ్రాన్సులో నష్టములు

నిన్న ఉత్తరఫ్రాన్సుపై బ్రిటిషువిమాన విహారములలో మరొక జర్మనువిమానం కూల్చబడినట్లు ఇప్పుడు తెలిసినది. మొత్తం 8 నష్టమైనవి. కనబడలేదని ముందు తెలుపబడిన బ్రిటిషు పోరాటవిమానము తన స్థానమునకు కొంతదూరమున భద్రంగా దిగినది. మరొక విమానపైలటు రక్షింపబడెను. అందువల్ల బ్రిటిషు నష్టములు 9 పోరాట విమానములు, 8 మంది పైలట్లు అని విమాన మంత్రివర్గంవారు ప్రకటించిరి.

శనివారం ఉదయం

ఇవాళ ఉదయం ఉత్తరఫ్రాన్సుపై బ్రిటిషువిమానదాడిలో నేలమీద, ఆకాశమున మూడు జర్మనువిమానములు నాశనమొనర్పబడినవి, మరికొన్ని పాడయినవి. మూడు బ్రిటిషు పోరాట విమానములు కనబడుట లేదు. కాని ఒకపైలటు క్షేమంగా నున్నాడు.- అని విమానమంత్రివర్గంవారు ప్రకటించిరి. ఇవాళ ఉదయం బ్రిటిషుబాంబర్లుబ్రెస్టీ బాంబరు తిల్లీదగ్గర సెయింటు నోజినీ దగ్గర విద్యుదుత్పత్తి స్థానముపై జయప్రదంగా దాడిజరిపినవి. అసలు భవనంపై బాంబులు నూటిగా తగిలినవి. ఈ చర్యలో అనేక బ్రిటిషు పోరాటవిమానములుకూడ ఉత్తర ఫ్రాన్సుపైకి వెళ్లినవి.

మరి రెండు జర్మనుపోరాటవిమానములు కూడ నాశనమొనర్పబడినట్లు ఇప్పుడు తెలిసినది. ఈవిధంగా మొత్తం అయిదు జర్మను పోరాటవిమానములు కూల్చబడినవి. ఈ తర్వాతి రెండుపోరాటవిమానములను ఒక పోలిషు ఫైటర్ (పైలటు కూల్చెను. అతడు ఇతరశత్రువిమానములతో యుద్ధముమనందు భూనెలలో పడెను. అతనిని రక్షించిరి. ఆ మీదట ఇట్లు ప్రతిక్రియ జరిపెను.

గతవారం విమానదాడులకథ

లండను, జూను 28:—

జర్మనీపై బ్రిటిషువిమానదాడులు తీవ్రమైన సంగతి జూన్ 27 వేకువతో అంతమయినవారంలో జరిగిన దానినిబట్టి తెలియగలదు ప్రతిరాత్రి వాయవ్య జర్మనీలోని పారిశ్రామిక కేంద్రములు, రేవులపై దాడి జరిగినది. ఈ దాడులలో కీల్, డసెలడార్ఫుపై విమాన నాశకరమైన దాడులు అయినరాత్రులు జరిగినవి. కలోనుపై నాలుగురాత్రులు, బ్రెమెన్, విల్హెల్మ్స్‌హేవెను, ఎండెనుపై రెండురాత్రుల్లో దాడులు జరుపబడినవి. భూనెలు, ఉత్తరఫ్రాన్సుపై పగలు పరుసగా దాడులు జరుపుటబట్టి బ్రిటిషు విమానపోటు తీవ్రత తెలియగలదు. హాంబ్రూకులో మందుగుండున్న ఒకరైలు ప్రేల్చబడినది. ఒక వంతెన కూలినది. బెదూనులో పారిశ్రామికయంత్రశాల, కొమినీలో విద్యుచ్ఛక్తి యంత్రముపై దాడి జరుపబడినది. ముఖ్యలక్ష్యములపై దెబ్బతీయుటేగాక, బ్రిటిషువారు తాము నష్టపడినదానికంటె యెక్కువ శత్రువిమానములను కూల్చిరి. జూన్ 22 చాలా మంచిదినము. 30 జర్మను పోరాట విమానములు నాశనమొనర్పబడినవి. రెండు బ్రిటిషువిమానములు మాత్రమే నష్టమైనవి అందున్న ఒకపైలటు రక్షింపబడెను.

ఈ విస్తారమైన రాత్రి పగటిదాడులలో మొత్తం 84 బ్రిటిషువిమానములు తిరిగిరాలేదు. ముగ్గురు పైలట్లు రక్షింపబడిరి.

జర్మనులకు 109 పోరాట విమానములు నష్టమైనవి.

ఇదేకాలమున బ్రిటనుపై జర్మనుదాడులు చాలా తక్కువగా నుండినవి. అయినా ఎనిమిది జర్మనుబాంబర్లు కూల్చబడినవి. ఒక్క బ్రిటిషుపోరాట విమానం మాత్రమే నష్టమైనది. కాని పైలటు రక్షింపబడెను.

అబిసీనియా యుద్ధము

(౫)

డిజెస్సానది పడమటి స్థానము పట్టుకొనబడెను

లిబియాలో ట్రిపోలీ, బెంఘాజీలపై దాడి

నైరోబీ, జూన్ 28:—

రస్తాలు బాగా లేక, వాన కురుస్తున్నా, అబిసీనియాలో బ్రిటిషు యుద్ధ చర్యలు అన్నిప్రాంతములలో తృప్తికరముగా సాగుచున్నవి. పారిపోవు చున్న ఇటాలియనులకు దేశభక్తులు విరామ మిచ్చుటలేదు, జూను 25, 26 రాత్రి లెచెంటే పడమట వ్యవహరించుచున్న బ్రిటిషు సైనికులు డిజెస్సానది పై పంతెనను అంతకు ముందే ఇటాలియనులు నాశనంచేసినా, నదిని దాటి, జూన్ 26 న నదిపడమట నున్న శత్రుస్థావరమును ఆక్రమించుకొనిరి. జిమ్మానాయవ్యమున నడక సాగుచున్నది.

లిబియాలో

కెయిరో, జూన్ 28:—

లిబియాలో టోబ్రూకువద్ద పరిస్థితి ఏమీ మారలేదు. సరిహద్దుభాగమున కొంత గస్తీ పంచలన ముండినది.

అబిసీనియాలో చెల్లాకు ఆగ్నేయమున నున్న రెండు ఇటాలియను శిబిరములపై జూన్ 24 రాత్రిన దాడి జరుపబడెను, అని అధికారప్రకటన జరిగినది.

ట్రిపోలి బెంఘాజీపై విమాన దాడి

పైరికాలో టామెట్ విమానాశ్రయముపై బ్రిటిషు విమానములు జయప్రదముగా దాడి జరిపినవి. నేలమీద నుండిన విమానములలో కనీసం మూడు తగులబెట్టబడినవి. బ్రిటిషుబాంబర్లు వెళ్లి పోవునప్పుడు విమానాశ్రయమంతా పొగతో నిండిపోయినది.

ట్రిపోలీ, బెంఘాజీల హార్బరులపై గూడ దాడి జరుపబడినది. ట్రిపోలిరేవులో అనేక మంటలు చేలినవి. ట్రిపోలిహార్బరు బయట నున్న ఒక పెద్ద వర్తకవానపై బాంబు నూటిగా పడినది. స్పానిషు రిశేపైన కొన్ని బాంబులు పడినవి.

బెంఘాజీలో కూడ మంటలు చేలినవి. బ్రిటిషు విమానము లన్నీ భద్రంగా తిరిగి వచ్చినవి అని బ్రిటిషు మధ్యప్రాచ్య విమాన శాఖవారు ప్రకటించిరి.

మాల్టాపై శత్రు విమాన దాడి

శుక్రవారంనాడు 6 ఇటాలియను పోరాట విమానములు కూల్చబడెను

కెయిరో, జూను 28:—

శుక్రవారం సాయంత్రం ఒక ఇటాలియను బాంబరు అనేక పోరాట విమానముల రక్షణాక్రింద మాల్టాను సమీపించెను. బ్రిటిషు పోరాటవిమానములు వాటిని అటకాయించెను. తర్వాత జరిగిన పోరాటంలో ఆరు ఇటాలియను పోరాట విమానములు కూల్చబడినవి. మరికొన్ని చాలా చెడిపోయినవి. అవి తమస్థానమునకు తిరిగి వెళ్లియుండజాలవు. ఇటాలియను బాంబరుకూడ చాలా చెడిపోయింది. బ్రిటిషు విమానములకు గాని వైమానికులకు గాని నష్టంకలుగలేదు.

శనివారంరాత్రి విమానదాడి

లండను, జూను 29:—

నిన్న శనివారం రాత్రి బ్రిటనుపై జర్మనువిమానదాడి బహుస్వల్పముగా నుండెను. అదిన్నీ తూర్పు ఇంగ్లాండుమీద జరిగినట్లున్న, కొన్నిచోట్ల బాంబులు వేసినట్లున్న, కొద్దిపాటి మందికి గాయములు తగిలినట్లున్న, కొద్దినష్టము కలిగినట్లున్న వైమానిక శాఖామంత్రి ప్రకటనలో నున్నది.

బ్రిటిషు ఖైదీలను తప్పించుట

(౫)

జర్మను సరఫరానావను అటకాయించుట

బ్రిటిషు యుద్ధనావల సాహసము

లండను, జూను 28:—

జర్మను దోపిడినావలకు సరఫరా, ఖైదీనావగా పనిచేయుచున్న 8 వేల టన్నుల జర్మనునావ "ఆల్సర్‌టర్" ను బ్రిటిషు యుద్ధనావలు అటకాయించినవి. అందులో ఖైదీలుగా నుండిన 78 మంది బ్రిటిషువర్తకనౌకోద్యోగులు నావికులు తప్పించబడిరి.

5618 టన్నుల "రాబాలు" నావలో మిగిలిన 46 మందిన్నీ, 5542 టన్నుల "ట్రఫాల్గరు" నావలోమిగిలిన 32 మందిన్నీ "ఆల్సర్‌టర్"లో ఖైదీలుగా నుంచబడి యుండిరి. రాబాలును ముంచినప్పుడు 9 మందిన్నీ, ట్రఫాల్గరును ముంచినప్పుడు 12 మందిన్నీ మరణించిరని మిగిలినవారు చెప్పిరి.

"ఆల్సర్‌టర్"ను ఆపిన సంగతిని ఆడ్మిరాల్టీవారు నేడు అధికారప్రకటనలో తెలిపిరి. పడమటి మధ్యధరా సముద్రములోని బ్రిటిషు యుద్ధనావలలో నున్న రాయిటరు ప్రత్యేకవిలేఖరి జర్మనునావను ఆపుట, ఖైదీలను విడిపించుట గురించి వివరముగా జిబ్రాల్టరునుండి తెలిపినారు. ఆనావలో ఖైదీలుగానుండినవారు ఆశ్చర్యజనియుండగా, రాబాలు నావలో ఫిఫ్టీఫిఫ్టీ బర్డు చిన్న కన్నములోనుండి తొంగిచూచి బ్రిటిషు డిస్ట్రాయర్లరాకను తెలిపెను. అందరు సంతోషముతో చెర్రిగంతులువేసిరి. జర్మనులు నావను త్యజించి, ఖైదీలను పడవలలో నెక్కించిరి. జర్మనునావ ఆత్మవిధ్వంసనమొనర్చుకొనెను. నావ అట్లాంటిక్ సముద్రములో మునిగిపోయెను. తప్పించబడిన వారు జిబ్రాల్టరుకు చేర్చబడిరి. అన్ని ఆశలు వదలితిమి. బోర్డోకు ఇక 12 గంటల ప్రయాణ ముండెను. మేము చాలా అదృష్టవంతులమని వారు చెప్పుకొనిరి.

61 శత్రు, 11 బ్రిటిషు విమానములు

మధ్యప్రాచ్య యుద్ధములలో నష్టములు

శత్రునావలను బ్రిటిషువిమానములు ముంచుట

లండను, జూను 28:—

జూన్ 27 తో అంతమైన వారమునందు మధ్యప్రాచ్యమున 61 జర్మను ఇటాలియను బిటీ విమానములు నష్టమైనవి. 11 బ్రిటిషు విమానములు మాత్రమే నష్టమైనవి.

బెంఘాజీ, బెరూటులపై నాలుగుసార్లు దాడులు జరుపబడినవి. బ్రిటిషు ఆస్ట్రేలియను విమానములు చాలా వెళ్లి 23 నగరియాలో అతిజయప్రదమైన దాడి జరిపినవి. నాలుగు విమానాశ్రయములపై బాంబులు వేయబడినవి. 8 శత్రువిమానములు నేలమీద నాశనమొనర్పబడెను. మరి అనేకములు పాడుచేయబడినవి.

రెండురోజుల తర్వాత హోమ్సు, టెల్ కల్కలోని పెట్రోలు, మందు డిపోలపై గట్టిదెబ్బ తీయబడెను.

ఈ విశేషములుగాక మామూలుగస్తీలు జరుపబడెను. శత్రునావలపైన కూడ దాడి జరుపబడెను. బేరూటులో ఒక శత్రుడిస్ట్రాయరుకు నూటిగా బాంబుతగిలి, అది మునిగినదని అనుకొంటున్నారు.

ట్రిపోలి-టేనియాకోస్తా ప్రాంతమున కానాయిలోని 6 వేల టన్నులనావ పాడయినది. 20 వేల పెద్ద ఇటాలియను నావలు మూడు చాలా పాడయినవి. ఇందులో రెండికి టార్పెడోలు తగిలినవి. ఒకదానికి మగ్గను బాంబు తగిలెను.

అలెగ్జాండ్రియాపై శత్రు విమానదాడి

బాంబులుపడినా నష్టంకలుగలేదు

లండను, జూన్ 28:—

అలెగ్జాండ్రియాపై ఇవాళవేకువన శత్రువిమానములు దాడివచ్చి, కొన్ని బాంబులను వేసినవి కాని జనసమ్మర్దంగల వీధులపై వస్తువనష్టమేమీ లేదు.

రెండు జర్మను స్టీమర్లు రియోనుండి బయలుదేరినవి

రియోడి జనీరో, జూన్ 28:—

లోలు, ఉన్ని ఎక్కించుకొని రెండు జర్మను సరుకునావలు "హెర్మ్సు" "ఫ్రాంక్ఫర్టు" ఇవాళ (శనివారం) వేకువన ఇక్కడినుండి బయలుదేరినవి.

సామ్రాజ్యసమాలోచన సభ

భారతదేశప్రాతినిధ్యం

సిమ్లా వదంతులు

(మా ప్రత్యేకవిలేఖరి)

సిమ్లా, జూన్ 28:—

వచ్చే శరత్కాలంలో లండనులో సామ్రాజ్యసమాలోచన సమావేశము జరుగనున్నదని కాన్బెరానుండి వచ్చిన వార్తపై వివరము లేవియు దెలియవచ్చుటలేదు. ఈ సభ జూలై మాసాంతములోగాని, ఆగస్టు మొదటివారములోగాని జరుపుట యుక్తముగ నుండునని చర్చలు చెప్పియుండెను. భారతదేశానికి ఆహ్వానం వచ్చిందా అంటే ఎక్కడా ఏమీ తెలియటం లేదు. బొంబాయి సమావేశానంతరం భారతదేశపు హోదా వలసరాజ్యాలతోపాటు హెచ్చిస్తామని బ్రిటిషువా రొక్కమాటైనా చెప్పలేదు.

గతసంగ్రామంలోగూడా భారతదేశానికి ప్రాతినిధ్యము ఉండినది. చర్చిలు స్టేటుమెంటులోగాని కాన్బెరా వార్తలోగాని భారతదేశ ప్రసంగము లేకపోవుట ఇచట ఆశ్చర్యము కలుగజేసినది. అసలు సమావేశ ఏర్పాటులను గురించి ఇంగ్లండు ప్రభుత్వం భారతదేశానికి తెలుపలేదని తోస్తుంది.

(అ. ప్రె.)

సింధుశాసనసభ జీతాలబిల్లు

కాంగ్రెసు పార్టివారు అధికఆదాయాన్ని తీసుకోరు

కరాచి, జూన్ 28:—

సింధుశాసనసభ్యుల జీతాలను రూ 75 నుండి 125 వరకు హెచ్చించుచు, 2½/- నుండి 5 వరకు దినభత్యమును హెచ్చించుచు సింధుశాసనసభలో ప్రవేశపెట్టినబిల్లు 26-16 ఓట్లు వ్యత్యాసముతో సభవారు రంగీకరించారు. ట్రావెలింగ్ అలవెన్సు డబల్ సెకండుక్లాసు ఫేరు నుంచి 1½ రెట్లు ఫస్టుక్లాసు ఫేరు ఇవ్వబడుతుంది. దీనికితోడు దూరపు గూళ్లనుంచి వారి వచ్చిన సభ్యులకు దినభత్యము రూ 7½/- ఇస్తారు.

బిల్లు ఆమోదించబడిన మీదట కాంగ్రెసు పార్టీ లీడరు శ్రీ ఆర్. కె. సిద్వాగారు కాంగ్రెసు వారు ఈ అధిక సౌకర్యాలేమీ అనుభవించ దలచుటలో లేదని చెప్పారు.

1941 ఫిబ్రవరి 26 వ తేదీనుండి గూడా ఈ బిల్లు అమలులోకి వస్తుంది.

స్థానిక సంస్థలు యుద్ధ నిధి కిచ్చే విరాళాల్ని లీగలైజు చేయుచు స్థానిక శాఖామాత్యులొక బిల్లును ప్రవేశపెట్టారు. (అ. ప్రె.)

* * *

సింధుమంత్రులపై విశ్వాసరాహిత్యతీర్మానము

నోటీసు ఒసంగబడుట

కరాచీ, జూన్ 28:—

సింధుప్రధాని ఖాన్ బహదర్ అల్లాభక్షుపైనను, రెవెన్యూమంత్రి నికల్దాస్ వజీరానిపైనను విశ్వాసరాహిత్యమును తెలుపుచు షేక్ అబ్దుల్ మజీద్, (ముస్లింలీగు) అమీన్ ఖూసో (స్వతంత్ర) గారలు నోటీసులు నిచ్చిరి.

కాంగ్రెసువైఖరి

జూలై రెండవ తేదీతో అంతమగునట్లు శాసనసభాకార్యక్రమము నిర్ణయింపబడెను. ఇది 6 వ తేదీవరకు వాయిదావేయబడినగాని ఈ సమావేశములో ఈ తీర్మానము చర్చకు రాదు. ఒకవేళ ఎటులయినను చర్చ జరుగుచో కాంగ్రెసుపార్టీ మంత్రివర్గమును బలపరచును. మంత్రులు తమకు అధిక సంఖ్యాకబల మున్నదను విశ్వాసముతో నున్నారు. (అ. ప్రె.)

* * *

సుక్కూరు దురంతములు

శిక్షల సమాచారము

కరాచీ, జూను 26:—

సింధు రాష్ట్ర విదేశాంగ మంత్రి శాసనసభలో నేడొక ప్రకటన చేయుట సుక్కూరు దురంతముల సందర్భమున 1,481 మనుష్యులకు సంబంధించిన 248 కేసులు దాఖలు చేయబడెననియు 232 కు శిక్షపడెననియు 7 గురికి ఉరిశిక్ష పడెననియు, 22 మందికి 7 సం॥ వరకు అంతరములపై శిక్షలు విధింపబడెననియు తెలిపిరి.

కృష్ణాయపాలెం పంచాయితీ బోర్డు

తాడేపల్లిగూడెం, జూన్ 26:—

నిన్న కృష్ణాయపాలెం పంచాయతీబోర్డు కు చుండ్రు అప్పారావు రెడ్డి, బుల్లి వెంకన్న, గుణ్ణంబుల్లి రామారావు, గారపాటి గంగయ్య గార్లేకగ్రీవంగా సభ్యులుగా అసిస్టెంటు పంచాయతీ ఆఫీసరు వంకెన సుబ్రహ్మణ్యం చౌదరిగారి సమక్షాన ఎన్నుకోబడిరి.

(స్వ. వి.)

హైదరాబాదు ఆంధ్రయువతీమండలి

గోఖలే హాస్టలు స్కాలరులకు అభినందన పత్రములు

(స్వకీయవిలేఖరి)

హైదరాబాదు, జూన్ 26:—

ఆంధ్ర యువతీ మండలి పక్షమున 25 జూను బుధవారంనాడు రెడ్డి హాస్టల్లో పాపన్నపేట సంస్థానాధీశురాలు రాణీ శ్రీ లక్ష్మీదేవమ్మగారి అధ్యక్షతక్రింద ఒక అభినందన సభ నిన్న జరిగింది.

శ్రీ రంగమ్మగారు మహిళా సభాధ్యక్షురాలయినందుకు ఆమెను అభినందించి, చిలుకూరు సభా విశేషములను గురించి మాడపాటి మాణిక్యమ్మగారు ఉపన్యసించిరి. తరువాత సీతాకుమారిగారు ఆదర్శలో ఆమోదింపబడిన తీర్మానములను వివరించి చెప్పినారు.

తరువాత గోఖలేస్కాలరు ఇందూరాజారుకరు హాస్టలు స్కాలరు కుమారీవేలూరి వసంతాదేవికినీ అభినందన పత్రములు ఇవ్వబడినవి. ప్లాన్లీపాఠశాల ప్రిన్సిపాలు గారైన డిలైమా పి. హెచ్. డి. గారు, సీతాకుమారి, రంగమ్మగార్లు, ఆదివిద్యార్థినులను ప్రశంసిస్తూ ఉపన్యసించిరి.

తరువాత వసంతాదేవి సమాధానము చెప్పుచూ ఆంధ్రయువతీ మండలి మొదటినుంచీ విద్యార్థినులకు బాలూవిధముల ప్రోత్సాహము ఇస్తూవున్నదనీ ఇందులో తమ విజయానికి ఎక్కువగా శ్రీమతి డిలైమా గారికృషి తోడ్పడినదని చెప్పిరి.

ఆంధ్రవిద్యార్థినులు శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావుగారి పురాణప్రవచనం అనే ప్రహసనం ప్రదర్శించారు. మరికొందరు విద్యార్థినులు కర్రసాము ప్రదర్శించారు. చివరకు ఒకబాలిక నీరాంజన నృత్యముచేసి సభ్యురాండ్రను చాలా ఆనందపరచినది. వందనములతో సభసాలింపబడ్డది.

ఉంగుటూరు పారెస్టు పంచాయితీ ఎన్నికలు

తాడేపల్లిగూడెం, జూన్ 26:—

ఇదటి తహశీల్దారు పెనుగొండ రేమయ్య నాయుడుగారి సమక్షాన ఉంగుటూరు సెంట్రలు ఫారెస్టు పంచాయతీ యలమర్తి శ్రీ రాములు (ప్రకాశరావుపాలెం) సుంకవల్లి వేంకటకృష్ణాపర్వతాలు (నాచుసుంట) కాజ తాతబ్బాయి (యలమర్లు), దున్నాపెద సోమయ్య (గుళ్లపాడు) దిరిశపాం రామస్వామి (నీలాద్రిపురం)గా ఎన్నుకోబడినారు. చాలపోటీ జరిగెను. ఇటీవల్లనే యీక్రిందివా రెన్నుకోబడిరి. మల్లారెడ్డి రామయ్య, కలవకొలను రంగస్వామి, పోలపాక పెదగంగరాజు, జుత్తిగ నాగియ్య గార్లు. (స్వ. వి.)

నంద్యాల వైద్యవిద్యార్థి నిలయ వార్షికోత్సవం

నంద్యాల, జూన్ 27:—

స్థానిక వైశ్యవిద్యార్థి నిలయపు రెండవ వార్షికోత్సవము, మదనపల్లె వాస్తవ్యులగు శ్రీయుత యం. వి. పాపన్నగుప్తగారి అధ్యక్షతను, శ్రీ వాసవీభవనావరణమందు నిన్నటి సాయంత్రమున జరుపబడెను.

ప్రార్థనానంతరము, విద్యార్థినిలయ కార్యదర్శియగు శ్రీయుత యలమకూరు యల్లయ్య శెట్టిగారు నిలయవార్షిక నివేదికను చదివిరి.

విద్యార్థి నిలయవాసులై ప్రశంసనీయమగు అభివృద్ధిని గన్పరచినట్టియు, రాట్నముపై వడకుట, వ్యాయామము మున్నగు వాటియందు గెలుపొందినట్టియు విద్యార్థులకు రజత పతకములు బహూకరింపబడెను. విద్యార్థి నిలయవాసులకు వైద్యసహాయ మొనర్చినట్టి డాక్టరు కే. శేషాచార్లుగారికిని, నిలయవాసుల విద్యాభివృద్ధికై కృషిసల్పిన శ్రీయుత యం. ఆంజనేయులుగారికిని భద్రకు వస్త్రములు బహూకరింపబడెను.

అగ్రతీలవా రనంతర మపన్యసించుచూ ప్రస్తుత దేశ పరిస్థితినిగూర్చియు, సంఘాభివృద్ధి ద్వారా దేశమున కెట్లి సేవజేయనగు ననియు, క్రమశిక్షణావశ్యకతను గూర్చియు విపులముగా నుపన్యసించిరి.

(స్వ. వి.)

శ్రీకాకుళం స్కావింజర్ల సమ్మె

26:—మొన్న 24 వ తేదీ మంగళవారం ఉదయం నుండి శ్రీకాకుళం మ్యునిసిపల్ పారిశుద్ధ్యపుపాళ్లు సమ్మెనుప్రారంభించిరి. వీరిలో ఒకరిద్దరు క్రమంగా పనిచేయనందున తీసివేయబడినట్లు నోటీసు యివ్వబడినకారణముగా యీసమ్మె ప్రారంభమయ్యెను కాని సమ్మెలోపూర్తిగా అందరు పాల్గొనని కారణమున పట్టణ ఆరోగ్యమునకు భంగము రాకుండునట్లు యిప్పుడు పనిలోయున్న స్వల్ప స్కావెంజర్లతో పురపాలకసంఘమువారు ముఖ్యమయిన పనులను పరిశుభ్రతలను భద్రముగా చేయుచున్నారు. (స్వ. వి.)

లక్-మింస్కులయుద్ధం

(1 వ పేజి తరువాయి)

హాంగోరేవుపై ఫిరంగులను కాల్పుట

రష్యా-ఫిన్లాండు యుద్ధానంతరము హాంగోరేవు అనునది రష్యాకు కవులుకు యివ్వబడెను. ఈరేవుపై ఫిన్లండుసేనలు ఫిరంగులను బారుచేసి కాల్చుచున్నవి. రష్యనువిమానాలు ఆ సమీపంలో ఉన్నఫిన్లండు తాలూకు ఎకిమోవ్ రేవుపై బాంబులను వేయుచున్నవి. ఈ రష్యను విమానాలు హాంగోరేవులో మకాం చేసియున్నవి.

ఆలండుదీవులమీదుగ గరిబుధవారంనాడు, గురువారంనాడు రష్యనువిమానాలు ఎగిరిపోయెను. కాని బాంబులను వేయలేదు. అచటకు ఫిన్లండుసేనలు పంపబడెను. కాని గత సంవత్సరం రష్యావారి ఉత్తరువుప్రకారం ఆసేనలు నిరాయుధ మొనర్పబడెను.

ఫిన్లండులోని రష్యనురాయబారి ఇంకను ఫిన్లండుముఖ్యపట్టణ మగు హెల్సింకీలోనే ఉన్నాడు కాని ఫిన్లండులోని రష్యను కాన్సల్సు (ప్రతినిధులు) 6 మంది ఆలండు దీవులనుండి హెల్సింకీకి వచ్చిరి. వారివెంట వారి సిబ్బంది 30 మంది వచ్చిరి. హెల్సింకీలోని రష్యనురాయబారి కార్యాలయములోనివారు కొలదిదినములక్రిందటనే రష్యాకు వెళ్లిరి. కార్యాలయమును సైనికులు కాపాడుచున్నారు.

జర్మను ప్రభుత్వ ప్రకటన

బర్లిను, జూన్ 28:—

జర్మను ప్రభుత్వ మిట్లు ప్రకటించెను:- రష్యాకు చాలా ప్రతికూలంగా కొన్ని యుద్ధరంగములలో యుద్ధము జరుగుచున్నది. ఈవిషయమును రేడియోలో వెల్లడించేదాకా యీ విషయములు రష్యనులకు తెలియగలవు. కనుక ఇదినరకు వలెనే ఇప్పుడు కూడా వెల్లడింపజాలము. కాని యుద్ధము యావత్తు నిర్ణయించుకున్న పాలు ప్రకారంగానే సాగుచున్నది.

హంగరీసేనలు రంగములోనికి ప్రవేశించినవి

హంగరీ దేశపు సేనలుకూడా యుద్ధరంగములో ప్రవేశించుటవల్ల రష్యను యుద్ధరంగమందంతటను పూర్తిగా ఎదిరించుటకు అవకాశ మేర్పడినది. హంగరీ దేశపు సరిహద్దులలో నున్న కార్పేథియను పర్వత ప్రాంతాలలో రష్యను సేనలు ప్రస్తుతం చెలరేగియున్నవి. లోవ్ వద్ద జరిగే యుద్ధములో యీ హంగరీ సేనలు ప్రవేశింపగలవు.

రోము, జూను 28:—

జర్మను సేనలు కోరిన ప్రదేశములకు ముందంజ వేసి పోవుచునే యున్నవి.

డాన్యూబు డెల్టా వద్ద రష్యను ఆకాశయోధులు దిగిరి.

రష్యను యుద్ధనావ ముంచబడెను

మాస్కో నా అను రష్యను డెస్ట్రాయరు (యుద్ధనావ) నల్లసముద్రములో కాంస్టాంజా రేవు వద్ద ముంచబడెను. మరొక రష్యను యుద్ధనావ చెడిపోయెను. 180 రష్యను విమానాలు నష్టమైనవి.

బుఖారెస్టుమీద రష్యనులు బాంబులు వేసిరి కాని నష్ట మేమియు కలుగలేదు.

జర్మను విజయములు

హిట్లరు మకాముండి వార్త

బర్లిను, జూను 28:—

యుద్ధరంగమువద్ద నున్న హిట్లరుయొక్క మకాముండి యీ క్రిందిరీతిగా ప్రకటింపబడెను.

రష్యను యుద్ధరంగములో జర్మను విజయములు రేపు ప్రత్యేక ప్రకటనగా వెల్లడింపబడును.

రష్యను యుద్ధరంగములో జర్మను విజయములు రేపు ప్రత్యేక ప్రకటనగా వెల్లడింపబడును.

రష్యను ప్రభుత్వ ప్రకటన

లండను, జూను 28:—

రష్యను ప్రభుత్వ మిట్లు ప్రకటించెను:- జూను 27 వ తేదిని మిన్స్క్ ప్రాంతములోను లక్ ప్రాంతములోను ఘోరమైన పోరాటము జరుగుచున్నది.

ఫ్రూటునదిని దాటు జర్మనుసేన ధ్వంసమగుట

ఫ్రూటునదిని దాటుటకై యత్నించిన ఒక జర్మనుపటాలం పూర్తిగా నాశనము చేయబడినది. 800 మంది జర్మనులు ఖైదీలుగా కూడా పట్టుకోబడిరి.

457 జర్మనువిమానములు ధ్వంసమైనవి

లండను, జూన్ 28:—

ఇంతవరకును 457 జర్మనువిమానములు నాశనరచేయబడెనని రష్యను రేడియోలో ప్రకటింపబడెను.

రష్యను విమానాలు లోనింగ్సుబర్గు, వార్సా, బుఖారెస్టు, లోయెస్టీ, కాన్‌స్టాంజానగరములపై తీవ్రముగా బాంబులను వేసెను. బుఖారెస్టునగరంలోని రుమేనియా ప్రభుత్వం చెదలిపోయెను. రష్యనువిమానాలు బాంబులుపేయుటవల్ల చెదలిపోయెను. కాబట్టి దీనివల్ల రష్యనుబాంబువిమానాల సామర్థ్యం తెలియగలదు.

గామెలిన్ సేనాని

తప్పించుకొనెనట

(౫)

జర్మను రేడియో వార్త నిజం కాదని విచీవారన్నారు

మాజీ ఫ్రెంచిసేనాని ఉదంతము

అడ్మిరల్ డార్లను మంత్రులతో సంప్రదించుట

లండను, జూన్ 28:—

గామెలిన్ సేనాని జైలునుండి తప్పించుకొన్నాడని జర్మనురేడియో తెలుపుచున్నది.

అరెస్టు కథ

పూర్వం ఫ్రెంచి సర్వసేనానిగా నుండిన గామెలిన్ నిన్న బూరాసాజైలునుండి తప్పించుకొన్నాడని విచీనుండి వచ్చినవార్త ను జర్మను ట్రాన్సుటీమన్ ఏజెన్సీ ప్రసారంచినది. అతడు తప్పించుకొన్న సంగతిని ఇవాళ (శనివారం) విచీలో ప్రకటింపబడినదని ఆ ఏజెన్సీ తెలుపుచున్నది.

గామెలిన్ సేనాని వయస్సు 68. "రాజ్యక్షేమానికి విరుద్ధమైన పనులు చేసినందుకు గాను" అతనిని, డలాడియర్, బ్లం మొదలగు ఫ్రెంచి మంత్రులను మార్షలు పెటెయిను ఆజ్ఞానుసారం గత సెప్టెంబరులో అరెస్టు చేసిరి.

తప్పించుకొన్న కథ

గామెలిన్ సేనానిని మొదట ఇతర నాయకులతో పహారియోం దగ్గర చాజలోంచాటోలో నిర్బంధమున

వుంచిరి. గత సంవత్సరం జూనులో ఫ్రెంచివారు జర్మనులకు లొంగిపోవుటసమీపముగా మెలిన్ సేనానిని తొలగించి, వేగాన్ సేనానిని ఫ్రెంచి సర్వసేనాపతిగ నియమించిరి. లొంగిపోవునంతస్థితికి తెచ్చిన ఫ్రెంచిసైనిక పరాజయములకు నిందను గామెలిన్ సేనానిపై మోపిరి. ముఖ్యంగా బెల్జియంలో పెడానువద్ద జర్మనులు లోపలికి చొరబడి, బ్రిటిషువందునకు ఫ్రెంచిసేనలకు సంబంధములేకుండ జేసినందుకు బాధ్యత గామెలిన్ సేనానిపై వేయబడెను. జర్మనుల పోటుకు ఎదురుజూడకుండా అతడే ముందు దూకియుండవలసినదని అనేకమంది సైనిక వ్యాఖ్యాతలు వ్రాసియుండిరి అతనిని ఉద్యోగమునుండి తొలగించిన తర్వాత "నన్ను పంపివేసినందుకు వారు విచారించే దినము రాగలదు" అని అత డన్నాడట.

ఇద్దరిని అరెస్టుచేయుట

దేశభద్రతాపోలీసు ఫ్రాన్సులోంతటను గామెలిన్ సేనానికొరకు వెదకు మన్నారనిన్ని, అతడు తప్పించుకొనుటకు సాయపడినందుకు ఇద్దరిని క్లేర్మాంటు ఫెరాండులో అరెస్టుచేసిరనిన్నీ బర్లినువార్త తెలిపినది.

తప్పించుకొన్నవార్త నిజంకాదు

విచీ, జూన్ 29:—

గామెలిన్ సేనాని తప్పించుకొన్నవార్త నిజంకాదని ఫ్రెంచి అధికారవర్గములవారంటున్నారు.

అడ్మిరల్ డార్లన్ సంప్రదింపులు

బర్

తమాషా—ఖులాసా!

❋ భావసంచారి ❋

భారతదేశం కామధేను వన్నారు. అట్టి ఈభారతదేశమే దరిద్రనారాయణునిశాశ్వత పట్టాభూమిగా ఉంది. భారతదేశం మతముల పుట్టినిల్లు. కాని ఈభారతదేశమే నేడు జాతి మత విభేద విద్వేషములతో రక్తసిక్తమౌతోంది. మతముల పుట్టినిల్లు నేడు మతముల గిట్టనిల్లయినది. త్యాగభూమి, యోగభూమి ఆన్నారు ఒకప్పుడు. ఇప్పుడు భోగభూమి రోగభూమి అయింది. "ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే" అని లోకానికి చాటించినది మన భారతగీతాసారము. లోకాన్ని ఉద్ధరించవలసిన భారతదేశం, సుశ్లోకమైన భారతదేశం, అశ్లోకాలు చదువుతూ శోకిస్తోంది. సత్యహరిశ్చంద్రుడు పుట్టిన దేశంలోనే మీర్జాఫర్లు మీర్ ఖాసీంలు వెలిసారు - చివరకు వారుకూడా పెద్దలలో కలిసారు - ఏదినము ప్లాసీ యుద్ధంలో క్లయివు జయించినాడో ఆ దినమే యీ దేశంలో బ్రిటిషు రాజ్య సంస్థాపనా సుముహూర్తదినము. బంగారంవంటి బెంగాలు రాష్ట్రం ఆనాడే ఆంగ్లేయులచేతులలోకి వచ్చింది ఆనాటి యీదేశంలో ఇంగ్లీషువారికి భోటీగా తమ భాటీని చూపించుచున్న ఫ్రెంచివారి బలం తగ్గింది - ప్లాసీయుద్ధంలో క్లయివు తన పదవిని దక్కించుకొన్నాడు. అంతటితో ఈదేశంలో ఫ్రెంచి ప్రతినిధిగా నుండిన డూప్లే శోకమడతపెట్టాడు. భారతదేశానికి ఆనాడే, ఆ ముహూర్తంలోనే బ్రిటిష్‌వారితో దాంపత్యం ఏర్పడింది. ఈపుణ్యం కట్టుకొన్న విద్యాధర్ తనసేనలతో తాను క్లయివు పక్షం చేరి తనప్రభువుకు తాను ద్రోహం చేసాడు. బెంగాలుకు నవాబుగా తాను కావచ్చునని ఆశతో తనప్రభువైన సురాజుద్దౌలాకు ద్రోహంచేసాడు. క్లయివుసెదిరించి యుద్ధం చేస్తానని సేనలతో జెల్లి, ఆఖరుకు క్లయివు పక్షం చేరి, తన ప్రభువుకు ద్రోహంచేసాడు. సురాజుద్దౌలా క్రూరంగా ఆంగ్లేయులను తీకటికొట్లో బంధించి నంపినాడనే కథ నేటివరకు మనపాఠశాలలలో మన విద్యార్థులుచదువుతున్నారు. కలకత్తాలో తీకటికొట్లో ఆంగ్లేయులను బంధించి బుద్ధిపూర్వకంగా సురాజుద్దౌలా చంపినాడనే కారణంచేతనే ప్లాసీయుద్ధం జరిగిందన్నారు. సురాజుద్దౌలాయొక్క సేవానియైన మీర్జాఫరు తన ప్రభువుకు తానే ద్రోహము చేసి బ్రిటిషువారి పక్షం చేరాడు - సురాజుద్దౌలాను తొలగించి మీర్జాఫరునే బెంగాలుకు నవాబుగా చేస్తానని క్లయివు వాగ్దానం చేసాడు. ఈ ఆశచేతనే అధర్మం చేసాడు. నవాబుకు ద్రోహం చేసాడు - పరాయివాళ్లను నమ్మి తన్ను తాను అమ్ముకొన్నాడు. "సుజలాం, సుఫలాం, మలయజ శీతలాం, సస్యశ్యామలాం," అనదగినటువంటి విమలగంగా సలిలసంజాత సస్యసంభరితమైన బెంగాలు రాష్ట్రమును, బంగారు గడ్డను పరహస్తగతం చేసాడు. ఇంత ద్రోహం చేసి తానుమాత్రం ఉట్టికట్టుకొని ఊరేగినాడా? ఆదీలేదు. మీర్జాఫరును కూడా క్లయివుప్రభువు ఏదో ఒక కారణాచేత తొలగించాడు. మీర్జాఫరుకంటెఎక్కువగా లాంగి వంగి సలాముచేస్తా నన్నాడు. మీర్కాసీం-అంతకంటే ఇంకేం కావాలి? మీర్జాఫరును లాగివేసి మీర్కాసీమును ప్రతిష్ఠించారు. మీర్కాసీముకు మాత్రం మిగిలిన మిరాశీ ఏమిటి? దురాశచేత ద్రోహంచేసిన వాళ్లకు మిరాశీ ఏమిటి? "ఛలో! అదుగో వారా శ! అదిగో బంగాళాఖాతసముద్రం. కావలిస్తే అందులో దూకు. నీ ఆశ తీరుతుంది" అనాలి. నవాబు జనాబులకు గంగాజలం పనికిరాదంటే బంగాళాఖాతంలో దిగవలసిందే. ఆనాడే ఆప్లాసీయుద్ధంతోనే, ఆ మీర్జాఫరు చేసిన ద్రోహంతోనే ఆంగ్లేయులకు అర్పితమైంది యీ కామధేనువు ప్లాసీ అంటే పలాశ వృక్షములు గల పవిత్ర క్షేత్రము. ఆ మొదుగుకెట్ల వనము లో బ్రిటిషు సామ్రాజ్యశంకుస్థాపన జరిగింది. ఎక్కడ పారతంత్ర్యానికి శంకుస్థాపన జరిగిందో అక్కడే స్వాతంత్ర్యానికి సమాధినిర్మింపబడినదని గ్రహించాలి. ప్లాసీయుద్ధానికి కారణం కలకత్తా తీకటికొట్టులో ఆంగ్లేయులను బంధించి బాధించడమే అని మన దేశచరిత్రలో వ్రాశారు. దానిని మనవాళ్లు మననంచేశారు. ఆచరిత్రనాధనే స్కూళ్లలో విద్యార్థులందరూ ఇన్నాళ్లనుంచీ నేర్చుకున్నారు. కాని, యింతా పుక్కిటి పురాణం- కల్పితగాథ. పట్టిపోర్డ్సీ, ఇప్పుడు మళ్లీ మన ఆంగ్లేయప్రభుత్వమువారు ఏమనుకున్నారో, ఏమో, చరిత్రలో, స్కూళ్లలో పిల్లలు చదివే దేశచరిత్ర గ్రంథాలలో, యీ కలకత్తా తీకటికొట్టు సంగతి మనపాఠ్యగ్రంథకర్తలు వ్రాయ కూడదన్నారు. నిన్న సింధురాష్ట్ర ప్రభుత్వమువారు యీ ఉత్తరువు జారీచేసారు. ఆ విషయం బడి లోపిల్లలకు బోధించవద్దన్నారు. ఆవిషయమై పిల్లలను పరీక్షలలో ప్రశ్నలు అడుగవద్దన్నారు.

నిజమేమిటో అబద్ధమేమిటో, అభంశుభం తెలియని అమాయికులను పిల్లలకేమి తెలుస్తుంది పాపం! అందులో, పూర్వచరిత్ర, తాతల నాటి చరిత్ర ఎట్లా తెలుస్తుంది? నిజంగా తల్లియెవరో తండ్రియెవరో పిల్లవాని కేంతెలుస్తుంది? "నేను నీతల్లినికాను. నిన్ను నేను పరిష్కరగా తెచ్చి పెంచుకున్నాను" అని పెంపుడు తల్లి, పిల్లవానితో చెప్పేవరకు, కన్నతల్లి యెవరో పెంపుడు తల్లి యెవరో పిల్లవాని కెట్లా తెలుస్తుంది? అంతవరకు అజ్ఞానంలోనే ఉంటాడుగదా? అంతవరకూ తాను సమ్మినది అసత్యం అనే అనుమానంకూడా కలుగదు. పూర్తిగా అజ్ఞానాంధకారంలోనే ఉంటాడు. కూపస్థమండూకంగానే ఉంటాడు. చీకటికొట్టులోనే పడిఉంటాడు ఏ చీకటికొట్టులో బంధించి ఉంచితే, ఏ "బ్లాక్ హోలు" (Black Hole) ఏ "నల్లకన్నములో" పడిఉండమంటే ఆనల్లకన్నములోనే పడిఉంటాడు. ఆ అంధకారాగారములోనే అంధప్రాయుడైపడిఉంటాడు. "వైకుంఠుడు కృతాపరాధి యతనిన్ వర్ణింపనీకేటికిన్" అని హరినామస్మరణకూడ చెయ్యకూడదని ప్రహ్లాదుణ్ని నిర్బంధిస్తే, దయాసత్యస్వరూపుడై సాక్షాత్కరించిన "శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ" అని ప్రహ్లాదుడన్నాడు. సత్యస్వరూపుడే భగవంతుడైనప్పుడు, దయామయుడే భగవంతుడైనప్పుడు, సత్యము, అహింస, యీ రెంటి ప్రభావాన్ని తీకటికొట్టులో బంధించడానికి బ్రహ్మకైనా తరంకాదు. అందుకనే "శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ - విష్ణు నాకర్ణించు వీనులు వీనులు" అని స్మరించవద్దంటే, దాని నే మరింత బాహాటంగా చెప్పి వాక్స్వాతంత్ర్యం కావాలన్నాడు ప్రహ్లాదుడు. ప్రహ్లాదుణ్ని తీకటికొట్టులో వేస్తేమాత్రం తీకటికొట్టులో ఉంచగల్గినవా డెవడైనా ఉన్నాడా? అహింసామూర్తియైన ప్రహ్లాదుడే మైనా పల్లెత్తుమాట అన్నాడా? దయామయుడైన, పరమసాత్త్వికుడైన, పరాభక్తితత్పరుడైన ప్రహ్లాదుడు భగవత్సమానుడు. ప్రహ్లాదునకు కూడా రానిఆగ్రహం, ఉగ్రరూపం దాల్చిన భగవంతునకే వచ్చింది. నరసింహమూర్తి హింసామూర్తియైనాడు. భగవంతుడు దయాస్వరూపుడుగా కన్పించలేదు. రాక్షసులను మ్రింగే రాక్షసుడుగా సాక్షాత్కరించాడు. భక్తుడు ఒకతత్వంతో ఉపాసన చేస్తే భగవంతుడు విరుద్ధతత్వంతో ప్రత్యేక్షమైనాడు. ప్రహ్లాదుడు శుద్ధ సాత్త్వికతత్వం అవతరించినట్లుగా ఉన్నాడు. ఈ ప్రహ్లాదుడు ఆరాధించి ఉపాసించుచుండిన భగవత్స్వరూపం ఎట్లా అవతరించిందో చూడండి—హింసకు అహింసకు తత్త్వభేద మేమిటో, సన్నిహితత్వ మేమిటో ఇక ఆలోచించుకోండి? అది అర్థంచేసుకొన్నవాడే మహాత్ముడు. భగవంతునిలో ఆరెంటికీ భేదంలేదు. లయస్వరూపుడైన శివునకూ, సృష్టిరక్షకుడైన విష్ణువునకూ, భేదంలేదు. భేదం ఉన్నదనే వాదంలో సారం లేదు. అబ్బాయికి నాన్న-అమ్మకు భర్త-అల్లునికి మామ. కాని, నాన్న, భర్త, మామ అంతా ఒకటే మూర్తి. మనకోర్టులో న్యాయమూర్తి, ఇంట్లో భార్యకు ప్రియభర్త. శివకేశవులు ఒక్కటే గాని రెండుకాదు. "ఏకమేవాద్వితీయం" ఈ అద్వైతతత్వం గ్రహిస్తే హింసకు అహింసకు భగవంతుని కార్యకలాపంలో తేడా లేదు. వర్గం కురిపించిన భగవంతుడే వరదలు కల్పిస్తాడు. భూమిని ఫలింపజేసిన భగవంతుడే భూమిని కంపింపజేస్తాడు. స్తంభం బద్దలుచేసినట్లుగా భూమిని బద్దలు చేస్తాడు. క్వెట్టాబంటి పట్టణాన్నికూడా కట్టినదీ కట్టినట్లుగా పాతాళంలోనికి పడద్రోసి నాశము బిగిస్తాడు. మహాపట్టణాలను కూడా పెప్పెరమెంటు బిళ్ల మింగినట్లుగా మింగుతాడు. చెన్నపట్టణమంటే భగవంతుడికి భయమా? ఫోర్టుసెంటుజార్జికోట అంటే భయమా? దానిలో ఉండే ఫిరంగులంటే భయమా? మొన్న చెన్నపట్టణంతా అరనిమిషం గజగజలాడిపోయింది. ఎవరిమట్టుకు వాళ్లు తలతిరుగుతోంది అనుకొన్నారు. పైత్యం ప్రకోపించినదనుకున్నారు. చివరకిది పైత్యం కాదని సత్యంగ్రహించారు. తల తిరుగుటకు కారణం భూతల సంచలనం అని గ్రహించారు. కాని భూమి కంపించడం యెందుకో యెవరూ చెప్పలేకపోయినారు. భూమిని మోసేటటువంటి అష్టదిగ్గజాలు బుజాలు మార్చుకుంటాయి అనిన్నీ, అటువంటి సమయంలో భూమి అటుయిటు ఊగుతుందనిన్నీ, అదే భూకంపమనిన్నీ అప్ప

(౫ వ పేజి చూడుడు)



చెక్కుతెమ్మెరలు

(౫౫)

బ్రహ్మజోస్యుల శ్రీరామమూర్తి

పద్మముఖపద్మ భేదభావము లెఱుగక
పిల్లగాలు లెల్లెడ విజృంభించెగ నంత
నానవనాంభోజ చకిత భృంగినినాద
సముదయమ్మున కొకవింత జాడ దోప.

తిరిగిరాధను తన్మతి స్థిరమునందు
పూర్ణచంద్రుని బక జపంబుల దలంచి
గాలి రోసున్న దీపమ్ము వోలె గదలి
గాలితో నూగి తిరిగి యాగాలి కెదుర
తనదు నెమ్మొగం బిడి వలదనగనోపు.

గాలిబోసుకు తిత్తులై తేలుచున్న
మేలుబుగ్గలు బుడగల బోలుచుండ
గాలులం బుక్కిలించి మీగాలవరకు
గగురు బాడిపించు చల్లని గాలిలోన
చిరునగవు జిల్లుతేనెల జిల్కునట్టి
కలకలంబుల గాలి పెగాలి విసరె.

తేటిముంగురులు

కడుపులు నిండినగాని యుత్తరువీము పొమ్మనుభంగి పైగ్రమ్ము నొకతె
జుంజుమ్ముమేళాలు చూపె వేణువులంచు పెల్లగించుకు రాదపించునొకతె
పెడపాపిడిం దాండవించి పుప్పొడిపొలి మేరహద్దుల ఖిన్నమించు నొకతె
చెమటలార్పెడు మారుతముల కడ్డంబాచు గములుగూర్చి రజంబు నిముషు [నొకతె

అనుభవించెడు వారలు ననుభవితము
లనుభవించెడు తావులు ననుభవములు
తేటు లగుచుండె తేటిపందిళ్లయందు
తేటి ముంగురుల్ పూదేనె తేట లగుట.

వింతలోకం

ఉత్తరహిందూస్థానంలో పార్శ్వనాథమనే ఒకకొండ. ఆకొండలో కొల్లకొల్లలుగా గుహలు. ఆగుహల్లో 'అనంతనంగా' రోజుల్లో ఋషులు నివసిస్తూవుండేవారట. ఆ సంగతి దేవు డెరుగును గాని.....

ఇప్పటిమట్టుకిప్పుడు తేనెటీగలు తెప్ప తెప్పలుగా తెట్టెలు కట్టుకొని వాట్లో నివసిస్తున్నాయి; జుంజుమ్మంటూ నిత్యనివాసం చేస్తున్నాయి.

అయితే యేమి అంటారు. అవునా? వినండి మరి, ఆ తేనెటీగల దివ్యలీలలను. అవి ఆ అవసీధరంమీదికి హిందూప్రజను తప్ప తతిమా ఏప్రజనూ పనేమిరా ఎక్కనీయవట. కాదుగూడదని యెవరైనా యెక్కడానికి యత్నించినారా, మతుకుణంలో జాతిజాతి అంతా ఆ ఆసామీచుట్టూ ముసురుకొని ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగిస్తాయి. ఎంతమంగో యూరోపియనులు ఆ కొండమీదికి ఎక్కడానికి ప్రయత్నించి చూచినారట గానిచో కలు ముడుచుకొని తిరిగిపోవలసివచ్చిందట వచ్చినదారినే—బతికి బయటపడితే చాలని.

ఆ తేనెటీగల ఈ చర్యలోని మర్మమేమిటో మహామహులే నిర్ణయించలేకుండా వున్నారు. హిందువులనీ, పరాయివారనీ అని యేలా తెలుసుకోగలుగుతున్నాయో మరి. ఒకవేళ, అయితే గియితే, వచ్చినవారి వాసనబట్టి అవి వారు ఫలానా వారని పోల్చగలుగుతున్నాయో ఏమో! అయితే అవవచ్చు. ఒక్కొక్క దేశస్థులకు ఒక్కొక్కవాసన ఉంటుందట. ఒకదేశ విదేశీయులవాసనలు సోగానే అపహ్యించుకొని ఈతేనెటీగలు వారిని దరికిరానియ్యడం లేదేమో! అదే నిజమయితే వాటి ఘ్రాణశక్తిని నిజంగా మెచ్చుకోవలసిందే.

గ్రంథసమీక్ష

హిందూమతము

"హిందూమతము" గ్రంథకర్త శ్రీ జటావల్లభుల పురుషోత్తముగారు, ఎమ్. ఏ. రిటైర్డు సంస్కృత కళాశాలా ప్రధానాచార్యులు. పేజీలు 186. వెల 0 12-0.

సుప్రసిద్ధ పండితులును, గ్రంథకర్తలు నగు శ్రీ జటావల్లభుల పురుషోత్తముగారు వేదార్థ పరిజ్ఞానముతో, పండిత పామరజన మనోరంజకముగా రచించి ప్రకటించిన 'హిందూమతము' అను గ్రంథము విమర్శనార్థము మా కార్యాలయము నలంకరించినది.

హిందూమత మనగా 'శ్రుతి, స్మృతీతిహాసపురాణసదాచారములచే ననాదినుండియు నీయార్యావర్తమున సర్వవిధముల వ్యవహారమును గనుచుండిన వర్ణాశ్రమధర్మము' అని గ్రంథపీఠికయందు శ్రీ కళ్యాణానంద భారతీస్వామిగారు నిర్వచించుచున్నారు. ఈ సనాతన ధర్మమునుగూర్చి గ్రంథకర్త 8 అధ్యాయములు గల గ్రంథము వ్రాసిరి.

వర్ణాశ్రమ ధర్మముపై నాధారపడియున్న ఈ సనాతనమతమును నాశము చేయుటకు బౌద్ధ, జైన, తురుష్కమతము లెంత ప్రయత్నించినను లాభము లేకపోయెను. ఈ అవాంతరములను జయప్రదముగా నెదుర్కొని, ఒక్క బౌద్ధులైనను దేశములో లేకుండచేసిన ఋషిమతమునకు పాశ్చాత్య నాగరికతా సంపర్కముచే పదునెనిమిదవ శతాబ్దమున మరియొక ఉత్పాతము సంభవించెను. ఆంగ్లేయులు మన దేశమునకు వచ్చిన పూర్వమెప్పుడును కలిగియుండనివిధమున నేదధర్మమునకు తాకిడి కలిగినది. పాశ్చాత్య విద్యావ్యామోహితులమై, స్వధర్మమును మరచిన మనకు త్యజించితిమనుట నిక్కువము. ఐనను, ఋషుల ఆత్మశక్తివలనను, వేదధర్మముయొక్క ప్రాశస్త్యమువలనను ఇంకను మన మతము సజీవముగానుండుట ఈశ్వరానుగ్రహమనియే చెప్పవచ్చును. ఈ ధర్మము నుజీవింపజేసి, ప్రపంచమునందలి మతములన్నిటికంటె మనమతము శ్రేష్ఠమైనదని రుజువుచేసి వైదిక ధర్మమునకు పూర్వపు ఔన్నత్యము కలిగించుబారము వేదముతానుయాయుల మీద మనపై కలదు. పాశ్చాత్య విద్యావ్యామోహితులమై స్వధర్మమును మరచిన మనకు శ్రీ జటావల్లభుల పురుషోత్తముగారి గ్రంథము మేలుకొలుపుగా నుండగలదు.

ఈ గ్రంథము అష్టదళపద్మమువలె నెనిమిది అధ్యాయములచే వెలయుచున్నది. (1) ప్రమాణములు (2) నవయుగము (3) వర్ణవ్యవస్థ (4) ఆశ్రమ ధర్మములు (5) కర్మకాండ (6) శీలము (7) స్త్రీధర్మము (8) భగవద్విషయము.

ఈ 8 అధ్యాయములలోను వర్ణధర్మము; ఆశ్రమ ధర్మములయొక్క ప్రయోజనము; నిత్యనైమిత్తిక కర్మల ప్రయోజనము; కర్మ, భక్తి, వైరాగ్య, జ్ఞానములు ఆవశ్యకత, ఈశ్వరభక్తి సోపపత్తికముగ, సయుక్తికముగ, ఆనుభవమునకుపరిపడినట్లును, ఎంత నాస్తికునకైనను ఆస్తిక్యము కలుగజేయునట్లు' లేట తెలుగుభాషలో, పండితపామరులకు హృదయరంజకమునట్లు వివరింపబడినది. మన ఆచార వ్యవహారాదులను నిగ్రహారాధనమును నిరసించు నైస్తవేత్యాది మతములవారికి తెగిన విధముగా ప్రత్యుత్తరమీ సంగబడినది. హిందువులలో నన్నిమతములవారికిని ఇది సమ్మతమునట్లు వ్రాయబడినది.

రజస్వలా వివాహములు, పునర్వివాహములు నిషిద్ధములని గ్రంథకర్త వాదము. ఈ విషయములో వీరితో నేకీభవింపని పండితులు చాలమంది యుందురనుట నిశ్చయము. విదేశవిద్యావిధానమువలనను, బాల్య వివాహదికము వలనను నిర్వీర్యమైయున్న హిందూజాతి యిట్టి సంస్కరణలు కొన్ని చేయకపోయినచో నశించునని వేరుగా చెప్పనవసరములేదు. కాలక్రమేణ పద్యాలను విలోకిస్తే పై వాక్యాలలోని సత్యం, విల్లడి కాగలదు.

నవ్యాంధ్ర వాఙ్మయంలో, ఎవరి మనస్సును కలతపెట్టకుండా, హృదయానికి నచ్చే విధంగా సాంఘిక విషయాలను గూర్చి చక్కని కావ్యాలు ప్రకటింపబడినై:

"కారుణ్యంబువ నష్టరానితనమున్
ఖండింపవా? యీనిరా
ధారవ్యక్తుల ఘోషణంబు వినరాదా?
నీకు నాంధ్రేయులన్
మా రాజ్యం బిడుదంచు వేడుకొనుచున్నా
బిట్టి నీకిత్తురా?
ప్రారంభంబున నిన్ను దిద్దుకొనుమయ్యా!
కోర్కె సిద్ధించెడిన్."

అని, దీనంగా, మృదువుగా, కవి, స్వసంఘానికి హితబోధ చేస్తున్నాడు.

నాగరకత అభివృద్ధి చెందినకొలది, పూర్వసంప్రదాయాలను నిరసించడం, నేటి సంఘములో ఎక్కువగా కనబడుతున్నది. పాశ్చాత్య సంప్రదాయములయందు వ్యామోహం అధికం కావడం వలన, మనసంఘమర్యాదలు తారుమారౌతున్నవి. సర్వజ్ఞుడగు కవి వీనిని గుర్తింపకపోలేదు. యెవరేమనుకొందురో యని తాను భయపడితే, తన విధ్యుక్తధర్మాన్ని నిర్వహించలేకపోతున్నట్లే నని కవి గుర్తించాడు.

"సచివసంపన్నత కూలిపోవుననియో
క్రొవ్వాడుమైసొరు బిం
తచమత్కారము లంతరించునవనియో
స్తవ్యంబు లేకుండ, గు
బ్బచనుల్ దిబ్బలుగా నొసర్చుకొని డ
బ్బాపాలచే నిల్చు, పు
త్రీచయంబుం బరిపూర్ణమాతల కేమా
తల్! కాల ధూతల్ గదా!"

అని సాహసించి పలికినాడు; ఈ దురాచారాన్ని పోనాడటానికి కన్నతల్లులు కన్నులు విప్పేవిధంగా మందలించినాడు:

"ఎప్పట్లనుండి విశాలక్షేత్రమధుర
శ్రీలాత్మసౌభాగ్యముం
జెప్పన్ నిండుపయంబ పక్కులనమూ
శీలమ్ముగూపింపగా
గొప్పల్ పువ్వుల బుక్కిలించుచును శ్రో
ణ్యంబు వాసింపగా
నప్పుడ్యాగ్యగన లూపి రాంగ్రవిభవం
బచ్చోత్తుమన్నారనన్"

ఆంధ్రస్త్రీలయొక్క అలంకారప్రియత్వాన్ని, సహజసౌందర్యాన్ని సగర్వంగా వర్ణించి, అనుకరణజాడ్యంతో అణగారిపోతూ, తెలుగువారి ప్రాక్తనవైభవాన్ని మరచిపోయి, పాశ్చాత్యవనితలవలె, పై మెరుగులతో సౌందర్యాన్ని పోషించుకొనవలచిన, తెలుగు జవరాండ్రకు కవి పైవిధంగా తెలియజెప్పుచున్నాడు. తెలుగుసంఘములో ఇతరజాతులను అనుకరించే జాడ్యం బలవత్తరంగా ఉన్నది. ఈకాంతువలన మనజాతియొక్క ప్రత్యేక లక్షణాలు మంటగలసిపోతున్నవి. నేటి కవివిటిని గుర్తింపకపోలేదు. అందులకే:

"అయ్యారు గూడకట్టు మన
కక్కరయే సుజరాతిటోపిలో
నెయ్యము లేనిచో బ్రదుక
నేర నురబ్బుల లుంగిపాత్తు లే
దయ్యెనియేని చక్కదన
మున్నది సున్న తెలుంగువానికి
దయ్యపువేషమేల మన
తాతలతండ్రుల కట్టుగిట్టదే".

"కొంకిరిచేసముల్ వలచి
కోతులయైరి తెలుంగుబిడ్డ లే
వంకకు పోయినన్ తెలుగు
వా డితడంచు దలంచునట్లుగా
సంకరలేని వేషమున
వళ్ళము తాల్చకయున్న నెవ్వకి
సంకరులంచు లోపు లెక
పక్కి మొనర్తురు లేతమాటలన్."

అని ఆంధ్రతాముద్రనిలిచియుండా లని హెచ్చరిక చేస్తున్నాడు. సజీవమైన జాతి కుండవలసిన లక్షణాలను మనము నిరసించరాదని ఎన్నోసార్లు కవి ఎలుగెత్తి చెప్పుతూ స్వసంఘాభివృద్ధికి అకుంఠితమైన కార్యదీక్షతో ప్రయత్నం చేస్తున్నాడు.

మన సంఘములో ధనికులు మధ్యమతరగతివారు, దరిద్రులు, అనే మూడురకాల వారున్నారు. ప్రథమంలో కవులు ధనికులను, రాజులను మాత్రమే తమ కృతి భర్తలగా, తమ కథావస్తువునందు నాయకీనాయకులుగా పరిగ్రహించి, వారి ఉన్నతిని గూర్చి- ఉనికిని గూర్చి గానంచేసి ఉన్నారు. ఈ మధ్యకాలంలో, కవుల దృష్టి రాజప్రాసాదాలను వీడి, సాధారణ సంసారులపై ప్రసరించినది. కష్ట కమల, స్త్రీహలశాదేవి, కమలపు తీపు, కృష్ణీలుడు, మొదలగు చక్కని కావ్యాలు, సాధారణ సంసారులకు చెందినవిషయాలకు నాలయములయి, వెలసు చూచినవి. ప్రస్తుతము, కవియొక్క చూపు, పూరి గుడిసెలపై, పేదవారి బ్రతుకు ఒండాదముపై, పడినది. అందులకే, నేటి, కావ్యాలలో, గీతాలలో కాలి పోతూన్న కడుపులు, కూలిపోతూన్న కొంపలు, ప్రతిబింబిస్తున్నవి. ఇది సంతోషింపదగిన విషయము. సజీవమైన మన సంఘములో ప్రవేశించిన అనేక దురాచారములను తొలగించుకొని, జాతిని వీర్యవంతమైనదిగా చేసినగాని మన ధర్మము తలయెత్తి నిలువజాలదు. మరియు స్త్రీలకు పూర్వముకంటె ఎక్కువ హక్కు లొసంగవలసియున్నది. మన సంఘములో స్త్రీకి గౌరవమున్నమాట వాస్తవమే. కాని వారికి అస్తిహక్కులు, మున్నగునవి అవసరమైయున్నవి. ఇందుకై స్త్రీలు చేయుచున్న ఆందోళనము సర్వజనవిదితమే.

ఇది యట్లుండె. ఈ గ్రంథమునందలి భాషాశైలియు, భావశబలతయు సమానగరిమతో నలరారుచు బాలకుల కుత్సాహము దళకొత్తజేయుచు, ఆర్యనాగరికత, సంప్రదాయముల యెడల నభిమానము కలిగింపజాలినవై యున్నవి. ఈ కారణముచేత ఈ గ్రంథమునందు ఆంధ్రులు ఆదరభావము కలిగియుండదగినదు.

(4 వ పేజి చూడుడు)

కవి-సంఘము

చిరుమామిళ్ల శివరామకృష్ణప్రసాదు

(గత ఆదివారము తరువాయి)

కాలం పెంట తెనుగువాఙ్మయంలో అపారమైన మార్పులు వచ్చినవి. సంఘాన్ని విమర్శించడానికి, కవికి భయము తగ్గిపోవటం జరిగినది. దేశంలో కవిత్వమంటే కాంతు చూపించే భూనాయకుడు కరవై పోయిన తరువాత జనసామాన్యంవైపు కవి కనుత్రిప్పవలసి వచ్చినది. శతకముల ద్వారా ప్రభువులలో కవి కొలదిగా సంఘానికి చెందిన విషయాలను గూర్చి ప్రస్తావించటం ప్రారంభించాడు. తనకు సంఘంలో గల ప్రత్యేకాధికారాన్ని కవి కొంతవరకైనా నుత్తింపగలిగాడు. సంఘ మంటే కేవలము ధనికుల బృందము కాదు, దరిద్రులజీవితాలనుగూడా తాను వర్ణించి, వారి జీవిత విశేషాలను లోకాని కెరుకపరచి వారి అభ్యున్నతికి తాను తోడుపడవలసి యుంటుందని కవి గుర్తించి,

"విశ్వసంతోషభరావంబు వినక గనక
శైలకూటాల బర్వెడి సాంధ్యకాంత
బాడెదవు స్వార్థభరతలమై, పాడినావె
కడుపుమంటను జీర్ణమాకండ్ల యెరుపు.
ఓర! మూర్ఖుడ! మూర్ఖుడా! తారకేందు
పూర్ణగగనంబు గని పొంగిపోయెదవుర!
ఆకటన్ మండువారికి నలయువారి
కన్వి పెదరోగిపుండ్లు గాయములు కావె?
వెండివరులను, బంగారుకొండగమిని,
ప్రకృతిశోభల ముదముతో బాడుచుండు
సిద్ధమాలిన కవి! ఇక చెప్పవేని
నుంది కష్టాలలో బడి మ్రగ్గుచుండ."

అని తోడి కవులను మందలించడానికి పూనుకున్నాడు. ఈనవయుగంలో సాంఘిక విషయాలలో కవి జోక్యం కలిగించుకొని, ప్రహసనముల మూలంగా, నాటకముల మూలంగా, సాంఘిక సమస్యలను కొంతవరకైనా పరిష్కరించడానికి పూనుకున్నాడు. ఈ విషయంలో శ్రీ వీరేశలింగము పంతులుగారు తక్కినకవులకు మార్గదర్శకులైనారు. ఆస్పృశ్యత, సానివృత్తి, వరకట్నములు మొదలగు సాంఘిక దురాచారాలను తాము నిర్మూలింపవలసిన విషయములుగా కవులు నిర్ణయించుకొని, కవనాలు వ్రాసి, సంఘములో బలయుక్తైతన్యాన్ని కలిగించడానికి సహాయపడినారు.

"పశు సహజమైన పురుష ప్రభావ మిట్లు
పావన స్త్రీ కళాభాగ పడవి నింత
నిరసనోన్మాద దృష్టి గణింపకున్నె?
ఋషిముఖోదర్శముల నన్యయింత్రె యిట్లు?

* * *

కన్నియను బెండ్లియాడుకో? కన్నె తండ్రి
యార్పణముజేయు శుల్కదివ్యాప్సరసను
పెండ్లియాడుకో యకట! ఈ పెండ్లికొడుకు
అడుగరే యొక్కరైన నీ యూర్యసుతుల!

* * *

సుంక మీయక మంగళ సూత్రమునకు
యోగ్యురాలు కాదేని నిర్భాగ్యయయిన
కన్య, యా జీవితమునేల కాల్చరాదు
చెడు నుదాసీనతకు బాలు నేతకన్న."

అని ప్రశ్నించి, కట్నములు తీసుకొనడం, కట్నము లివ్వడం, ఒక గొప్పమర్యాదగా, ఒకగొప్పవిషయంగా నిర్ణయించుకొని, వేలకొలది రూపాయిలకు అమ్ముడుపోయిన, పోవుచున్న, యువకులకు సిగ్గుగల్గించాడు. ఒక సంఘంలోగాని, ఒక వ్యక్తిలోగాని, పరివర్తన గొనిరావడానికి, ఆ సంఘానికి చెందిన, లేదా ఆ వ్యక్తికి చెందిన లోపాలను సూటిగా చెప్పివేస్తే, అది వారికి నచ్చక పోవడమే కాకుండా, వారిలో తలచినవిధముగా పరివర్తన కలిగించడాని కవి సహాయపడవు. అందులకే ఒకరురాచారాన్ని నాటకానికో, నవలకో, కావ్యానికో, కథావస్తువుగా నిర్ణయించుకొని, మృదువుగా సంఘాన్ని మందలిస్తూ, లోకంలో జరిగే అన్యాయాలను, హృదయానికి నచ్చేవిధంగా, కన్నులకు కట్టేవిధంగా వర్ణించి, పసివాండ్లకు తల్లిదండ్రులు చెప్పేవిధంగా, తప్పులు సవరించుకొమ్మని సంఘానికి కవి చెప్పవలసి యుంటుంది. కఠినంగా సంఘాన్ని మందలించినంతమాత్రంలో ప్రయోజనములేదు. తొందరపడి సంఘాన్ని కఠినంగా దూషించి, పడరాని ఇడుములకు గురియైన కవు లెందరో ఉన్నారు. నేడు వెలుగు జూచిన చాటు పద్యాలను విలోకిస్తే పై వాక్యాలలోని సత్యం, విల్లడి కాగలదు.

నవ్యాంధ్ర వాఙ్మయంలో, ఎవరి మనస్సును కలతపెట్టకుండా, హృదయానికి నచ్చే విధంగా సాంఘిక విషయాలను గూర్చి చక్కని కావ్యాలు ప్రకటింపబడినై:

"కారుణ్యంబువ నష్టరానితనమున్
ఖండింపవా? యీనిరా
ధారవ్యక్తుల ఘోషణంబు వినరాదా?
నీకు నాంధ్రేయులన్
మా రాజ్యం బిడుదంచు వేడుకొనుచున్నా
బిట్టి నీకిత్తురా?
ప్రారంభంబున నిన్ను దిద్దుకొనుమయ్యా!
కోర్కె సిద్ధించెడిన్."

అని, దీనంగా, మృదువుగా, కవి, స్వసంఘానికి హితబోధ చేస్తున్నాడు.

నాగరకత అభివృద్ధి చెందినకొలది, పూర్వసంప్రదాయాలను నిరసించడం, నేటి సంఘములో ఎక్కువగా కనబడుతున్నది. పాశ్చాత్య సంప్రదాయములయందు వ్యామోహం అధికం కావడం వలన, మనసంఘమర్యాదలు తారుమారౌతున్నవి. సర్వజ్ఞుడగు కవి వీనిని గుర్తింపకపోలేదు. యెవరేమనుకొందురో యని తాను భయపడితే, తన విధ్యుక్తధర్మాన్ని నిర్వహించలేకపోతున్నట్లే నని కవి గుర్తించాడు.

"సచివసంపన్నత కూలిపోవుననియో
క్రొవ్వాడుమైసొరు బిం
తచమత్కారము లంతరించునవనియో
స్తవ్యంబు లేకుండ, గు
బ్బచనుల్ దిబ్బలుగా నొసర్చుకొని డ
బ్బాపాలచే నిల్చు, పు
త్రీచయంబుం బరిపూర్ణమాతల కేమా
తల్! కాల ధూతల్ గదా!"

అని సాహసించి పలికినాడు; ఈ దురాచారాన్ని పోనాడటానికి కన్నతల్లులు కన్నులు విప్పేవిధంగా మందలించినాడు:

"ఎప్పట్లనుండి విశాలక్షేత్రమధుర
శ్రీలాత్మసౌభాగ్యముం
జెప్పన్ నిండుపయంబ పక్కులనమూ
శీలమ్ముగూపింపగా
గొప్పల్ పువ్వుల బ

'తెలుగుతల్లి' వ్యాసావళి

మహాత్ముని శిష్యులు

శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి

మానవ పాపికొండలను చేరునప్పటికి సంధ్య యయ్యెను. నావికులు పడవ నొడ్డున జేర్చిరి. గట్టుపై అన్నము వండుకొనవలసిన సమయ మది.

ఈయాత్ర కొండలందును అడవులందును సాగుచున్నది కదా! భోజనమునకు గాని, ఫలాహారమునకు గాని వలసిన వస్తువులు కన్నుబొడుచుకొనినను ఈతావులందు కానంబడవు. ఘోరమైన తప సానరించినయెడల కొండచరియలందును, చిట్టడవులందును శంఖచక్రధారియైన శ్రీమహావిష్ణువు సాయోత్కరించునేమో! కాని కప్పుకాఫీ కంటబడదు. టీ నీళ్లు దొరకనియెడల, శపించి ప్రపంచమును దగ్ధముచేతునని ఆధునిక శాపాయుధు డైవ్వడైన శపథముచేసినను, ప్రపంచములు జెగ్గిలినను, పదునాలుగు భువనములు తలక్రిందులైనను, ఆనీళ్లే తావులందు లభింపవు. ఎంతమావులలో దోసిలి నిండునే మో కాని యిచట కాఫీగతప్రాణులు కడుపులు నింపవు, ప్రపంచము లో కొంత పరపతి సంపాదించవలెనని కృతనిశ్చయుడై, నడుము గట్టి, జెబ్బకొట్టి తుంబురుశాస్త్రి కాఫీని సేవింపనారంభించినాడు. మక్కువ మిక్కిలి యనుటచే కలశములకొలది దానిని మ్రింగుటచే అన్నహితవు చచ్చి స్వర్గమున చేరుకొనినది. కొంత కాఫీపొడుము యాత్రకై అతడు మూటగట్టి నాడు. తోడ్కొనక నస్యముకూడ నుండుటచే కాఫీపొడుమని ముక్కుపొడుమును వాడి, శ్రీరామగిరియొద్ద త్రివిక్రముడై కొంత దీర్ఘత్వమును సాగించి దానిని గోదావరి కప్పగించినాడు. భోజనసామగ్రి నావయందు కలదుకొండలందును, ఇసుకతప్పలమీదను మేనుపంట జేసికొనవలసి వచ్చెడిది. గాంధిజీ తెలిపిన జీవితవిధానము నవలంబించుట మహాయైన సాధ్యముకాదేమో? ఇట్టి ప్రదేశలందు అది సుసాధ్యము. వంటపనియందు, వస్త్రంగిపని యందు, చాకలిపని యందుడి రాధాజైన నీచోటులందు తనంత దా నొనరించుకొనవలెను. నాగరక దురభ్యాసములిందు తలయెత్తలేవు. ఆత్మసంయమ మిచ్చోట అలవడునట్లు నగరములం దలవడనేరదు కోట్లైను ప్రోగోనరించి మేము శాస్త్రికిచ్చువారము. వంటయందు సిద్ధహస్తుడనని ఆతడు చెప్పుకొనువాడు. నీ ప్రజ్ఞను రూఢిచేయవలసిన సమయ మిది సుమీ అప్డేట్ భీమా! పోరర్ను నలా!" అనునప్పటికి ఉన్మత్తుడ్బి, మారాడక అతడు నడుముగట్టి వంట చేయువాడు. కాబట్టి చేయి గాల్చుకొనవలసిన అక్కర నాకుగాని పుష్పదంతునకు గాని కలుగలేదు. రెండు చంపకములను, మూడు ఉత్పలములను, నాలుగు ఉపమలను మరి రెండుకర్పూరధారయ సమాసములను తుంబురునిచే తినిపించి, వానిచే పచనాదిక్రియలను సాగించి కడుపులు నింపుకొనువారము. మంచి మాటవలన అడవులందు సయితము కొండలందుసయితము పరమాన్నమును పడయవచ్చునుగదా! తుంబురశాస్త్రి ఒకప్పుడు చిదానందయోగి యనుచుండును; ఇంకొకపుడు భుసలుస్సులన్నను అగ్నిహోత్రు డనుచుండును ఆతడు రుద్రావతారము దాల్చినపుడు మేము ఉపవాసముండి భజనచేయవలసిన దే! పొగడ్త హెచ్చుస్థాయిలో నడువనప్పుడు ఈముప్పు వాటిల్లెడిది. "ప్రొద్దునలేచి నా మొగముచూడవద్దు" అని అభినవతుంబురుడు పాపము, తనంతదానుమాకు వార్నింగు ఇచ్చువాడు. చూస్తే కురుక్షేత్రము అగపడును. ఆహారము కొరకు, అని ఆతడనువాడు. అమాయికుడు! హాస్యప్రియుడు! ఇట్టివాడు ఎన్నడైన రుద్రుడైనసేమి? ఆతనిఫాలతలమున చందురుడు కన్నులపండు వొనరించుచునే యుండును. మరుకుణమున నాతడు నటరాజై నృత్యము చేయుచుండును. మనుష్యహృదయగ్రథన మెంతచిత్రమైనదో! సూర్యకిరణమండలి సప్తరాగములవలె వాణీవీణయందలి సప్తస్వరములలో విభిన్నభావములును వివిధరసములును అందు విజృంభించునుగదా! ఈయాత్రయందు మాకు అన్నమును ఆనందమును ప్రసాదించినవాడు అభినవతుంబురుడుసుమీ! తనకు వచ్చిన నాటకపు దరువులను అభినయపూర్వకముగా చేయుచు ఆతడు వంటచేయువాడు. గిన్నెలనొరులనంటనీయక ఆతడే గీతాలాపన మొనరించుచు తోముచుండువాడు. అట్టిప్రకృతి నలవరుచుకొనువాని కెట్టికష్టమును లేదు. అంతరంగికముగ వాని యున్నతహృదయమునకు అంజలి ఘటించునాడను.

సమీపమందలి వెదురువనములో కొంత దూరము మసలినాము. బౌద్ధవాఙ్మయమున మానసగోచరమగు వేణువనము, జేతవనము, లుంబినీవనము, అనాథపిండికుని ఆరామము, మృగదావనము, రాజగృహసామీపస్థవనము ఆ ముహూర్తమున మానసదిశావలయ మునతో నెడివి. వింధ్యవనము, సైమిశవనము, హిమగిరివనము ఒకప్పుడు లోచనగోచరమైనేదు హృదయనిధియం దగపడినవి. ఆవనములకును ప్రస్తుతముహూర్తమున నలువలంకులంగును ఆవరించి, దండకవన మని యొక్కప్పుడు ప్రశస్తినందిన వనమునకు ఎట్టియాంతరంగిక బాంధవ్యము కలదో! ఈ బాంధవ్యము భారతీయభావమునకు, భారతీయసంస్కృతికి, భారతీయసాహితికి, భారతీయసంప్రదాయమునకు, భారతీయ విజ్ఞానమునకు సంబంధించినది. భారతభూమియందు మూలమూలలందు వపించుహారు సయితము వైజ్ఞానికవీధులందు ఏకగ్రీవముగ నొకప్పుడు జేజేలు పాడి, జగతీహృదయమున మధురమంజుల భావప్రవంతిని వెలారింప జేసిరి భావదాస్యము సంక్రమించిన దుష్టముహూర్తమున, తమవైజ్ఞానికవీధులనుండి దూరస్థులయి, అంతఃకలహములందు ఆత్మానందమును ఆహుతిచేయుచు వారు భారత జనయిత్రికి దుస్సహమైన దుఃఖము ను గల్గింపనారంభించిరి. ఈ తల్లి ప్రబోధమునకు మరల వీనులొగ్గితి మేని, పూర్వోన్నతిని మరల కనుల జూడగలము, యంత్రధ్వనితో ప్రతిధ్వనించు పట్టణములందు మన కీ ప్రబోధము వినబడుటలేదు. ప్రశాంతముహూర్తములందు, ప్రశాంత ప్రదేశములందు కన్నతల్లిమాట మనచెవులబడుచుండునని, హృదయ గర్భాలయమున శంఖారవమువలె అది ప్రతిధ్వనించుచుండు నని భారతపథికులైన పక్షికులు గ్రహింపగలరు. వినోదమునకై, వేడుకకై నేనీ గ్రంథరచనమునకు గడంగలేదని విన్నవుడనై చదువరులతో విన్నవించుచున్నాను. సాహితిని నిమిత్తముజేసుకొని భారతమాతను సేవించుట నా జీవిత పరమావధి; మాతృహృదయమహత్త్వ మెట్టిదో తెలుపుట నా జీవితాశయము; సోదరీ సోదరులను గూడి తల్లిచరణోపాంతమున నధివసించి ఆ చరణసరోజములను పూజించుట ప్రధానోద్దేశము; జననీ సందేశమును జనులకెరింపుచుట నా ముఖ్యాదర్శము ఈ యాశయము సిద్ధికై వలసిన త్యాగశక్తి సోదరీ సోదరుల ఆశీస్సులవలన లభించునను విశ్వాసము నాకు కలదు. నాకుగల యైశ్వర్య మిదియే. భారతాంబసమగ్రస్వరూపమును గుర్తింపవలెనని ఏ భారతీయు డైనను భారతయాత్రి సలిపి తీరవలెను. ఈ యాత్రయందు మనమందగల పరిజ్ఞానము ఏ విశ్వవిద్యాలయమందును లభింపదు. పూర్వోక్త దండకవనమున గాని, మరే భారత వనమందు గాని ప్రవేశించిచూడుడు. ఆంతరంగికముగ నచటి శాంతిశైవలినియందు, భావలహరియందు గ్రుంకులిడుడు. మీహృదయములు హిమగిరివలె సమున్నతములగును; మీమానసములు దిశావలయములవలె విశాలము లగును. మీభావములు దివిజక్లబ్లోలినీ వీచికలకు సహపాఠు లగును. మీయంతరంగములు దివ్యబృందావనమున వ్రజనారులై వనమాలితో రాసలీలావిహారము నందును.

నాటిసాయంసమయమున వెదురువనమున ప్రవేశించితి మంటిని. ఇది దండకారణ్యమందలిభాగము. ఆతోన్నతికై సీతారాములు తపసానరించినచోటది! అనసూయాదులు లుపదేశ మొనరించిన తావది! మహర్షులప్రవచనములను, మహాపతివ్రతల ప్రబోధములను శ్రుతిగోచరము లైనప్రదేశ మది! అచ్చటున శరీరములతో నాటిముక్తిదూతలు నేడు మనకు గోచరింపకున్నవేమి? కనులు మూసికొని, నిముసమందు ధ్యానమగ్నులమైనిలిచి వీనులగ్రోగ్గితి మేని వారిపవిత్రాత్మలుచ్చరించు గంభీరభాషణములను వినగలము.

వనమున కొంతదూరము సాగిపోయిన పిదప మాకిరువురు బోయలగపడిరి. వారికడ విల్లుమ్ములున్నవి. వారుదాల్చినవి కౌపీనములే! వారు పాగాలు ధరించిరి. విస్మయముతో దూరమునుండి మమ్ము వారు విలోకించిరి. నే గట్టినవి ఖద్దరువస్త్రములు. ఈవలువలు వారికి ప్రత్యేకమైన ప్రమోదమును గలిగించినవి. "గాంధిబట్టలు! గాంధిబట్టలు!" అని పరమానందముతో వారు మాదెస కరుదెంచినారు. వారి కౌపీనములును, పాగాలును ముతుక ఖద్దరులు. వానిని చూచినపుడు మా హృదయమున పరితోషమేచిక లుప్పొంగినవి. ఆడవియందొకప్పుడు అనాగరకులనబడువారు రామనామము నుచ్చరించి, శ్రీరాముని సేవించి ముక్తినందిరి. నేడు భారతవనములందు బోయలును, కోయలును గాంధినామము నుచ్చరించుచు మహాత్ముని ప్రబోధములనుసరించుచు భారతముక్తికై తపించుచున్నారు! రాముడు శబరీసహోదులకు సన్నిహితుడైనట్లే, రామనామము నుచ్చరించుచు శ్రీరాముని దృష్టాంతమును మేలుబంతి జేసికొని నిర్కృష్టులనబడు నిమ్నజాతులవారికి నేడుగడ యైన నేడు గాంధిజీ పతియనైన ఆ యభాగుల నద్దరించుచున్నాడు. కౌపున రాముని దేవుడని విశ్వసించినవారి సంతతి వారు నేడు గాంధి దేవుడని విశ్వసించుచు, ఆతనిశిష్యులై, ఆతనిమాటలను శిరసావహించుచు వనమున స్వరాజ్యలక్ష్మి నావాహనమొనరించుచు, ఆరాధించుచున్నారు. మనుష్యహృదయ తత్త్వమును చక్కగ గుర్తించిన మేధావి మహాత్ముడు. కౌపున నాతడాంగ్ల విద్యాధికులనుకంటె గ్రామవాసులను, జానపదులను విశేషముగ విశ్వసించుచున్నాడు. ఆతని యహింసాప్రబోధ పటుత్వమును గురించి విద్యాధికు లనబడు ఆతని అనుచరులలో కొందరికి సంశయము కలిగినది. ఇట్టిశంకపల్లియు లచిత్తములందు తలయెత్తలేదు. ఇట్టివారి యందే నిక్కంపు అనుచరులను గాంధిజీ అవలో కించుట అక్కజము కాదు. శ్రీరాముడు తన యుద్దేశసిద్ధి నందినది రారాజులసాహాయ్యమువలన గాదు. రారాజులబోలు విశ్వర్యవంతుల తోడ్పాటువలనగాక, వారిచే లక్ష్యింపబడని వారి సాయమున గాంధిజీ స్వీయాదర్శముల చరితార్థతకై పాటుపడుచున్నాడు.

వనమున మా కగపడిన బోయసోదరులు గాంధిజీని గురించియు, ఆతనియుద్యమమును గురించియు మిక్కిలి మక్కువతో నెన్నో ప్రశ్నలు వేసిరి. వారిప్రశ్నలకు తన సమాధానము లొసగుచు మహాత్ముని ప్రబోధములట్టివావలమున వారికట్లవగతము లయ్యెనో యని అక్కజపడితిమి. పరిసరమున చూడవలసిన దృశ్యములను చూపుచని మేమూబోయ సోదరుల నడిగితిమి. "రామ - లక్ష్మణులే బోయ రూపములతో మా కగపడుచున్నారేమో!" యని కొండొకవడి మేమూహించితిమి. వారి నన్నంటి భయ రహితులమై మేము సాంద్రవనమున ప్రవేశించితిమి.

కవి - సంఘము

(3 వ పేజి తరువాయి)

వాఙ్మయం, కాలంతోపాటు ముందుకు నడవక తప్పదు.

"నానాయుద్ధవీరశూరులు, సుధా
నందజయ శ్రీనభాం
కానూన త్రమచాయుధవ్రణకిణో
దంచచ్ఛరీరుల్, సదా
దానప్రాపి యశోవిశేషజిత మం
దారుల్, గభీరుల్, మహా
మానధారులు, రాకుమారు లతిభూ
మక్రమంతు రవ్వీటిలోన్."

అని కేవలము ఒకేవిధమగు రాజవర్ణనలు నేడింక కానరావడం లేదు.

"ఆర్యోకింపు మొకింత భారత కుమారా! నిండుపెద్దమ్మచే
గావింపంబడి, గుమ్మచే మలయునం
గ్రశ్రేణి దూలన్నిరా
శాలంబంబున, నీ మహోన్నత సుధా
సౌధంబుక్రీ నీడలం
దాలుంబిడ్డలు బిచ్చమెత్త, నిరతం
బల్లాడు మానుష్యమున్."

అని పసరములకన్నా హీనంగా పరిగణింపబడుతూన్న దీనజనులయొక్క దుర్భరజీవితాన్ని విశదపరుస్తున్నారు.

సాంఘిక విషయాలలో ఈ విధంగా జోక్యం కలిగించుకొనడానికి నేటి కవికి, కొంత సాహసము, అవకాశము కలిగినవి. కవియొక్కదృష్టి "సదాదానప్రాపియశోవిశేషశితమందారు"లను రాకుమారులనుండి "ఆర్యంబిడ్డలు బిచ్చమెత్త నిరతంబల్లాడు" మానవుల జైవునకు మరలటం, కాలమహిమకాక మరేమౌతుంది? నేడు ప్రపంచాన్నంతా గడ్గోలపరుస్తూ, రాపాడుతూన్న, ఆ కలిమంటలు ఆంధ్ర సరస్వతీదేవాలయం లోకూడా, సెగలను, పొగలను, వెలయజేసినవి.

సంఘాభ్యుదయానికి అడ్డువచ్చే ప్రాతకాలపు నిబంధనలను నియమాలను విచ్ఛిన్నం చేయడానికి వెనుకాడవలదని కవి హెచ్చరిక చేస్తున్నాడు. లోకంలోనున్న ఇతర జాతులతోపాటు, మన తెనుగు సంఘము, ఎన్నికకు రావాలంటే, మన ప్రత్యేకతను పోనాడకుండా, కాలంతోబాటు మార్పులను మార్పులను మనము అమలు లోనికి తీసుకొని రావడం చాలా అవసరము. అందులకే!

పసులదన్నము వజ్రకవాటములను
ఆవులించి గూండ్రించు సింహాలనదిమి
బొబ్బలెత్తింపు కృతసటాస్ఫోటనమున
యువక! నీస్నిగ్ధహృదయమ్ము ఉడికెనేని

అని కన్ని గంభీరంగా పలుకుతున్నాడు. ఉత్సాహంలేక ప్రతి విషయంలోను వెనుకడుగువేస్తూ, కార్యసాధకులను నిరుత్సాహపరచేవారిని ఎముకలుకుళ్లిన వయసులుమళ్లిన సోమరులారా చావండి అని కఠినంగా కవి మందలిస్తున్నాడు.

నేడు లోకంలోగాని, సంఘములోగాని గౌరవాన్ని కూర్చేది ధనముకాదు. కేవలము ధనసంపాదనమే ఆదర్శంగాపెట్టుకుని ధర్మాన్ని ఆత్మస్వాతంత్ర్యాన్ని మఱచిపోవలదు. స్వాతంత్ర్యములేని బ్రతుకు, పరిమళములేని పూవుబ్రతుకువలె నిష్ఫలమైపోతుంది, అని నేటి కవులు సంఘానికి అని తరతుల్యమైన సందేశాన్ని పెక్కుసారులు అందచేశారు. అన్యాపదేశంగా వ్రాయబడిన యీ క్రింది పద్యములలో కవి హృదయమెట్లా ప్రతిబింబిస్తున్నదో తెలికించండి:

"నాకు దలంపులేదు లల
నాజనతాకబరీభరలై కభూ
పాకలనన్, సతీమృదుభు
జాంతరతల్పకుచోపగూహబి
బ్బోకమునన్, వధూసితక
పోలనళీర్ష్యవణాలవతంసహా
వాకమునన్, విలాసినుల
పాపట చెందిరకావిపూతలన్"

నీ చపుదాస్యవృత్తిమన
నేరనిశూరతమాతృదేశసే
వాచరణమ్మునం దసువు
లర్పణ జేసినవారి పార్థిన
శ్రీ చెలువారుదోట, దద
స్పృగ్రుచులన్ వికసించి, వాసనల్
వీచుచు, రాలిపోవగవ
లెం దదుదాత్త సమాధివృత్తికన్.

అని ఈవిధంగా కవి సంఘములో వివయవాంఛా లోలురను నిరసిస్తూ, స్వాతంత్ర్య సంపాదనకొరకు తమ సర్వస్వాన్ని సమర్పణచేసే దేశనాయకులను ప్రశంసిస్తూ, మరుగుపడియున్న దేశభక్తిని, తిరిగి సంఘమునందు పాదుగొల్పడానికి ప్రయత్నిస్తున్నాడు. ఏవైపు తిలకించినా స్వాతంత్ర్య సంవాదనా సంరంభమే, ఏదేశాన్ని పరికించినా, ఏ చరిత్ర తిరుగవైచినా, ఏ పద్యం చదివినా, ఏ పాట పాడినా, మనవునిలో ఇన్ని సంవత్సరముల నుండి దాగియున్న స్వాతంత్ర్యేచ్ఛ నేడు కరతలామలకంగా కనబడుతున్నది. ఆ వాంఛనే, ఆ ఆశనూన్నే తెలుగు సంఘంలో కూడా కలిగించి, తెలుగువాని నెలుగు తగ్గిపోలేదు, తెలుగు రక్తంలో కాలిమలేదు, తెలుగు దేశంలో దేశభక్తి చచ్చిపోలేదని, లోకంలో చాటడానికే కవి ప్రబల ప్రయత్నం చేస్తున్నాడు. కవియొక్క పలుకులను విని సంఘము తన్ను దా సవరించుకొనవలసియున్నది.

మాల పెట్టినసేల
మాల మట్టినసీను
మాల పాడినపాట
మాల లాడినమాట
మైలపడెనంటారు
పనికిరాదంటారు.
సుడిలోని దైవమా! ఆలింపవోయి!
సుడిలోని దయ్యమా! పైకిరావోయి!
కట్టగుడ్డాలేక
గానిల్లమన్నారు,
కుడువ కూడులేక
కూలిపొమన్నారు,
నీగుడికిరానీరు
నిను వేడుకోనీరు
నిన్ను రాతిగచేసి
నిలుపుకున్నారు
సుడిలోనిదైవమా! ఆలింపవోయి!
సుడిలోనిదయ్యమా! పైకిరావోయి!"

అని కలువరించే మాలవాని పలుకు లేకఠినహృదయాన్ని కరగింపవు? సంఘ మికనైనా తన లోపాలను సవరించుకొని, కవి హృదయానికి, హరిజనుల హృదయాలకు శాంతిభిక్ష ప్రసాదింపదా! ఎన్నివిధములుగా నో కవి సంఘములో వలయు పరివర్తన గొని రావడానికి ప్రయత్నిస్తున్నాడు; ఇకనైనా కవిపలుకులకు లోకము చెవియొగ్గదా?

"కుత్తుకన్ నల్లపూసయు, గుండలోన
వడ్లగింజయు, గనుల బొప్పులులేక
కడుపుచుమ్మలు చుట్టగావడలచున్న
తల్లులం గాంచవో నీవు తమ్ముగుల్లు"

* * *

స్వర్గఫలకాంక్ష రాజ్యవిస్తారకాంక్ష
జన్మములటంచు సంగ్రామ సరణులంచు
జనులుకురియించు రక్తవర్షమ్ముకతన
దడియుచున్నది భూదేవి తనువుగుల్లు."

అని కవి, కంట తడిబెట్టూ ఉన్నాడు. ఈ సందేశాన్ని విని, సంఘము కార్యాచరణకు సంస్కరణకు ముందడుగువేయవలసియున్నది లేనిచో అడవిగాసిన వెన్నెలవలె, ఆకుల మరునున నున్న కుసుమకోమలి జీవితమువలె, కవి చేసిన శ్రమ, కవి వ్రాసిన కావ్యాలు, నిష్ఫలమై, విస్మృతవారాశిలో కలసిపోవక తప్పదు. సకాలంలో కవి వినిపించే సందేశాన్ని విని, సంఘము తన్ను దా సవరించుకోవడం వాంఛనీయమైన విషయము.

'ఆంధ్ర'పద నిర్వచనము

తెలంగానా మహాసభ

'గోలకొండ' పత్రికా వ్యాఖ్య

'ఆంధ్ర'పద నిర్వచనమును గురించి చిలుకూరులో సమావేశమైన నిజాంరాష్ట్రాంధ్ర మహాసభవా రామోదించిన తీర్మానము సరియైనది కాదనుచు మేమిదివరలో వ్యాఖ్యానించినాము. హైదరాబాదు నుంచి వెలువడు 'గోలకొండ' పత్రిక కూడా మా అభిప్రాయమును బలపరచుచున్నట్లు క్రింది వ్యాసము వలన మా పాఠకులు తెలుసుకొనగలరు. (అం. ప. సం.)

ఇదివరలో ఆంధ్రపద నిర్వచన మిట్లుండినది. "నిజాంరాష్ట్రమున స్థిరనివాసులై ఆంధ్రము మాతృభాషగా కలవారును నిజాంరాష్ట్రాంధ్రదేశమున స్థిరనివాసము కలిగి ఆంధ్రులమని చెప్పుకొనువారును, ఈపరియమావళియందు ఆంధ్రులుగా నెంచబడుదురు." ఈసంవత్సరము చిలుకూరులో "నిజాంరాష్ట్రాంధ్ర ప్రాంతమున స్థిరనివాసులైన వారందరును ఈనియమావళియందు ఆంధ్రులుగా నెంచబడుదురు." అను మార్పు చేయబడినది. ఈమార్పు నిజామాబాదు మహాసభలో ప్రతిపాదితమైనది. అదిప్పుడు స్థిరమైనది. దానిని మహాసభలో అధిక సంఖ్యాక ప్రతినిధు లొప్పుకొన్నారు నిజమే. కాని యీమార్పు మంచిదికాదని మాఅభిప్రాయం. ఆంధ్ర అనుపదము అదిపుట్టిన నాటినుండి నేటివరకు ఒకభావ, అనుసర్థమే యిచ్చుచూవచ్చినది. ఆంధ్ర అనుపదము కులమును తెలుపదు. వర్ణమునకు వర్తించదు. మతమునకు సంబంధించదు ఆంధ్రులు అంటే తెలుగు మాట్లాడువారు. అట్టి ఆంధ్రపదమునకు మనము కొత్త అర్థమునిచ్చుట కేమాత్రమును అధికారము లేనివారము. 3 కోట్ల ఆంధ్రులను చిలుకూరులోని 300 తెలంగానా ప్రతినిధులు శాసించనేరరు. తుదకు 70 లక్షల హైద్రాబాదు రాష్ట్రాంధ్రులపై అధికార మీవిధముగా జేయజాలరు. ఈకొత్తసైరు రుక్తిక నిర్వచన ప్రకారము తెలంగానాలోనుండు బిదరు, గుల్బర్గా, రాయదూరు, నాందేడు పరిహద్దు జిల్లాలలోని ఆంధ్రులను, మరాట్వాడాలో ఇతరజిల్లాలలోని ఆంధ్రులను ఆంధ్రులు కారన్నమాటే. మరి వారేమైదురు. ఏ ప్రాంతములో ఉంటే ఆ ప్రాంతీయ పద వాచ్యులగుదురేమో!

అయితే తెలంగానాలోని ముసల్మాను, క్రైస్తవ, సీఖ, కర్ణాట, మహారాష్ట్ర హిందీ భాషామతవర్గాలవారు ఆంధ్రులసచున్నారు కదాయని యందురేమో. ఆ వర్గాలవారి నడిగిచూడుడు ఏమంటారో? ఏ తెలంగానా కర్ణాటకుడైనా నేను ఆంధ్రుడను అని చెప్పుకొనునా? ఏ తెలంగానా ప్రపాదు అయినా నేను ఆంధ్రుడను అని గర్వించునా? ముసల్మానులలో పింజారివారిమాట యేమోకాని తక్కినవారు తిర్మిజీ గారి వంటి తెనుగురాని వారొకరిద్దరుతప్పితే తక్కిన ముసల్మానులు తామాంధ్రులమని చెప్పుకొందురా? వారి నిధంగ చెప్పుకోవడం లేదు వారాంధ్రులు కారని అంటారా? అనలేరు. ఇప్పటి నిర్వచనంలో ఆ మాటకూడాలేదు. "మామహాసభలో భాషకు స్థానములేదు. మాది ఆర్థిక రాజకీయ సభగా మారిపోయినది. మాతత్త్వాలు మారినవి" అని అంటారా? సరే. బాగున్నది. అప్పుడు మన మహాసభను తెలంగానా మహాసభ అని పేరుపెట్టితే యేమాయె? దానికిని పట్టింపేనా? మనది ప్రాంతీయ మహాసభగా మారిందని సప్తమాంధ్ర మహాసభాధ్యక్షులుంగారు మొన్న నేసెలవిచ్చినారుకదా. ఇరవైయేండ్లనుండి ఏర్పడిన భావాన్ని ఆశయాన్ని మార్చినప్పుడు తదనుగుణ్యంగా పేరును మార్చుమంటే 20 ఏండ్ల నుండి వచ్చిన పేరు సు మార్చుమంటారు చూడండయ్యా అని మొరపెట్టుకొనుటలోని సరసతయెట్టిది?

మనము సంకుచిత దృష్టిగలవారము కామని యీనూతన నిర్వచనముచే నిరూపించుకొనుచున్నామని యనుకొనువారు కొందరున్నారు. వారొకమారు ప్రపంచ చరిత్రపై దృష్టిసారించవలెను. ఇంగ్లీషు మాతృభాషగా కలవారు ఏదేశములోనున్నను వారి మతమేదైనను వారు ఇంగ్లీషువారే. అమెరికావారు ఇంగ్లీషువారితో ఈ యుద్ధములో అత్యంత సానుభూతి చూపుచున్నారంటే దానికి ఇంగ్లీషుభాషయే ముఖ్యకారణము. ఇంగ్లాండులో ఇండియా ఆఫీసు ప్రక్కన నే ఒక భవనముకట్టినారు. దానిని "ఇంగ్లీషు మాట్లాడుజాతులకు" అంకితమిచ్చినారు. వారెందులకు కావిధముగాచేసిరి? ఐర్ దేశములో 700 ఏండ్లపరకు ఇంగ్లీషును మోపియుండిరి. కాని ఐర్ జనులు మరల తమ భాషనే ప్రచారములోనికి తెచ్చుకొనిరి. జర్మనువారు గత యుద్ధానంతరము భిన్నింపబడిరి. ఈ యుద్ధములోపలను ఈ యుద్ధకాలములోను వారు మరలలోనే ఇ లో, నూడెటాను లో, రుమేనియా లో ఆస్ట్రియాలో, పోలెండులో, తమ భాషా భాగములను ఒక్కచోటికే చేర్చుకొనుటయెందులకు! భారతీయ ముసల్మానులు తమందరికిని ఉర్దూభాష ఏకైక మాతృభాషగా వర్తించవలెనని ఏల ప్రచారము చేయుచున్నారు?

ఇదే ఆంధ్ర మహాసభలో మొదట మొదట తెలుగులో మాట్లాడనేరని ఆంధ్ర నాయకులు కొందరు తెలుగును అభ్యసించి విధిగా తెలుగులోనే యెందు కుపన్యాసాలిచ్చుటకు సిద్ధపడిరి? తెనుగులో మనకు ఒక లేడియో శేంద్రము కావలెను. మన బాలికలకు తెనుగులోనే విద్య చెప్పించవలెను. మన బాలురకు మెట్రికుపరకైనాసరే తెనుగులోనే విద్య చెప్పించవలెను. తెలంగానాలోని కచ్చేరీలలో బ్రిటిషిండియాలోవలె ప్రాంతీయభాష వర్తింపవలెను. అను తీర్మానాలను మన నాయకులు చిలుకూరుసభలో కూడా ఎందుకు చేసిరి?

మన నాయకులు ఈ విషయములో పునరాలోచన చేయుట శ్రేయస్కరము. ఆంధ్రులలో ఈ నిర్వచనము భిన్నత్వానికి ముఖ్యకారణమగుచున్నది. జనబాహుళ్యము యొక్కయు, విద్యావంతులగు యువకుల యొక్కయు హృదయమును మన నాయకులు సరిగా కనిపెట్టుదురు గాక.

ఈ వారపు శుభాశుభాలు

డైవజ్ఞులు రావినూతల ఆంజనేయులుగారు

జూన్ 30-వ తేదీ మొదలు జూలై 6-వ తేదీవరకు వారఫలితాలు

(ఫలితములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహింపనగును. మహాదశ విదశల ననుసరించి మారనగును గాన ప్రమాణములుగ నెంచరాదు.)

ధరలు

ప్రత్తి, పట్టు, ఉన్ని

పట్టు, ఉన్ని, నిలచియుండును. ప్రత్తి వ్యాపారకరుకు హెచ్చి కిందటిలాగానేయుండును. 30, 3, 5 తేదులలో ముగింపు ధరలలో కొంచెము తగ్గగను, 2, 4 తేదులలో కొంచెము హెచ్చుగను 1 వ తేదీ స్థిరముగను యుండగలదు.

బంగారు

క్రిందటివారము వలెనే నిలచియుండును.

వెండి

క్రిందటివారము వలెనే యుండును.

ఇనుము

30, 3, 5 తేదులలో ఇతర తేదీలకన్న ధర హెచ్చుగ యుండును. వ్యాపారకరుకు హెచ్చును.

వాటాలు-ఋణపత్రములు

30, 3, 5 తేదులకన్న ఇతర తేదీలలో పత్తి, రబ్బరు, టీ వాటాల వెలామణి హెచ్చును. ఇనుము నిలచియుండును. ఋణపత్రముల వెలామణి నిలచియుండును.

ధాన్యములు

30, 1, 2, 3, 5 తేదీలలో వడ్లు, గోధుమలు ధర క్రిందవారముకన్న కొంచెము హెచ్చవచ్చును. బెల్లము, చింతపండు మసాలావస్తువుల ధరలు నిలచియుండును. పసుపు, కందులు, మిర్చి ధరలు కొంచెము తగ్గును.

సుముహూర్తములు

1, 4 తేదులలో ఉదయం 5 గంటలకు ప్రయాణ, పశువిక్రయాదులకు అనుకూలం.

లగ్న ఫలములు

మేషం

(అశ్విని భరణి కృత్తిక 1 పాదం)

ఈ వారంలో ముఖ్యంగా 5 వ తేదీ దాకా శుభంగా సంతోషంగా గడుచుకలుగుతారు. నౌకరీవ్యాపారాలు సక్రమంగా నెరవేరుతై. 2, 3 తేదుల్లో ఋణదాతలు మిమ్ము హెచ్చరించవచ్చు. కాని వారే మీ సమాధానానికి తృప్తిపడి పోతారు. కలిగిన దాన్ని జాగ్రత్తగా వాడుకోవడం మీకు అలవాటు తక్కువ. కార్యక్రమ పట్టిక ప్రకారం పనులు నెరవేర్చుకోడం అవసరం. 4,5 తేదుల్లో సజ్జన సహవాసం కలుగుతుంది.

వృషభం

(కృత్తిక 2 3 4 పాదాలు రోహిణి మృగశిర 1 2 పాదాలు)

మీ ఆరోగ్య ఆర్థికస్థితులు బాగానే ఉంటవి. కాని గాంభీర్యం గర్వంగా నడుచుకోవడం ఈవారంలో మీకు మంచిదిగాదు. 30, 1 తేదులు మీతల్లికి మీకులకు ఆరోగ్యకరంగాయుండదు. మాటలనేర్పుతో పనులు నెరవేరవని మీకు అనుభవం అవుతుంది. మీకు మీరింది వారికి అభిప్రాయభేదాలు పొసగవచ్చు. అనుకున్న ప్రయాణం వెనుకబడుతుంది. భూములు పరిష్కారానికి నూతన యత్నాలకు 30-1-3 తేదీలు మిగుల అనుకూలం.

మిథునం

(మృగశిర 3,4 పాదాలు ఆరుద్ర పునర్వసు 1.2.3 పాదాలు)

ఈ వారంలో అంతా ముఖ్యంగా 1.4 5.6 తేదుల్లో మీ ఆర్థిక ఆరోగ్య పరిస్థితులు చాలా తృప్తికరంగాయుండై, కాని కార్యం పట్లు ఊరక ఆలోచిస్తూ విచారపడుతూ కూర్చుంటే పనులుసాగవు. మీ సలహాకొరకు తిరిగేవా రెందరోయుంటారు. కాని వారికి ఆశాభంగం కలిగిస్తారు మీరు ఒకరికి చెప్పడం చక్కగాయుంటుంది. కాని మీమీ పనుల్లో అనుకున్నట్లు పోలేదు. 30.2 తేదుల్లో వ్యాపారాల్లో జాగ్రత్త అవసరం.

కర్కాటకం

(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేష)

మీకు ఆరోగ్యంలో లోపంఉండదు కాని ఆర్థికంగామాత్రం ఒత్తిడికలుగవచ్చు. మాట నిలుపుకోడానికి ఎంతో ప్రయత్నంచేస్తారు కాని నెరవేరడం కష్టం. 30, 1 తేదుల్లో డబ్బుకు ఒత్తిడి కలుగుతుంది. లేక కరుఎక్కువగాయుంటుంది. రావలసిన సహాయం సమయానికి రాదు. 2, 3 తేదుల్లో మీ శక్తి పంచన లేకుండా ఇతరులకుసహాయపడతారు. 6 తేదీ బిడ్డల ఆరోగ్యానికి నూతనయత్నానికి అనుకూలం కాదు.

సింహం

(మఘ పుబ్బ ఉత్తర 1. పాదం)

ఈవారంలో 1-4-6 తేదులు నూతన యత్నానికి ముఖ్యకార్యయోగులకు మిగుల అనుకూలం 30 1 2 తేదులు ఆరోగ్యంగా యుండకపోవచ్చు. కాని వ్యాపార ఉద్యోగాలవల్ల ఆర్థికాభివృద్ధికరంగామాత్రం యుండవు. చాలాతోడులుగా రావలసి రాకనిల్చియున్నడబ్బు చేతికిరావచ్చు. లేనిపంచోహాలకుపిలుకలిగిస్తారు. 3, 4 తేదుల్లో ధైర్యంగా ప్రవర్తిస్తే ఇతరులకెంతో మేలుచేస్తారు.

కన్య

(ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో అంతా ఇంటికర్చు ఎక్కువకావడం, తలంచిన కార్యాలు వెనుకబడుచుండటంవల్ల మీ మనస్సు స్థిమితంగా యుండదు. సాధువులు అసాధువులుగా, మిత్రులు అమిత్రులుగా తోచడం కలుగవచ్చు. కాని వారికిమాత్రం మీమీద మంచి అభిప్రాయమే యుంటుంది. మీ ఉద్యోగ వ్యాపారాల్లో ఏమీలోటు కలుగదు. 1, 2 తేదుల్లో అందరిపట్లా సమానంగా ప్రవర్తించరు. ప్రయాణం కూడా సాగదు.

హిందూధర్మశాస్త్ర సవరణ ఆవశ్యకత

(కామరాజు కృష్ణమూర్తి- అడ్వకేట్)

హిందూ ధర్మశాస్త్రము కొన్నివిషయములలో సవరణచేయుటకుగాను, యిండియా గవర్నమెంటువారు ఒకసంఘమును ఏర్పాటు చేసినట్లును, వారి సిఫార్సులు సిద్ధమయినట్లును, వచ్చేనెలలో ఆ సిఫార్సులు ప్రజలకు విడుదలచేయ నుద్దేశించినట్లును, ఈ మధ్య మనము వార్తాపత్రికలలో చదివియున్నాము.

హిందూధర్మశాస్త్ర మని ఒకగ్రంథము లేదు. చట్టనిర్మాతలు సృష్టించినది కాదు. ఆచారము, శాస్త్రములు, వీనిమీద వ్రాసిన ఉపోద్ఘాతములు, వీటిని అనుసరించి, బ్రిటిషు రాజ్యపాలనక్రింద వచ్చిన న్యాయస్థాన తీర్పులమీద ఆధారపడియున్నది. హిందూ ధర్మశాస్త్రము అన్వయింపచేయుటలో, రాజధానికి, రాజధానికి వ్యత్యాసము కలదు. మనదేశమంతటను, హిందూధర్మశాస్త్రము ఒకేవిధముగా లేదు. ఒకరాజధానిలో అయినను, అప్పటిలో యున్న సాంఘికదురవస్థలు, కష్టములు, న్యాయమూర్తులసంఘ సంస్కార అభిరుచుల, వీటిమీద శాస్త్రము ఆధారపడియున్నది. శాస్త్రములను, వీటిని సమర్థించి, విమర్శించి సంఘశ్రేయోభిలాషగల న్యాయమూర్తులు, సంఘసంస్కారమునకుతోడ్పడుచున్నారు.

హిందూధర్మశాస్త్రములో ఏ సవరణ చేయవలెనన్న నిప్పుడు చట్టముల రూపకమ్ముగా చేయవలెను. బాల్యవివాహ నిరోధ చట్టము, హిందూస్త్రీల ఆస్తిచట్టము హిందూ వితంతువివాహచట్టము, హిందూ స్త్రీల వారసత్వపు చట్టము మొదలయినవి హిందూధర్మశాస్త్రము ఆచరణలో పెట్టుటయందు, సంఘమునకు, వ్యక్తులకు కలిగిన దురవస్థను నివారించుటకు ఏర్పరుపబడినవి.

కాని హిందూ ధర్మశాస్త్రము ఎప్పటికప్పుడు, ఒకలోపము సవరించుటకు, ఒక దురవస్థ నిరాకరించుటకు చట్టములు చేయుచుండిన, అంతయు అతుకుల మోస్తరుగా యుండును. శాస్త్రములో ఏకత్వము నశించును. హిందూ ధర్మశాస్త్రము సవరణ చేయు సంఘముయొక్క సిఫార్సులు ఆతురతతో మనము చూడవలెను.

హిందూ ధర్మశాస్త్రములలో ప్రస్తుతమున్న గొప్పలోటుబాటు లేమి- అని కొందము ఆలోచించవలయును.

హిందూ స్త్రీలు

శాస్త్రప్రకారము వీరి ఆర్థికస్థితి బాగుండలేదనియు, వివాహమయినయెడల, సమష్టి కుటుంబసభ్యులమీద ఆధారపడవలె ననియు మొదలయిన ఆందోళనలు, హిందూదేశ మంతటను బయలుదేరెను. స్త్రీల దురవస్థ నివారించుటకు 1937 వ సంవత్సరములో, హిందూస్త్రీల ఆస్తిహక్కుచట్టము ఒకటి గవర్నరు-జనరలుగారిచే అంగీకరింపబడెను.

1937-38 వ హిందూ స్త్రీల ఆస్తి హక్కుచట్టము

ఈ చట్టములో వున్న మరతుల ప్రకారము, ఒకకుటుంబసభ్యుడు అవిభక్తగాను, లేక ప్రత్యేకపడి చనిపోయినను, ఆ చనిపోయినవాని భార్యకు కొన్ని హక్కులు సంక్రమించును. అవిభక్తుడుగా చనిపోయినయెడల తనభర్తకు పంపిణీలో ఎంతవాటా వచ్చునో ఆవాటా ప్రత్యేకించి తనకు యివ్వమని కోరవచ్చును. తన పుత్రులతో బాటు, ఎంతమంది పుత్రులు వుందురో అన్నివాటాలు, తాను, జీవితపు హక్కులు సంక్రమించును. బావలు, మరుదులు, పుత్రులమీద తన జీవనోపాధికి ఆధారపడ నవసరములేదు. ఈ హక్కులు, యిదివరలో ఏ ఆచారము, మామూలు, శాస్త్రము, చట్టమువున్నను వాటిని పురస్కరించును, యిదివరలో హిందూవితంతువునకు భర్తయొక్క ఆస్తి సంక్రమింపవలెనన్న తానుమించినడపడిక గలిగియుండవ లెను. నీతిభాహ్యమైన పనులు చేయరాదు. ఈ 1937 వ చట్టప్రకారము యిదివరలో వున్న ఆటంకములను తొలగించినది గనుక, వ్యభిచారిణి అయినను, భర్త ఆస్తి ఆమెకు సంక్రమించునని శ్రీమాన్ శ్రీనివాస అయ్యంగారు రచించిన మెయిన్ హిందూశాస్త్రములో అభిప్రాయపడి యున్నారు. ఈ అభిప్రాయము సరిఅయినదని బొంబాయి హైకోర్టులో ఒక న్యాయమూర్తి ఆమోదించినారు.

ఈ చట్టములోని మరతులు అన్నితరగతుల ఆస్తికిని అన్వయించునని సాధారణముగా అభిప్రాయము ప్రబలియుండెను. దీనినిగురించి ఫెడరలు కోర్టువారు విమర్శించి వ్యవసాయమునకు యుపయోగించు భూములకు ఈ చట్టము వర్తింపదని అభిప్రాయము తెల్పిరి. ఈ అభిప్రాయమునుబట్టి ఈ 1937 వ హిందూస్త్రీల ఆస్తిచట్టముయొక్క ముఖ్యోద్దేశము నశించినది. పట్టణములలో నివసించువారుతప్ప, యితరుల ఆస్తి అంతయు వ్యవసాయమునకు వుపయోగించు భూమిరూపకముగా యుండును. అంతయుస్థిరాస్తిగానే వుండెదరు. స్థిరాస్తిలో (భూములు) కూడా చేరునను అభిప్రాయముతో పాలీకత్తులు, పంపిణీలు, రిజిస్టరీ దస్తావేజులు మొదలయినవి, ఎన్నియో పుట్టినవి. వ్యవసాయమునకు యుపయోగించు భూములు, ఈ చట్టమరతుల ఆవరణలోనికి రానియెడల ఈ చట్టము వుండియు, లేకున్నను ఒకటియే. యిందునుగురించి గవర్నమెంటువారు తత్క్షణము చర్యతీసికొనవలెను. లేనియెడల కూడ రానిన నష్టము సంభవించును. గవర్నమెంటు వారిని ప్రోత్సహించుటకు వత్తిడికలుగచేయుటకు దేశములో ఆందోళన బయలుదేరవలెను. స్త్రీసంఘములు పోరాడవలెను.

వివాహములు - రిజిష్టరు

ఈవిషయములో హిందూధర్మశాస్త్రము తప్పకసవరణచేయవలెను. అభిప్రాయభేదములు ఉండవచ్చును. బాల్య వివాహములు చేయరాదని యిదివరలో నున్నదనిమాత్రం ప్రజలకు తెలుసును. దీనిని అనుసరించి ఆదరించినవారు కొద్ది. ఎన్నియో బాల్యవివాహములు జరుగుచున్నవి. ఎవరును వీటిని గురించి శ్రద్ధరహించుటలేదు. గవర్నమెంటువారును శీతల దృష్టితో పరికించుచుండిరి. ఈచట్టము మంచిదని అందరి అభిప్రాయమే. కాని ఆచరణలో ఎవరును పెట్టుటలేదు. వివాహములు జరుగుచున్నవి, జరుగబోవుచున్నవని అయినను బంధువులకు స్నేహితులకు తప్ప యితరులకు తెలియదు. అన్నిదేశములలోను వివాహములు రిజిష్టరీచేసికొను అలవాటు కలదు: రిజిష్టరీకాని వివాహములకు చెల్లవు. వీరికి పుట్టిన సంతతి లా-ప్రకారము సంతతిగా పరిగణింపబడరు వివాహము లేనట్లుగానే ఎంచబడును. ఈ విధముగా హిందూదేశములో, వివాహములు రిజిష్టరీచేయుపద్ధతి పెట్టిన సంఘమునకు దేశమునకు చాలా లాభము కలుగును. యిది అవసరము. మనశాస్త్ర ప్రకారము ఒక హిందువు, ఎన్ని వివాహములయినను చేసికొనవచ్చును. అడ్డులేదు. శాస్త్ర ఆటంకము లేదు. క్రైస్తవులు, ఒక్కరిని తప్ప వివాహము కూడకూడదు. మహమ్మదీయులు నలుగురికంటే ఎక్కువ వివాహము కూడకూడదు. కాని హిందువులో లెక్కలేనన్ని వివాహములు చేసికొనవచ్చును. యిట్టిసంఘములకు 'పాలిగమను' అని అందురు. యిది హిందూ సాంప్రదాయమునకు కళంకము. ఈ పరిస్థితి మారిపోవలయును. ఏకపతిత్వము, చట్టరూపేణా నిరూపింపవలెను. అప్పటికిగాని మనస్త్రీలను మనము గౌరవించిన వారముకాము. ఎంతమంది, పెక్కుభార్యలను వివాహములు చేసికొనుచున్నారు. దీనికి చట్టమొందుకు, హిందూశాస్త్రము సవరణ ఎందుకని ప్రశ్నింపవచ్చును. యిటుల పెక్కు వివాహములు చేసికొనుటకు, హిందూ శాస్త్రములో అవకాశము వుండకూడదు. ఈ సవరణ చాలా ముఖ్యమని, అవసరమని కీర్తిశేషులయిన శ్రీమాన్ శ్రీనివాస అయ్యంగారి అభిప్రాయమును అయివున్నది.

వివాహములు-విడాకులు (డైవర్సు)

డైవర్సు విషయమయి, భారత ఎసెంబ్లీలో రెండు బిల్లులు ఉపపాదింపబడినవి. అవసరావసరములు, వుచితానుచితములను గురించి నేను చర్చించుటలేదు. అది సనాతన సభ్యులకు, సంఘ సంస్కర్తలకు, స్త్రీ సంఘములకు వదలివేయవచ్చును. ఈ బిల్లుల యొక్క ముఖ్యోద్దేశ మేమనగా, కొన్ని సందర్భములలో వివాహములు విడకొట్టవచ్చును. అవి ఏవనగా, (1) భార్యగాని, భర్తగాని పిచ్చ ఎక్కినదని నిరూపింపబడినప్పుడు. (2) నయముకాని అంటువ్యాధి, లేక కుష్టు, లేక సుఖరోగములు కలిగివున్నవని నిర్ధారణ చేయునప్పుడును (3) భార్యగాని, భర్తగాని, యితరత్రా వ్యభిచరించుచున్నట్లు నిరూపింపబడినప్పుడు (4) భార్యగాని భర్తగాని ఒకటిమించి వివాహముచేసికొన్నగాని, వివాహము విడిపోయినట్లు భావించవలయును. ఈ డైవర్సు చట్టము సక్రమముగా ఆచరణలో పెట్టవలయునన్నను, వివాహములు రిజిష్టరీ అగుట ముఖ్యఅవసరము. దేశములో ఎన్ని వివాహములు జరిగినవి, ఎన్ని డైవర్సు చట్టప్రకారము రద్దుఅయినవి అని బుజువుచేయుటకు, అంచనావేసికొనుటకు యుపయోగించును. యిదియునుగాక వివాహములు రిజిష్టరీ చేసుకొనుటలో మరికొన్ని లాభములు యుపయోగములుగలవు. బాల్యవివాహములను రిజిష్టరీచేయుట చట్టవిరుద్ధముకావున రిజిష్టరీ చేయరు. వివాహమయిన వారములోజులలోగా వివాహము రిజిష్టరీ చేసికొనవలయును. లేనియెడల వారసత్వమునకు భంగమువచ్చును అని ప్రజలకు తెలిసినయెడల బాల్యవివాహములు ఏప్రత్యేక నిర్బంధములేక మూలపడి పోవును. మరియు ఏవ్యక్తియు నేను ఈమెను, లేక ఈయనను వివాహమాడలేదు అని చెప్పుటకు వీలు లేదు. వివాహము ప్రత్యేకముగా బుజువు చేసికొన నక్కరలేదు. శాకుంతల నాటకములో శకుంతల పడ్డ యిక్కట్టులు ఎవరును పడనక్కరలేదు.

అంతర్వర్ణవివాహములు:—

మరి ఒకవిషయములో వివాహములు మార్చవలసియున్నది. క్రొత్త, ప్రాతతీర్పుల ప్రకారము అంతర్వర్ణవివాహములు నిరోధింపబడుచున్నవి. పైవర్ణము వారు క్రిందివర్ణమువారినివివాహమాడుట అనులోమ వివాహమనియు, క్రిందివర్ణమువారు పైవర్ణము వారిని వివాహమాడిన ప్రతిలోమ వివాహమనియు వివరింపబడుచున్నవి. అనులోమ వివాహములు ఆచరణలోలేవనియు, ఆచరణలోలేనివివాహములను, కోర్టువారు అంగీకరించరనియు, శాస్త్రసమ్మతములు కావనియు, న్యాయమూర్తులు పాండురంగారావు, సోమయ్యగార్లు మద్రాసు హైకోర్టులో యిటీవల ఒక ముఖ్యమైన తీర్పు యిచ్చియున్నారు. ప్రతిలోమ వివాహములు సక్రమమయినవి కావని యిదివరలోనే తీర్పులు గలవు. నవీన పద్ధతులు, నాగరికత, ప్రయాణ సౌకర్యములు, తదితర పరిస్థితుల ననుసరించి, యిట్టివివాహములు చెల్లునని నిర్ధారణచేసిన యెడల మంచిదని నా అభిప్రాయము. వధూవరులు హిందూమతావలంబకులయిన చాలును. లేనియెడల స్పెషలు వివాహ చట్టప్రకారము, వివాహములు యిప్పటివలెనే, అనగా, అట్టి వివాహములు యిప్పుడు రిజిష్టరీస్పెషలువివాహచట్టప్రకారము, రిజిష్టరీచేసికొనుచున్నట్లుగానే వుండును. యిట్టివర్ణాంతరవివాహములు జరుగుచున్నప్పుడును, సంఘము ఆమోదించుచున్నప్పుడును (లేక గర్హించనప్పుడు) హిందూ ధర్మశాస్త్రము సవరణ చేయునప్పుడు, ఈ సవరణ ఆమోదించినయెడల, చాల ఉచితము, శ్రేయస్కరమును అగును.

హిందూ ధర్మశాస్త్రము సవరణచేయుటలో, పారసర్వస్వపుహక్కులు, దత్తత, మనోన్నతి మొదలయినవిషయములలోనూ మార్పు చేయవలసియున్నది. వీటినిగురించి సవిస్తరముగా వ్రాయుటకు స్థలఆక్రమణ భీతిచే సూచించి వదలివేయుచుంటిని.

యీ వారం విడువదగని తరుణము!!!

మిగతావివరములకు యీ ప్రకటన జాగ్రతగా జదువుడు.

పోటీ నెం. 23



అన్నిసరియైన 16 బహుమతులకు పంచబడును

బొంబాయిలో ఒక సుప్రసిద్ధ బ్యాంకులో డిపాజిట్టు చేయబడిన మా సీల్డు సొల్యూషనుకు సరిపోవు అన్ని సరియైన సొల్యూషనుపంపు ప్రతివారికి రూ 2000-లు.

రెండు వరుసలు - సరియైన బహుమతులు: మా సీలుచేసిన జాబులోని రెండువరుసలతో వారి జాబులో అవే రెండు వరుసలు సరిగా పంపువారికి ఒక్కొక్కరికి రూ 100/- లు బహుమతి.

ఒక వరుస - సరియైన బహుమతి: మా సీలుచేసిన జాబులోని ఒక వరుసతో వారిజాబులో అదేవరుస సరిపోవునట్లు పంపిన ప్రతివారికి రు 20/-లు బహుమతి.

క్షణసాలేమక బహుమతులు: మా సీలుచేసిన జాబులోని మొదటి అడ్డువరుసలో మొదటి రెండు అంకెలతో అదే ప్రకారము సరిపోవునట్లు పంపు ప్రతివారికిరూ 5/- బహుమతి.



8 నుండి 23 వరకు అంకెలను, యీ చౌకములో ప్రతికాలం వరుసయున్ను, హైమూలగానుండు రెండు వరుసలున్ను 62 మొత్తము వచ్చునట్లు ఏర్పరచుడు. ఒక్కొక్కఅంక ఒకేసారి ఉపయోగింపవలెను.

| ఆఖరు పోస్టింగు తేది 10—7—1941 |

పోస్టుచేయవలసిన ఆఖరు తేదీనగాని లేక అందుగాగాని పోస్టుచేసిన ఎంట్రీలు 1941-వ సం॥ జూలై 14-వ తేదీ వరకు తీసుకొనబడును. తర్వాతవచ్చిన యే యెంట్రీలు విచారింపబడవు. ఫలితములు 1941 సం॥ జూలై 22-వ తేదీన కాంపిటీటరులకు పంపబడును.

ప్రవేశరుసుము:— 1 జవాబుకు 1 రూపాయి, 3-కి రూ 2/-లు. 8-కి రూ 5/-లు.

నిబంధనలు:—పైన చెప్పిన రేటుప్రకారం తెల్లకాగితంమీద ఎన్ని జవాబులైననుపంపవచ్చును. రుసుము, మనిఆర్డరు లేక ఇండియన్ పోస్టలు ఆర్డరుద్వారాగాని పంపియం. ఓ. రసీదును చౌకముతో పంపవలెను. ఈపోటీలో మాకు చేరిన అంతా సరియైన జవాబు పంపువారి సంఖ్యనుబట్టి పంచిపెట్టు మొత్తము రూ 32000/-లు ఎక్కువగాని, తక్కువగాని కావచ్చును. Write your name, address and entry figures clearly in English only. ఫలితములకు ఎంట్రీలతో చీటి అంటించిన మీఅడ్రెసు కవరును పంపవలయును. ఈపోటీకిసంబంధించిన విషయము లన్నిటిలో మేనేజరు నిర్ధారణే కటపటిది. అదే న్యాయరీత్యా బద్ధమైనది. ఇది ప్రవేశమునకు ముఖ్యమైన మరతు.

Sealed Solution to Contest No. 21.

1st Row	9	20	7	18
2nd Row	12	11	16	15
3rd Row	19	6	21	8
4th Row	14	17	10	13

మీ జవాబులను, రుసుమును పంపువిలాసం.

The Manager,

THE NATIONAL DISTRIBUTING CO.,

199, (A. P. M.) Hornby Road, Fort, BOMBAY.

బొంబాయి కలెక్టరుగారినుండి యీ కాంపిటీషనుకు లైసెన్సు పొందబడినది.

డక్కా అల్లరులు

11 గురు మరణించిరి 40 మంది గాయపడిరి

ఢక్కా, జూను 28:—

ఢక్కాలో అల్లరులవల్ల సాయంత్రం 6 గంటలకు తెలిసినంతవరకు 11 గురు చనిపోయినట్లును, 40 మంది గాయపడ్డట్లును, తెలుస్తున్నది. ఇంగ్లీషు రోడునందలి ఒక ఫ్లీడరు యిల్లుపైదుండగీంద్రు యీ వాళ ఉదయం దాడిసలిపిరి. ఢాక్కా విశ్వవిద్యాలయపు తరగతులన్నియు జూలై 1 వ తేదీ వరకు మూయబడెను.

డా॥ రాజేంద్రప్రసాద్ సాంఘిక కలహాల విషయమై చర్చించుట

కలకత్తా, జూను 28:—

డా॥ రాజేంద్రప్రసాద్ ఆచార్యా కృపాలనిగార్లు ఢాక్కానుండి కలకత్తా యీవాళ వచ్చిన మీదట రాష్ట్రమున సాంఘికకలహాలవల్ల కలిగిన పరిస్థితినిగూర్చి చర్చించుటకును సాంఘిక సామరస్యము స్థాపించుటకు మార్గమును ఆలోచించుటకును జాతీయకాంగ్రెసు, హిందూమహాసభ, ముస్లిం నాయకులను కలిసి మాట్లాడిరి.

ఈ చర్చలు మాజీఆర్థికమంత్రి శ్రీనలిని రంజన్ సర్కారుగారి యింటిలో జరిగి కొన్ని గంటలసేపు సాగెను.

ఢాక్కా అల్లరులవిషయమై ఈ సభలో చర్చింపబడ్డదనిన్నీ యిట్టిఅల్లరులు తిరిగి యిక సంభవించకుండా చేయటానికి మార్గం ముఖ్యంగా ఆలోచింపబడ్డదనిన్నీ డా॥ రాజేంద్రప్రసాద్ గారు పత్రికావిలేఖరితో సంప్రదింపునందు తెలిపిరి.

చర్చకు హాజరైనవారిలో బెంగాలు ప్రధాని ఏ. కే. ఫజలులక్, హోము మంత్రి సర్ నాజిముద్దీన్, శ్రీనలిని రంజన్ సర్కారు ఎం. ఎల్. ఏ. శ్రీ కిరణ శంకర రాయి, ఎం. ఎల్. ఏ శ్రీ జే. సి. గుప్తా యం. యల్. ఎ. డా॥ నలినాక్షు సన్యాలు యం. యల్. ఏ. శ్రీ తుషార్ కాంతి ఘోషు, శ్రీముఖర్జీలాల్ నేహరూగార్లు యుండిరి.

అంతకు పూర్వం డా॥ రాజేంద్రప్రసాదు గారు వాణీభవనంలో గల వితంతు శరణాలయాన్ని దర్శించి, సర్ జే. సి. బోసుగారి ధర్మనిధినిర్వహణ గూర్చి లేడీ అబలాబోసు గారితో చర్చించిరి.

పాట్నాకు వెడలుట

డా॥ రాజేంద్రప్రసాద్ గారు శ్రీమధుర ప్రసాద్ గారితో కలిసి ఈవాళ రాత్రి పాట్నాకు వెళ్లిరి. ఆచార్యా కృపాలనిగారు శాంతినికేతనమునకు వెళ్లిరి. (ఆ. ప్రె.)

లండను మార్కెట్టు

(రూ. స్పె. కేబిల్)

లండను, జూన్ 28 —

డబ్బుమార్కెటులో 7½ కోట్ల ట్రెజరీ బిల్లులు 19 పి.లింగులు 11.83 సెన్టీలరేటుతో అంగీకరింపబడెను. జూలైలో బుణాలకు ఎక్కువ గిరాకిలేనందున డబ్బుకు కసాలాయుండదు. బ్యాంకులు కొద్దిగా బిల్లులు కొనుచున్నప్పటికిని బుణాలకు డబ్బుబాగానే సప్లయి యగుచున్నది. వాల్‌స్ట్రీటు వ్యాపారము అస్థిరముగా నుండెను.

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ (పెస్)

కలకత్తా, జూన్ 28:—

స్టాక్ ఎక్స్చేంజిలో ధరలు స్థిరముగానే ఉంటూ వ్యాపారం చురుకుగా జరిగెను. నూరమరలు, దూది, తేయాకులు గవర్నమెంటు సెక్యూరిటీలన్నిటికి స్థిరమగు ధరలతో గిరాకి కలిగి సంతృప్తికరమగు వ్యాపారం జరిగెను. బొగ్గులవెలలు నిలుకడగానూ, పారిశ్రామిక వాటాలు స్థిరముగా నుండెను.

కొలంబో రబ్బరు

కొలంబో, జూన్ 28:—

నేడు రబ్బరు వెల చాప 18 క్రేప్ 58½ సెంట్లు.

నిన్నటి ముగింపు ధరలు అవే

సింహళపు పంటలు

కొబ్బెర (కొరువ 1-5) రూ. 30/00

కొబ్బెరనూనె తెల్లది (యస్. ఓ. బి. టన్ను 1-5) రూ. 245 00 (నిర్రేటలు)

(ఆ. (పె.)

బొంబాయిపంటలు

బొంబాయి, జూన్ 28.—

గోధుమలు	(సెప్టెం)	4 7 6
అవిసెగింజలు	(సెప్టెం)	5-15 6
కేరుసెనగలు	(ఆగస్టు)	31 2 0

(ఆ (పె.)

తమాషా! ఖులాసా!

(4 వ పేజి తరువాయి)

లాచార్యులుగారు నిన్న నాతో అన్నారు అప్పలాచార్యులుగారు చెప్పినదానిని తప్పు అనడానికి నామన పాప్పలేదు. ఈ భూభారాన్ని తమ భుజస్కంధాలమీద మోస్తున్నామని సామ్రాజ్యాధికారులు అంటున్నారు. రాజాధిరాజులైనవారు, చక్రవర్తులైనవారు, ఎవరి రాజ్యాలను వారు తమతమ భుజస్కంధాలమీద పరిగ్రహిస్తున్నారా? లేదు. అందుకనే బుజాలు మారవలసివస్తోంది. లేకపోతే భూమికంపించదు. భూమిని చాపచుట్టినట్టుగా చుట్టవలెనని హిరణ్యాక్షుడొకడు ప్రయత్నిస్తున్నాడు. హిట్లరు చేస్తున్నపనియిదే. హిట్లరు పాట్లు ముందున్నాయి. రష్యాతో లడాయి పెట్టుకున్నాడు. ఇక తెలుస్తుంది అతని బడాయి. మాస్కోమీదకు ఇస్కో అన్నాడు తనసేనలను - కాస్కో యీదెబ్బ అంటున్నాడు స్టాలిన్- ఎవరైనా ఇప్పుడు లోకాన్ని ఉద్ధరించాలి. ఉద్ధరించే ఉగ్రమూర్తి బ్రిటిషు సింహం - ఆ నాడు హిరణ్యాక్షుణ్ని హరించింది ఆదివరాహం-ఈనాడు హిట్లరును హరించేది బ్రిటిష్ సింహం. అక్రమం, అధర్మం, భూభారం, ఎక్కువైంది; ప్రబలింది. భూధర్తల బుజాలు మారేరోజులు వచ్చాయి. భూమి కంపించిందంటే కంపించదూ? గాంధి మహాత్ముడొకసారి యిట్లాగే అంటే రవీంద్రనాథ టాగూరుగారికి కూడా కోపంవచ్చింది. "హరిజనులను హింసించి ఘోరమైన పాపం చేసాము. భూమికి భారమైనాము. అందువల్లనే భీకరు భూకంపం వచ్చిం"దని మహాత్ముడు భగవంతునిసాక్షిగా ఆకాశవాణి పల్కినట్లుగా పల్కినాడు. "ఒక్క బీహారులోనే ఉన్నారా? అస్పృశ్యతా దోషకారకులు? ఆ నేతు హిమాచల పర్యంతం ఉన్నారా?" అని టాగూరు కవి అన్నాడు. "పాపోహం-పాపకర్మాహం" అని ఆవేదన పొందిన మహాత్ముడే దాని అంతరార్థం గ్రహించగలడు. అది ఆత్మ ప్రభోధంవల్ల అన్నమాటగాని అజ్ఞానంచేతకాదు. మద్రాసుకు ఉపద్రవం తప్పినదన్నారు. కాని మళ్లీ భూకంపంవస్తే మాగతి ఏమిటని కొత్తగా యిష్టకష్టేవాళ్లు కలవరించారు. "మద్రాసుకుకూడా భూకంపాలు వచ్చేటట్లయితే యీపట్టణం మనకు అక్కరలేదు; ఆంధ్రులకే ఇచ్చివేద్దాం" అని అరవ సోదరులు కొందరు అన్నారని విన్నాను. ఆంధ్రుల పట్టణాన్ని అక్రమంగా భుక్తపరచుకుంటే, ఎంత ఓర్పుగలదైనా భూదేవి సహిస్తుందా? "కదలండి ఇక్కడనుంచి-కదలండి ఆంధ్రులకు దీన్ని-పదిలంగా ఉండండి-చోసాలు చెయ్యక మీ నిజ నివాసాలకు చేరండి" అని భూదేవి తపించి తపించి తల పంకించి కంపించింది, అని అనిపించింది నాకు.

విదేశధరలు

(రూటరు ప్రత్యేకసర్వీస్)

లండను మారకము

లండను, జూన్ 28:—

	కడపటిధర	నేటిధర
అంతెమీద		
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
	టు 4.08½	టు 4.08½
లండను - పారిసుకు	—	—
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	40.50	40.50
,, మాంట్రియల్	4.48/4.47	4.48/4.47
,, అమ్స్టర్‌డమ్	—	—
,, బ్రస్సెల్సుకు	—	—
,, మిలాన్	—	—
,, బరకాకు	17.80/17.40	17.80/17.40
,, బొంబాయి(కొ)	1/5-15/16	1/5-15/16
,, బొంబాయి (ని)		

న్యూయార్కు- దూది

న్యూయార్కు, జూన్ 28:—

		కడపటిధర	నేటిధర
జూలయి		14.97	14.50
అక్టోబరు		15.17	14.64
డిసెంబరు		15 27	14.77
జనవరి	1942	15.29	14.78
మన్నర్యరకము హాజరు		15.60	15.33

July (Highest) 14.72 at 11.08 A. M.

,, (Lowest) 14 61 at 10.00 A. M.

న్యూయార్కు- మారకము

న్యూయార్కు, జూన్ 28:—

	వెనుకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు లండను మీద	4 08¼	4.08¼

ఇండో-బర్మా బడంబడిక

(88)

ముసాయిదావై సంతకములు జరిగినవి

ఉభయ అధికారుల ప్రకటన

రంగూను, జూన్ 28:—

ఇండో-బర్మా బడంబడిక ముసాయిదాపై బర్మాతరఫున బర్మాప్రధాని యూసాగారును, భారతదేశ రాయబారవర్గము తరఫున శ్రీ సర్ జి. ఎస్. వాజ్‌పేయిగారును నేడు మధ్యాహ్నం 1½ గంటలకు సంతకములు గావించిరి. రెండువారములుగ రాయబారములు జరిగినవి, నేడు మధ్యాహ్నం 12 గంటలకు సమావేశమైనప్పుడు ప్రధాన విషయములందు ఐక్యభావము కుదిరెను. ఇరు ప్రభుత్వములు ఆమోదించిన వెంటనే ఒడంబడిక 15 రోజులలోపునకే ఒకవిధాన ఇరుదేశములందును ప్రచురింపబడును. అయివను బాక్సన్సు రిపోర్టుకూడా ఏకకాలమునసే ప్రచురింపబడును. భారతీయ రాయబారవర్గము లేపు భారతదేశమునకు బయలుదేరును.

ప్రధాని యూసా ప్రకటన

"ఇప్పుడు బర్మాలో ఉన్నట్టియు, ఇకముందు రానున్నట్టియూ, భారతీయమిత్రులకు మనసారా స్నేహమును రక్షణను అందజేసెదము." అని ప్రధాని యూసాగారు భారత రాయబారవర్గముద్వారా భారతదేశమునకు సందేశ మంపిరి.

శ్రీ సర్ వాజపేయి ప్రకటన

సర్ జి. ఎస్. వాజపేయిగారు ఇట్లు ప్రతిసందేశమంపిరి. స్నేహ, సరళభావములతో బర్మాభారతదేశములు కలసి మెలసి యున్నచో ప్రస్తుతమందును భవిష్యత్తునందును ఎన్నికడగండ్లుగల్గిన ప్రమాదములేదని భారతీయులు నమ్మినారు. బర్మాదేశము సంపన్నమృద్ధమై చక్కగ నలరారవలెనని కోరుచుందురు. ప్రాతపరాభవముల ఊసు తేయత్నింపరు. బర్మాప్రజలు స్నేహ ఆదరములను వాంఛించుచున్నారు. (ఆ. ప్రె.)

శ్రీ కన్నప్పర్‌కు క్లాసు మార్పు

చెన్నపురి, జూన్ 28:—

మద్రాసు కాంగ్రెసువారు దూరైకి దివిజనకు పోటీ లేక ఎన్నుకొనబడిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ. డి. కె. కన్నప్పర్ ఎన్నికల ప్రచారములో యుద్ధ వ్యతిరేక ఉపన్యాసమొసంగినని చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటుచే లోగడ ఆరుమాసములు శిక్ష విధింపబడి 'బి' క్లాసు నిఖార్సు చేయగ ఈనెల 23 వ తేదీన ఆయనను 'సి' క్లాసులోకి ప్రభుత్వము మార్చినదని తెలియుచున్నది.

కమ్యూనిస్టు కుట్రకేసు

చెన్నపురి, జూన్ 28:—

రెండవ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు శ్రీ వి. హనుమంతరావు నాయుడుగారు కమ్యూనిస్టు కుట్రకేసు సందర్భమున ముద్దాయిలలో ఒకరికి అస్వస్థతగా నున్నందున కేసులు సోమవారం 30 వ తేదికి వాయిదా వేసిరి.

శ్రీ టి. వి. రాఘవరావుగారు

చెన్నపురి, జూన్ 29:—

ఆం. రా. కాం. సంఘనిర్మాణశాఖ గౌరవ డైరెక్టరు శ్రీ టి. వి. రాఘవరావుగారు 30 వ తేదీ రాత్రి మద్రాసులో బయలుదేరి నిర్మాణ కార్యక్రమ సందర్భమున బళ్లారికి వెళుచున్నారు. అక్కడనుండి బందరు వెళ్లుదురు.

సూర్య సాముద్రికము

తేటతెనుగున వేనవేల రహస్య సాముద్రిక విషయములు 550 చిత్రములతో 325 పుటలలో తెలుపబడెను. ఎవరి ఫలములువారే యూచుకొనవచ్చును. సాముద్రిక మొకసెలలో సాంగముగ నేర్చుకొనవచ్చును. నిండు క్వాలిటీతో బైండు. వెల రు. 3/ లు నికరము.

సూర్య సాముద్రికాలయం

జ్యోతులవారి వీధి, కాకినాడ.

అప్పుడు - ఇప్పుడు-

ప్రేమ పుట్టిందంటే

రా రమ్మనే

పిల్పు లసేకం

అప్పుడు రూపలావణ్యం

కలహారిలే ఆ అదృష్టం.

ఇప్పుడు

ఆంధ్రాఫేమిలీసబ్బులు

వాడుకలోనికి వచ్చాక

అంతటా ప్రేమసూత్రులే

అందరూ అదృష్టవంతులే.

వివరాలకు: ది ఆంధ్రాయిల్ స్టోర్సు (రిజిష్టర్డు)

H. O. AKIDU (M. S M)

బర్మా ఇండియా ఒడంబడిక

ఆంధ్రపత్రిక

1941 సం. జూను 29 తేది ఆదివారము

జర్మనీకి పెట్రోలు కరువు

1800 మైళ్ల పొడుగు యుద్ధరంగము

జర్మను యుద్ధతంత్ర వివరణ

రష్యా ఫిన్లండు యుద్ధకారణము

బాల్కను ఆక్రమణోద్దేశము రష్యాకు లేదు

జర్మను యుద్ధతంత్రము

లండను, జూన్ 28:—

రాయిటరు విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

ఉత్తరమునుండి దక్షిణమునకు 1800 మైళ్ళ పొడుగు గల రష్యయను యుద్ధరంగమునెక్కి దక్షిణ భాగములో నున్న జర్మనులు రష్యా ధ్యేయాక్రేను రాష్ట్రి ముఖ్యపట్టణమగు కీవ్‌ను తమ లక్ష్యముగా పెట్టుకొని ముందుకు నడచుచున్నారు. ఉత్తర భాగమున విల్నా స్మోలెన్స్కనుండి రష్యా ముఖ్యపట్టణమగు మాస్కో చేరుకొనుటకు ఊహించుచున్నట్లు కనబడుచున్నది.

యుద్ధరంగములో ఏచోట రష్యనులు బలహీనముగ నున్నారో ఆచోట సందు చేసికొని ముందుకు పోవుట జర్మను సంకల్పము. జర్మను లి తవరకు అన్ని దేశములలోను ఇట్టి యుద్ధతంత్రమునే అవలంబించుచుండిరి. యుద్ధరంగము యొక్క ఉత్తరభాగములోనే ఈ తంత్రము ఫలించుట కవకాశ మున్నది. దక్షిణభాగములో ప్రత్ బగ్‌డ్నీస్టరునదులను జర్మనులు దాటవలసి యున్నది గనుక వారు శీఘ్రముగా పురోగమనము సాగింపజాలరు.

దక్షిణభాగములో అనగా పోలెండులో లోవ్ నుండి నల్లసముద్రతీరమువరకు గల 500 మైళ్ల పొడుగుగల ప్రదేశములో జర్మను దాడులు నిలువరింపబడినవి.

ఉత్తరభాగములో మిన్స్కవంకకు 200 మైళ్లు జర్మనులు ముందుకుపోయిరి. రష్యాలో వైటురష్యా అను రాష్ట్రమునకు మిన్స్క ముఖ్యపట్టణము.

మిన్స్కనుండి మాస్కోకు జర్మనుసేనలు చేరుకొని వీటి మధ్యప్రదేశమును వశపరచుకొనుచో రష్యనుసేన రెండుభాగములుగా చీలిపోవును.

మాస్కో పట్టువడిన, రష్యాకు చాలానష్టము

అదిగాక, రష్యాకు మాస్కో కేవలము రాజకీయ కేంద్రము మాత్రము కాదు. రష్యాలో గల అన్ని రైలుమార్గములును మాస్కో ద్వారా పోవుచున్నవి. కాబట్టి మాస్కోను జర్మనులు పట్టుకొనినచో రష్యాలో వర్తకము స్తంభించును. చాలానష్టముకలుగును. మాస్కోను కోల్పోకుండుటకై రష్యనులు బ్రహ్మాండమైన ప్రయత్నము చేయగలరు.

మిన్స్కవంకకు త్రోసికొనివచ్చినది ఒక జర్మనుటాంకులదళము మాత్రమే. ఈటాంకుల దళ మీ స్థలమువరకు చొచ్చుకొనివచ్చుట మూలంగా రష్యనుసేనలు చీలిపోలేదు. రష్యాసేనలు చీలిపోకుండానే మిన్స్కవంకకు వెనుకకు తగ్గినది. ఇచ్చట తీవ్రమగు పోరాటము సలుపగలవు. మిన్స్కచేరుకొను ప్రయత్నములో చాలా జర్మను టాంకులు నాశనమైనవి.

కొంతసేనను ముందుగా నిలిపి ఆపైన్యమును దూసికొనివచ్చిన శత్రుసైనికదళములను నాశన మొనరించుకొనుటకు గొప్ప సేనను వెనుక నుంచుకొనుటయే నేటికాలపు యుద్ధములలో దండయాత్రల నెదుర్కొనుటకు తగిన పద్ధతి. ఈపద్ధతినే రష్యనులు అవలంబించుచున్నారు.

రష్యను విమానములు శత్రుపట్టణములపై బాంబులు వేయుచున్నవిగాని ఏకధాటిగా బాంబులు వర్షింపగలుగుటలేదు."

ఫిన్లెండు చెప్పినమాట అబద్ధము

మాస్కో, జూన్ 28:—

ఫిన్లెండును తనయిష్టమువచ్చినట్లు లొంగదీయుటకు జర్మనీ అడ్డుచెప్పగూడదని జర్మనీని రష్యా అడిగినట్లు ఫిన్లెండుఆధ్యక్షుడు తెలిపెను. రష్యా తా నిట్లడుగలేదని తెలుపుచున్నది.

బాల్కను ఆక్రమణ కాంక్ష రష్యాకు లేదు

బల్గేరియా మొదలగు బాల్కను దేశముల నాక్రమించుకొనుటకు రష్యా ఉద్దేశించెనని ఇటాలియను పత్రికలువ్రాయుచున్నవి. రష్యాకు బల్గేరియాకు గల స్నేహము జగద్విదితము. రష్యా ఇతర బాల్కను దేశములతో చాలా స్నేహముగా ప్రవర్తించెను. జర్మనీ బాల్కను దేశముల నాక్రమించుకొనక ముందు జర్మనీ కట్టి ఉద్దేశ్యమున్నదని ఆ దేశములకు రష్యా ముందుగానే హెచ్చరించెను. బాల్కను ఆక్రమణోద్దేశ్యము రష్యాకు లేదనుటకు ఇంతకన్న వేరే ఋజువు లనవసరము" అని రష్యను రేడియో ప్రకటించెను.

రష్యాలో జర్మనీకి కావలసిన భాగము

మాస్కో, యూక్రేను రాష్ట్రములు కాకేషియస్, బెసరేబియా, రష్యను ఆక్రమిత పోలెండు, రష్యను ఆక్రమిత బాల్టిక్ రాజ్యములు, జర్మనీ ఆక్రమించుకొనదలచుచున్నది. ఇట్టి గొంతెమ్మకోరికలు హిట్లరుకు తప్ప మరొకనికి పుట్టవని రష్యను ప్రముఖు డొకడు వ్రాసెను.

రష్యా ధైర్యము

మాస్కో, జూన్ 28:—

రష్యాప్రభుత్వంవారు నడుపు పత్రిక యగు ప్రవ్దా సంపాదకీయములో ఇట్లు వ్రాసినది:—

"యుద్ధము త్వరలో ముగియకపోవచ్చును. మధ్యమధ్య విజయములు చేకూరవచ్చును, అపజయములు తటస్థించవచ్చును. కాని వీటివి రష్యా పరము కానదు. తుదకు విజయము సాధించితీరును."

సైన్యములో చేరినవారి కుటుంబములకు రష్యాప్రభుత్వము భృతులాసగుచున్నది

బ్రిటిషు కార్మికులవైఖరి

"బ్రిటిషుకార్మికులు రష్యాకు సహాయముచేసెదరు గాని రష్యా దేశపు కమ్యూనిస్టుపద్ధతులను ఆమోదించరు." అని సేవలో వైల్వేమెన్ యూనియను కార్యదర్శి చెప్పెను.

మాస్కో, జూన్ 28:—

జర్మనీ రష్యాపై విజృంభించునప్పటంతులు వ్యాపించుచున్న సమయమున రష్యా ఒకతమాషా ప్రకటన చేసెను. తన సరిహద్దుపట్ట జర్మనీ సేనలుంచుటలో ఉద్దేశ్యము తనపై దండయాత్ర సలుపుటకాదనియు, ఇతర ఉద్దేశ్యమేదైన ఉండియుండ వచ్చునవియు రష్యా ఆప్రకటనలో తెలిపెను. జర్మనీ ఈప్రకటనపై చేయు వ్యాఖ్యానమును బట్టి జర్మనీ ఉద్దేశ్యము తెలిసికొనదలచెను. కాని ఈప్రకటనను జర్మను పత్రికలు ప్రకటించలేదు. ఎట్టి వ్యాఖ్యానమును చెయ్యలేదు

బెల్జియం నార్వేమంత్రుల ప్రకటన

లండను, జూన్ 23:—

లండనులోనున్న బెల్జియం ప్రధాని యగు పియర్లాంబుగా రిట్లు తెలిపిరి:—"రష్యాలోని కమ్యూనిజము యూరోపుకు వ్యాపింపకుండ రక్షించుటకుగాను రష్యాపై దాడి చెడలినట్లు హిట్లరు చెప్పుకొనుచున్నాడు. కాని, పశ్చిమ యూరోపు దేశములా మాటలు నమ్మి మోసపోవు. కమ్యూనిజము వాటి కిష్టములేదు ఆ సంగతి స్పష్టముగా వెల్లడించినవి. కాని జర్మనీని అణగద్రొక్కుటకు గాను అవి రష్యాపక్షమున పనిచేయగలవు. బెల్జియము ఈరీతిగా ప్రవర్తించును."

లండనులో నున్న నార్వే విదేశాంగ మంత్రియగు ట్రెయ్వెలైగారు ఇట్లు చెప్పిరి. "హిట్లరు పతనానంతరము గాని సంధి చేసికొని ప్రయోజనము లేదు. అంతవరకు యుద్ధము కొనసాగి తీరవలెను. బ్రిటెను రష్యాలకు మేము సహాయము చేసెదము."

(రూటరు.)

దక్షిణ ఆఫ్రికా ఆదాయ వ్యయపట్టిక

1100 వేలపౌనులు మిగులు

దేశరక్షణమునకు 2 కోట్ల పౌనులు ఖర్చుపెట్టబడుట

ప్రిటోరియా, జూన్ 27:—

1941 సం॥ మార్చి 31 తారీఖుతో నంతమగు సంవత్సరములో దక్షిణఆఫ్రికా ప్రభుత్వమువారికి 1100 వేల పౌండ్లు మిగులునట్లు తుదిలెక్కలు ప్రకటించునప్పుడు తెలియగలదు. ఆదాయమునుండి దేశరక్షణ శాఖకు 20,500,000 పౌండ్లు ఖర్చు పెట్టబడినను యింతద్రవ్యము మిగిలినది:

బ్రిటిషు కార్మిక పక్షము

యుద్ధం చివరదాకా పోర సంకల్పము

డా॥ హ్యూడాల్టను ప్రకటన

రష్యాతో ఐక్యము

కార్డిఫు, జూను 29:—

యుద్ధ ఆర్థికశాఖామాత్యుడగు డా॥ హ్యూడాల్టను శనివారం నాడు కార్డిఫు ప్రాంతములో కార్మిక మహాసభలో మాట్లాడుచూ యీ యుద్ధాన్ని చివరదాకా పోట్లాడుటానికి బ్రిటిషు దేశములో కార్మిక పక్షమున్నంత నిశ్చయంతో మనోపక్షం ఉండదనే నిశ్చయాన్ని తెలిపారు ఆయన యింకా యిట్లా చెప్పారు.

"రష్యామీద అకారణంగా ద్రోహబుద్ధితో దండెత్తినప్పుడు హిట్లరు యింతవరకు చేసిన చండాలపు ఘోరకృత్యాలన్నిటినీ మరచిపోయి ప్రపంచాన్ని కమ్యూనిజం నుంచి సంరక్షించటానికి బయలుదేరిన మహా సంరక్షకుడని యితర దేశాలు అనుకుంటయ్యని తలంచి ఉంటాడు. ఇటువంటి నిశ్చింత లన్నిటినీ నమ్మినవారి కిప్పుడు సత్యం తెలుస్తూనే ఉన్నది. అంటికాం ఇంటరనేషనల్ పార్టు పేరుతో హిట్లరు కొన్ని దేశాలను మోసగించాడు. నిజంగా అది అంటికాం ఇంటరను పార్టు కాదు. ప్రతి దేశములో స్వతంత్రంగా స్వేచ్ఛగా ఉన్నవారికి, ముఖ్యముగా బ్రిటిషు కామునలిస్టులకు ప్రతికూలంగా ఉద్దేశింపబడ్డది. ఇవ్వాళ రష్యా రెడ్ ఆర్మీ రెడ్ విమాన దళము మా సైనిక మిత్రులుగా నున్నారు. వారున్న మేమున్ను ఒక కార్యములో నిమగ్నులమై ఉన్నాము. జర్మనీ యుద్ధయంత్రాన్ని, దానిని పోషించే ఆర్థిక సంపదను భగ్నము చేయటానికి మేమున్ను వారున్ను సంకల్పించాము" అని డా॥ డాల్టనుగారు చెప్పిరి.

రుమేనియా, ఫిన్లెండు, స్వీడను

జర్మనీతో చేరి మోసంచేసినవి

'సండేపైమ్సు' వ్యాఖ్య

లండను, జూన్ 29:—

'సండేపైమ్సు' పత్రిక సంపాదకీయం వ్రాస్తూ రొమేనియా, ఫిన్లెండు, స్వీడెను దేశములు జర్మనీకి సహాయము చేయటాన్ని చాలా గర్హించింది. ఈ మహానేరాన్ని యీ దేశం ప్రజలెన్నటికీ మరిచిపోరన్నది ఇంకా యిట్లా వ్రాసింది:—

"మేము రొమేనియాకు హామీ యిచ్చాము. ఆదేశము తన్ను మమ్మలను గూడా మోసంజేసింది. జర్మనీక్రింద బానిసలుగా ఉండకుండా పోరాడే దేశాలకు ప్రతికూలంగానూ శత్రువులకు సహాయము చేసూ వారితోబాటు యుద్ధంలోదిగి మహాపాతకాన్ని చేసింది. ఫిన్లెండుఅయినా రొమేనియానుజూచి జాగ్రత్తగా ఉండఉండవలసింది. జర్మను సేనలనా దేశములో కి రానిచ్చినది. అందు చేతనే ఆదేశాన్ని రష్యనులు బాంబుచేయవలసివచ్చినది. అప్పుడు ఫిన్లెండు జర్మనీ పక్షాన యుద్ధానికిదిగింది. సమర్థించుకోటానికి మార్గంలేదు. జర్మనులు ప్రవేశించకుండా ఆపలేకపోవచ్చు. అంతమాత్రంచేత మాశత్రుపక్షంలో చేరడం ఏమాత్రం క్షంతవ్యంగాదు. ఘోరాపరాధం చేసిం దాదేశం. ఫిన్లెండుమీద ఎంతసానుభూతి ఉన్నా బ్రిటను యీ పాపాన్ని మాత్రం మరిచిపోదు.

ఇకను స్వీడను చూడండి. ఫిన్లెండు రష్యామీద అదివరలో పోట్లాడుతున్నపుడు మేము స్వీడనునుండా సహాయం పంపనిశ్చయించితిమి. కాని స్వీడనుమార్గమిచ్చుటానికి వీలులేదన్నది. అటువంటి స్వీడను యిప్పుడు జర్మనుసేనలకు మార్గ మిచ్చింది. స్వీడను రాజ్యాధిపత్యానికి భంగంలేకుండా యీమార్గం యివ్వబడ్డటు ఆప్రకటనలో ఉంది. అదియెప్పటికీ నీ సాధ్యంకాదు. స్వీడెనుచేసినపని మాటలతో కప్పిపుచ్చటానికి వీలయిందికాదు. జర్మనీ యీఅవకాశాన్ని బాగా ఉపయోగించుకుంటే తీవ్రమైన ఫలితాలే కలుగవచ్చు."

శాంతిరామమూర్తిగారు

ఊటీ, జూన్ 29:—

ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శ్రీ శాంతిరామమూర్తిగారు యితర కార్యదర్శులకన్న చాల ముందుగ ఊటీనుండి మదరాసుపోయెదరు. జులయి 7 వ తేదీన ప్రిలిమినరీ ఐ. సి. ఎస్. సెలక్షను కమిటీ సమావేశమగును. కావున వారు 6 వ తేదీ పరికే మదరాసు చేరెదరు.

(స్వ. వి.)

రొడీషియాలో విమానశిక్షణశాల

రొడీషియాలో స్థాపింపబడిన విమానశిక్షణశాలయందు శిక్షణపొందుటకై పోవుచున్న ఆస్ట్రేలియా యువకులు

రు. 13,500 దొంగతనం

20 రూపాయలు తప్ప మిగత డబ్బు దొరకుట

చీరాల పొగాకు కంపెనీ లారీ దొంగతనం పరిణామం

(స్వకీయ విలేఖరి)

చీరాల, జూన్ 28:—

పొగాకు కంపెనీవారి లారీలో అదృశ్యమైన రు 13,500/-లు చోరీ అయినట్లు, అని తిరిగి నిన్న దొరికినట్లు ఈ రోజు అధికారికంగా తెలిసినది.

చీరాల పోలీసువారి కృషిఫలితముగ నిన్నటి పైనోట్లు అచూకీతీయబడి రూ. 13,480/-ల నోట్లు స్వాధీనపరచికొనబడెను.

పోలీసువారు, కంపెనీలో ఇదివరకు పని నేరు తీసివేయబడిన ఫిలిప్పు అనువాని యింటిని పరిశీలించగా మీద సోదా చేసిరి. అక్కడ రూ 130/- లకు నోట్లు దొరికినట్లు తెలుపబడెను. బాపట్ల హైదరీ పేటలో యోసెఫ్ ఇల్లు సోదా చేయగా అక్కడ రూ 13,350/- లు చిక్కినట్లును మొత్తము రూ 13,480/- లు పట్టుపడినట్లు తెలిసినది. ఈ సందర్భములో ఫిలిప్పును ప్రవ్యాపహరణము నేరముక్రింద ఐ. పి. పి. 370 సెక్షనుక్రిందను చోరీ సొమ్ము దాచిపెట్టినందుకు ఐ. పి. పి. 411 సెక్షను క్రింద పోలీసుయూనిఫారమ్ తరతిరుపతిమ్మను నొక స్త్రీని పోలీసువారు అరెస్టుచేసి రిమాండులో నుంచిరి. పై మజిస్టరీమీద పోలీసువారు త్వరలో గుంటూరు జిల్లా మేజిస్ట్రేటుగారిదగ్గర చార్జిషీట్ దాఖలు చేయుదురని తెలియుచున్నది.

పోలీసువారి ఇన్‌వెస్టిగేషనులో ఈ క్రిందివిషయములు తెలియుచున్నవి. గుంటూరు ఇండస్ట్రియల్ బ్యాంకునుండి రు 25,000/- లు నోట్లు రొక్కం కంపెనీలారీలో గుంటూరునుండి చీరాలకు మొన్న వచ్చుచుండెను. లారీ పరుచూరు వచ్చువరకు లారీలో యున్న ఇనుపపెట్టె తాళము తెగగొట్టి పడియుండి తలుపు తెరవబడియుండెను. లోపల చూడగా, రు 13,500/-లు గల ఒక సంచి కనబడలేదు.

ఈకేసులో తెనాలి పోలీసు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు పి. ధనరాజులు నాయుడుగారును, బాపట్ల పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు మహమ్మద్ ఖాదర్ బాషా సాహెబుగారును చీరాల పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు ఐ. రాఘవరావునాయుడుగారు బాపట్ల పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు జె. కోటిలింగంగారు చాకచక్యముగా పనిచేసి నేరము జరిగిన వెంటనే పైకమును పట్టుకొనిరి.

పాలకోడేటి సూర్యప్రకాశరావు గారి విడుదల

రాజమండ్రి, జూను 28:—

ఆంధ్ర, హిందూ పత్రికలకు విలేఖరులు అగు శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావుగారు, గత ఏప్రియలులో సత్యాగ్రహము చేసి శిక్ష అనుభవించి, రాజమండ్రి సెంట్రలు జయిలునుండి నేటి ఉదయమున విడుదల కాబడిరి. వారు అనారోగ్యస్థితిలో నున్నారు. చాల కృశించి దోకులతోను, అజీర్ణముతోను బాధపడుచున్నారు.

సత్యాగ్రహ మొనరించి కారాగృహమున కేగిన వారి సతీమణి యగు శ్యామలాంబగారిని చూచుటకై వారు రాయవెల్లూరు వెళ్లివచ్చిన పిమ్మట, విశాఖపట్టణపు ఆసుపత్రిలో తగుచికిత్స పొందదలనియున్నారు.

రష్యాపై ఫిన్లండు నేరారోపణ

ఫిన్లండువై విమానదాడి జరిపిందనుట

జర్మనుసేనల కాశ్రయమిచ్చిందని బ్రిటనుజబాబు

న్యూయార్కు, జూన్ 29:—

రష్యామీద ఫిన్లాండు యుద్ధకారణాన్ని వివరిస్తూ వాషింగ్టనులోని ఫిన్లండు ప్రతినిధి యీ క్రిందిప్రకటన చేసినట్లు న్యూయార్కు టైమ్సు ప్రకటించింది. "ఫిన్లండులో తమ ప్రతినిధుల ద్వారా రష్యాపిత్తుకాలం పనులను ప్రారంభించింది. ఈ యుద్ధం రాకముందు ఫిన్లండు దేశంమీద నూరుదుండగాలు జరిపింది. 804 సార్లు ఫిన్నిషు దేశం మీద రష్యావిమానాలు తిరిగినయి.

లండను, జూన్ 29:—

పై ఆరోపణలకు సమాధానంగా యిక్కడి యేమంటున్నారంటే— "జర్మనుసేనలు కుప్పలుకుప్పలుగా ఫిన్లండులో చేరుతున్నయి. అందులో ఉద్దేశం రష్యామీద దాడి తీయటానికి సంసిద్ధం కావటం తిప్ప యింకయేమిన్నీ లేదు."

మాస్కోలోని విదేశీయులు

ఇతరదేశముల ప్రాతినిధ్యం

మాస్కో, జూన్ 29:—

మాస్కోలోని ఇటాలియన యోగక్షేమాలను జపాను ప్రతినిధి కనిపెట్టి ఉండేటట్లు సోవియట్ రష్యా ఒప్పుకొన్నది. సోవియట్ ముఖ్యపట్టణంలో బల్గేరియా జర్మనీకి ప్రతినిధిగా ఉన్నది. బెర్లినులో స్వీడెనుమాస్కో ప్రాతినిధ్యంవహించినది.

స్టాకుహోం, జూన్ 29—

సోవియటురష్యాలో ఫిన్లండు డెన్మార్కు యోగక్షేమాలను స్వీడెను కాపాడుతానని ఒప్పుకున్నది. ఫిన్లండు, ఇటలీ, రొమేనియాలలోని రష్యనుయోగక్షేమాలను స్వీడెను కాపాడును. (రాయిటర్)

నాకు — గాంధికి భిన్నాభిప్రాయాలు లేవు

కృష్ణపాలినిగారి ప్రకటన

కలకత్తా, జూను 29:—

పకిస్తాను విషయంలో మహాత్మా గాంధీగారితో భిన్నాభిప్రాయం కలిగి ఆచార్య కృపాలినిగారు కాంగ్రెసును వీడనున్నారని ఒకవార్త ప్రకటించబడెను. దానిగూర్చి వారి నడుగగా ఇట్లు తెలిపిరి:—

ఈవార్త కేవలము అసత్యం. పకిస్తాను గూర్చి మహాత్ముని అభిప్రాయాలు అందరికి తెలుసు. ఇండియాను విభజించు యత్నములను నా శక్తికొలది అహింసా పద్ధతులలోనే ఎదిరించెదను. అని వారు హరిజనులలో వ్రాసియుండిరి. కావున దానిగూర్చి వారికిని నాకు తగవుండదు. నేను అహింసా విధానమును పూర్తిగ నమ్మి అనుసరించువాడనని అందరికి తెలుసు. కావున అందును గూర్చి గూడ కాంగ్రెసును వీడిపోవను.

(యు. ప్రె.)

ఎవరు దండెత్తిన వారితో పోరెదము

మా దేశమును మేము రక్షించుకొందుము

డీవెలరాగారి ప్రకటన

డబ్లిను, జూన్ 28:—

డీవెలరాగారు ఎన్నికలలో ఇట్లుపన్యసించిరి:—

"మనపై ఎవరుదండెత్తినా వారితో పోరి మన దేశమును రక్షించుకొనుటకు సిద్ధముగా నున్నామని ప్రకటించితిమి. తాటస్థ్యమును నిలువబెట్టుకొనవలెననుచో ఇట్టి వైఖరి నవలంబించవలెను. మా దేశమును మేము తుదవరకు శత్రువుల బారి నుండి రక్షించుకొనుదుము అని ఎవ్వరు అనుమానపడవలసిన అవసరములేదు. ప్రాణాన్నయినను మొన్నియైనను దేశస్వాతంత్ర్యమును కాపాడుకొనుటకు ప్రభుత్వమే కాక వివిధ రాజకీయ పార్టీలును ప్రజలునుగూడ సర్వసిద్ధముగా నున్నారు.

ప్రతిరోజుకు ఐర్లెండు కపాయధయ మెక్కువగుచున్నది. యుద్ధము తటస్థించునెడల అప్పుడే యుద్ధసన్నాహములు గావించుకొనవచ్చునని మనము ఏమరుపాటునుండరాదు. అంతసమయందే సర్వసన్నాహములు చేసికొని యుద్ధసన్నద్ధులుగా నుండవలెను.

రైలుబండి మిలిటరీబస్సు డీకొనుట

ఒక సోల్జరు మరణించెను

12 మంది గాయపడిరి

ఢాక్కా, జూను 28 :—

బి. యన్. రైల్వే జిల్లా ట్రాఫిక్ సూపరింటెండెంటు యిట్లు తంతి పంపుచున్నాడు:—

ఈవాళ మధ్యాహ్న 2-45 గంటలపుడు మెమెన్సింగునుండి ఢాక్కాకు వెళ్లుచుండిన గూడ్సుబండి డెజగాన్ ఢాక్కాల మధ్య 11/8 మైలువద్ద నొక సైనికుల బస్సుతో డీకొని ప్రమాదం జరిగెను. బస్సులో ప్రయాణం చేస్తూయుండిన 23 మందిలో ఒకడు చనిపోయెను. బస్సు డ్రైవరు, ఆతని అసిస్టెంటు తీవ్రముగా గాయపడిరి. వారిని వెంటనే ఢాక్కాలోని మిలిటరీవారు ఆసుపత్రికి చేర్చిరి. మిగత 20 మందిలో 9 మందికి తీవ్రముగను, 11 మందికి అల్పముగను గాయములు కలిగెను. రైలుకు కలిగిన ఆటంకం ఒకగంటసేపులో తొలగింపబడెను. గాయపడ్డ వారికందరికి వైద్యసాహాయ్యమివ్వబడెను.

ఒక సోల్జరు చనిపోయెను. 12 మంది అందులో 8 మంది సోల్జరులకు యీ ప్రమాదంలో గాయపడిరి. ఢాక్కాడివిజనల్ స్టేషను ఉద్యోగి శ్రీ చిత్తరంజన్ చౌదురీగారు కూడా గాయపడ్డవారిలో కలరు.

బి. యన్. రైల్వేరైలుబండి బస్సు డీకొన్నవి

తాతానగరు, జూను 28:—

బి. యన్. రైల్వే ట్రాఫిక్ సూపరింటెండెంటు ఆఫీసరు యిట్లు తంతిసందేశము:—

జూన్ 27 వ తేదీ రాత్రి 9 గంటలపుడు నెం. 409 గూడ్సుబండి హులుదాపకర్‌నుండి తాతానగరుకు వెళ్తుండగా రైలు 157 వద్ద నెం 1 లెవలుక్రాసింగునందు రైలుఇంజను ఒక మోటారుబస్సుతో డీకొని ప్రమాదం జరిగెను. బస్సుప్రయాణికులలో 6 గురికి తీవ్రముగా గాయములుకలిగెను. వారు ఆసుపత్రిలో చేర్చబడిరి. తతిమవారికి కొద్ది గాయాలు తగిలెను. 6 గురు చికిత్సకై తాతాఆసుపత్రికి వెళ్లిరి. (ఆ. ప్రె.)

కడపటి వార్తలు

డా. టాగూరు అనారోగ్యము

శాంతినికేతనం, జూన్ 29:—

కొద్దిరోజులనుంచి మళ్లీ డా॥రవీంద్రనాథ టాగూరుగారికి అనారోగ్యంగా ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రతిరోజున్ను జ్వరంవస్తున్నది. ఆహారం పోవటంలేదు. బలహీనంగా వుంది. మంచంలోనుంచి లేవటంలేదు వైద్యశాస్త్ర నిపుణులు చూస్తున్నారు. (అ. ప్రె.)

సోవియటు నష్టాలు

లండను, జూన్ 29:—

జూను 25 నాటికి 1300 సోవియటు టాంకులు నాశనం చేసినట్లు జర్మను ప్రకటనలో ఉన్నది. జూను 23 తేది సాయంత్రానికి రష్యావిమానదళంలో 2582 విమానాలు నాశనం చేసినట్లున్ను గ్రాడ్నో ముట్టడించి పట్టుకొన్నట్లున్ను కలదు.

గుంటూరు మార్కెటు ప్రారంభోత్సవము

లోకలు బోర్డుల ఇన్‌స్పెక్టరుగారు జరుపుట

మునిసిపాలిటీని, ఛేర్మెనును ఇన్‌స్పెక్టరు ప్రశంసించుట

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, జూన్ 27:—

నిన్నటి సాయంకాలము గుంటూరు లోకలు బోర్డు యిన్‌స్పెక్టరు యస్. శ్రీ. క్రబ్బుగారు, రావుబహదూరు శ్రీయుత తెల్లాకుల జాలయ్య పూలు, పండు, మార్కెటు ప్రారంభోత్సవము శ్రీ పాతూరి వెంకటప్పయ్యపంతులుగారి అధ్యక్షతక్రింద జరిపిరి.

శ్రీయుత క్రబ్బుగారు పుష్పమాలాలంకృతులైనతరువాత గుంటూరు పురపాలక ఉపసంఘాధ్యక్షుడు ప్రస్తుతపు వెంకటయ్యపంతులుగారు, రావుబహదూరు తెల్లాకుగారికి పురపాలకసంఘమునకు తరఫున స్వాగతమిచ్చిరి. వారు మార్కెటుచరిత్రమునుగూర్చి విపులముగా చెప్పిరి.

శ్రీయుత రావుబహదూరు క్రబ్బుగారు, పురపాలకసంఘపు సభ్యులకు తమకృతజ్ఞతాపూర్వకవందనములు తెల్పుచు ప్రారంభోత్సవము జరిపిరి. వారు యిటువంటి మార్కెటులు, పురమున కట్టించుట మిక్కిలి అవసరమనియు, ప్రజాసౌఖ్యమునకు, ఆరోగ్యమునకు మిక్కిలి తోడ్పడునని చెప్పిరి. ఈ పురపాలకసంఘము గుంటూరుప్రజలకు మిక్కిలిసేవ చేయుచున్నదనియు, ఇప్పుడు ప్రభుత్వపు వారి దృష్టిలో గుంటూరు పురపాలకసంఘ మున్నదనియు, ప్రభుత్వపువారు కావలసిన సహాయము గుంటూరు పురపాలకసంఘమునకు చేయుదురనియు చెప్పిరి. గుంటూరుజిల్లా ప్రజలు యుద్ధనిధికి చేసిన సహాయము ప్రభుత్వము ఎప్పుడు మరవదని చెప్పిరి. మరియు రావుబహదూరు శ్రీయుత జాలయ్యగారి పరిపాలనగూర్చి ప్రశంసించిరి.

తరువాత శ్రీయుత తెల్లాకుల జాలయ్యగారు పురపాలకసంఘ సభ్యులకు మార్కెటును తమ పేరిట పెట్టినందుకు వందనములు తెల్పిరి.

తిరుత్తని కో-ఆపరేటివు లోన్ అండ్ సేవింగ్స్ సొసైటీ ఎన్నికలు

తిరుత్తని, జూను 28:—

తిరుత్తని కో-ఆపరేటివు లోన్ అండ్ సేవింగ్స్ సొసైటి ఎన్నికలు నిన్నటిదినము సొసైటిబిల్డింగులో చిత్తూరుజిల్లా కో-ఆపరేటివు సొసైటీల ఆడిటింటు రిజిస్ట్రారువారి పర్యవేక్షణమున శ్రీయుతులు బి. అక్కయ్యనాయుడు (రిటైర్డు సూపరైజరు ఆఫ్ యిండస్ట్రీస్)వారి యాజమాన్యమున జరిగినది.

ఈ ఎన్నికలలో శ్రీయుతులు బి. అక్కయ్యనాయుడుగారు అధ్యక్షులుగను, వి. కె. కృష్ణమాచార్యులుగారు కార్యదర్శిగను, కె. వి. ధర్మయ్యశెట్టి, బి. ఆనాగ్లనాయుడు, వి. సంజీవిరెడ్డిగార్లు డైరక్టరులుగను సొసైటీ పాలకవర్గమునకు ఏకగ్రీవముగా ఎన్నుకొనబడిరి. (స్వ. వి)

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.